14-3Pg1exHMNWJQEG.qxd:14-3Pg1exHMNWJQEG.qxd 1/1/02 6:56 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-3-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 42 పేజీలు: 16 వెల: 6.50

పార్లమెంటులో గ్యాస్ మంటలు

శశికళ పార్టీపేరు ఎఐపిటిఎంఎంకె

5లో

# భారీగా తెలుగు కేంద్రం



శుక్రవారం అమరావతిలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశ దృశ్యం

## నీరుకొండలో రూ.119కోట్లతో ఏర్పాటు
## జల్‌జీవన్ మిషన్‌కు రూ.9,355 కోట్లు
## పోలవరం పనులకు అదనపు నిధులు
## జెఎస్‌డబ్ల్యు స్టీల్ ప్లాంట్‌కు 424 ఎకరాలు
## 28 కీలక అంశాలకు కేబినెట్ ఆమోదం

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 28 కీలక అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు.జల జీవన్ మిషన్, పోలవరం ప్రాజెక్టు పనుల వేగవంతం, కడప స్టీల్ ప్లాంట్‌కు భూ కేటాయింపులు, గిరిజన రైతులకు సబ్సిడీలు, మహిళల కోసం హాస్టళ్ల వంటి అనేక ముఖ్యమైన ప్రతిపాదనలను ఆమోదిం చారు.జల్ జీవన్ మిషన్ ద్వారా నిధుల మంజూరుకు ఆమోదం తెలిపింది. ఏపీఐఐసీకి చెందిన 75 వేల ఎకరాలను 22ఏ నుంచి తొలగించేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. నీరుకొండలో తెలుగు కల్చరల్ సెంటర్‌కు రూ.119 కోట్లకు పరిపాలనా ఆమోదం లభించింది. 5 ఎకరాల్లో 2 వేలమంది కూర్చునేలా ఆడిటోరియం నిర్మించాలని నిర్ణయించింది. మిషన్ శక్తి పథకం కింద ఆస్పత్రులు నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తిరుపతి, విజయవాడ, విశాఖలో అప్పిలేట్ కార్యాలయాల ఏర్పాటుకు ఆమోదం నందిగామలో ప్రభుత్వ భూమిని కేంద్రీయ విశ్వవిద్యా లయానికి ఇచ్చేందుకు ఆమోదం లభించింది. నూజివీడులో 7 ఎకరాలు, పలాసలో 5 ఎకరాల భూమి కేంద్రీయ విశ్వవిద్యా లయానికి ఇచ్చేందుకు ఆమోదించింది. గిరిజనులు సాగుచేసే భూములకు వంద శాతం సబ్సిడీతో డ్రిప్,90 శాతం సబ్సిడీతో స్ప్రింకర్లు ఇచ్చేందుకు ఆమోదించింది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై చర్చించి నిర్ణయం తీసుకుంది. పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్సులో అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు, ప్యాకేజ్64 పనులకు రూ.24.51 కోట్లు మం జూరుకు అనుమతులు ఇచ్చింది. ధవళేశ్వరం ఇరిగేషన్‌సర్కిల్‌లో అత్యవసర మరమ్మతులకు రూ.255.89 లక్షలు నిధుల మం జూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఆర్డీఏ నిర్ణయాలకు ఆమోదం తెలిపిన రాష్ట్ర మంత్రివర్గం రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకు భూకేటాయింపుల ప్రతిపాదనల గురించి సానుకూల నిర్ణయానికి వచ్చాయి. వీటికి మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. 300మంది >>2

# మరో 6 నెలల్లో స్థానిక ఎన్నికలు!



## మంత్రులు సిద్ధంగా ఉండాలన్న సిఎం చంద్రబాబు
## అభివృద్ధిని ప్రజలకు చెప్పడంలో మంత్రులు విఫలమవుతున్నారు..
## మే 15 కల్లా సాగునీరు విడుదల చేయాలి
## 16న అమరావతిలో పొట్టిశ్రీరాములు విగ్రహావిష్కరణ

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఎన్నిక జరిగిన ఆ విజయం కూటమికే దక్కాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.రాష్ట్రంలో 20 నెలల వ్యవధిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధే మన ప్రభుత్వానికి కీలకమైన అండగా ఉంటుందని వ్యాఖ్యానించారు.స్థానిక సంస్థల ఎన్నికలు 6 నెలల్లో జరగొచ్చు, అందుకు సిద్ధంగా ఉండాలని మంత్రులతో సూచించారు. శుక్రవారం ఏపీ కేబినేట్ సమావేశం అనంతరం ఆయన మంత్రులతో పలు అంశాలపై చర్చించారు. అనేక విషయాల్లో మార్గదర్శనం చేసారుజ. వైఎస్సార్సీపీ చేసిన విధ్వంసాన్ని చెప్తూనే కూటమి ప్రభుత్వం సాధిస్తున్న ప్రగతిని ప్రజలకు వివరించాలన్నారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికలల్లో మనం గెలిచామన్న చంద్రబాబు, ఎన్నిక ఏదైనా కూటమిదే గెలుపు కావాలని స్పష్టం చేశారు. పంచాయతీలు మాదిరిగానే నీటిసంఘాలు నీటిపన్నువసూలు చేయాలని మంత్రి >>2

# సమరం ముమ్మరం



టెహ్రాన్‌లో విధ్వంసం జరిగిన చోట సహాయకార్యక్రమాలలో పాల్గొంటున్న సిబ్బంది

## దుబాయ్ ఫైనాన్షియల్ సెంటర్‌పై ఇరాన్‌దాడి
## అబ్రహాం లింకన్ నౌకపైనా దాడిచేశాం: ఇరాన్
## ఇక ఇరాన్ నరకం చూస్తుంది: ట్రంప్
## కొత్త సుప్రీం కమాండర్ కోమాలో ఉన్నారంటున్న అమెరికా

**టెహ్రాన్, జెరూసలెం, మార్చి 13:** మధ్యప్రాచ్యం యుద్ధవాతావరణం మరింత ఉధృతం అవుతోంది. రోజురోజుకూ ఇరాన్, ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రతరం అవుతున్నాయి. యుద్ధంప్రారంభించిన తర్వాత 14రోజు శుక్రవారం ఇరాన్ తన బాలిస్టిక్ క్షిపణులతో గల్ఫ్‌దేశాలపై విరుచుకుపడుతోంది. ఈ క్షిపణుల దాడులతో ఇరుగుపొరుగుదేశాలు సైరన్లు, ఇంటర్‌సెప్టార్ వ్యవస్థలను చైతన్యంచేసాయి. అమెరికా మిలిటరీ బేస్ ఉన్న ఎమిరేట్స్, బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, జోర్డాన్, ఇజ్రాయెల్‌లలో క్షిపణిదాడులతో ఇరాన్ హోరెత్తిస్తోంది. దుబాయ్ ఫైనాన్షియల్ సెంటర్‌పై ఇరాన్ క్షిపణి దాడులుచేసింది. తమ అణుస్థావరాలపై దాడులకువస్తే తాముసైతం శతృదేశాల అణు స్థావరాలపై దాడులుచేస్తామన్నారు. ఇదిలా ఉంటే అమెరికా అతిపెద్ద యుద్ధనౌక అబ్రహాం లింకన్‌పై దాడిచేసామని ఇరాన్‌ప్రకటిస్తే అమెరికా సెంట్‌కామ్ ఇరాన్ ప్రకటనను ఖండించింది. ఇప్పటికీ యుద్ధసేవల్లోనే ఉందని ఎలాంటి విఘాతం కలగలేదని తమనౌకకు సమీపంగా వచ్చిన చిన్న బోట్లను తుదముట్టించామని అమెరికా చెపుతుంటే తమ దాడులకు యుద్ధనౌక ఒమన్ జలాల్లోకి పరారయిందని ఇరాన్‌ప్రకటించింది. ఇదిలా ఉంటే అమెరికా కెసి 135 రీఫ్యూయల్ విమానం ఇరాక్ గగనతలంలోనే కూలిపోయింది. మొత్తం ఆరుగురు క్రూ సభ్యుల్లో నలుగురు చనిపోయి ఉండవచ్చని అమెరికా చెపుతోంది. ఇరాన్‌లోని టెహ్రాన్ నగరంలో జరుగుతున్న ర్యాలీపై భారీ పేలుడు సంభవించింది. అలాగే ఖజ్విన్‌లోకూడా భారీప ఏలుడు సంభవించింది. ఈ నగరాలపై దాడులు చేస్తామని >>2

# ఎఐ క్యాంపస్‌గా బిట్స్ పిలానీ

## మంత్రి లోకేశ్‌కు వివరించిన 'బిట్స్'ప్రతినిధులు

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:**రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న బిట్స్ పిలానీ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్‌గా ఉండబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఆ సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతో పాటు వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వంటికోర్సులు సైతం ఇక్కడ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి లోకేశ్‌కు వారు వివరించారు. శుక్రవారం ఉండవల్లిలోని మంత్రి లోకేశ్ నివాసంలో ఆయనతో బిట్స్ పిలానీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బిట్స్ చేపట్టిన నిర్మాణ ప్లాన్లను లోకేశ్ పరిశీలించిసంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా అమరావతి క్యాంపస్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వారికి మంత్రి లోకేశ్ వారిని కోరారు. ఈ సందర్భంగా బిట్స్ పిలానీ ప్రతినిధులు మాట్లాడుతూ ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ తదితర కోర్సులు అమరావతి క్యాంపస్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.రెండు దశల్లో 7వేల మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా అమరావతి బిట్స్ పిలాని నిర్మాణాలను చేపడుతున్నామనిచెప్పారు. ఈ క్యాంపస్‌పై వచ్చే ఐదేళ్లలో రూ.1000కోట్ల పెట్టుబడి పెడతామని వారు ఈ సందర్భంగా వివరించారు.అలాగే సీఎం చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా నెక్ట్స్ జెన్ టెక్నాలజీలతో ఈ క్యాంపస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ నిర్మాణంలో గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ వంటి పర్యావరణహిత విధానాలను పాటిస్తున్నామని తెలిపారు. బిట్స్ ప్రతినిధులు సిద్దార్థ బెనర్జీ, ఎన్. చెన్నవీర్, బీఎస్ సహాని తదితరులు మంత్రి లోకేశ్‌ను కలిసిన వారిలో ఉన్నారు.



శుక్రవారం కొత్త జడ్జి లీసా గిల్ చేత ప్రమాణం చేయిస్తున్న సిజె ధీరజ్ సింగ్ ఠాకూర్

# కొత్త జడ్జిగా జస్టిస్ లీసా గిల్ బాధ్యతల స్వీకారం

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టులోని మొదటి కోర్టు హాలులో జరిగిన కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి (సిజె) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆమెతో ప్రమాణంచేయించారు. పంజాబ్ హర్యానా హైకోర్టులో జస్టిస్ లిసా గిల్ సీనియారిటీలో 3వ స్థానంలో కొనసాగుతుండగా, ఆమెను ఏపీ హైకోర్టుకు బదిలీ చేస్తూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఇటీవల ఆమోదం ముద్ర వేశారు. హైకోర్టులో జస్టిస్ లిసా గిల్ సీనియారిటీలో 2వ స్థానంలో కొనసాగుతారు. హైకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి (సీజె) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లిసా గిల్ హైకోర్టు సీజేగా ఆస్థానంలో >>2

# ఇక 24x7 దుకాణాలు

2లో

## తిరుమల లడ్డూ వ్యవహారంపై పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు

# మాజీ డిజిపి హెచ్‌జె దొర కన్నుమూత



## నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి, నేడు హైదరాబాద్‌లో అంత్యక్రియలు
## ప్రగాఢ సంతాపం ప్రకటించిన తెలుగు సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి, ఇతర ప్రముఖులు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి మాజీ డిజిపి హనుమంతు జగన్నాయక్ దొర (హెచ్‌జె దొర) (83) కన్నుమూశారు. ఏడాదిగా మూత్రపిండాల వ్యాధితో ఇబ్బంది పడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. పోలీసు శాఖలో తొలితరం అధికారుల్లో అగ్రగణ్యుడుగా ఆయన పేరు గడించారు. 1943లో శ్రీకాకుళంలో జన్మిం చిన దొర ఆంధ్ర యూనివర్శిటీ నుంచి ఎకనామిక్స్ లో పిజి చేశాక 1965లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఐపిఎస్‌కు ఎంపికై ఉమ్మడి >>2



# సిఇసిపై అభిశంసన!

## లోక్‌సభ స్పీకర్, ఛైర్మన్‌కు నోటీసులిచ్చిన విపక్షాలు
## తీర్మానంపై 193 మంది సంతకాలు
## జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించే దాకా ఉద్యమిస్తాం: టిఎంసి

**న్యూఢిల్లీ, మార్చి 13:** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని కోరుతూ కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ తదితర ప్రతిపక్ష పార్టీలు అభిశంసన తీర్మానం పెట్టాలని నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి ఇటు లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా, అటు రాజ్యసభ ఛైర్మన్ హరివన్ష్ నారాయణ సింగ్‌కు నోటీసులు అందజేశారు. ఈనోటీసుల్లో 130 మంది లోక్‌సభ సభ్యులు, 63 మంది రాజ్యసభ సభ్యులు మొత్తం 193 మంది సభ్యులు సంతకాలు చేశారు. సిఇసి జ్ఞానేశ్‌కుమార్ ఒక నిర్దిష్ట వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, మరో ఆరు ఆరోపణలను ఆ నోటీసుల్లో ప్రస్తావించారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఈ ఆరోపణలు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రధానంగా ఉంది. >>2



14-3Pg2exHMNWJQE.qxd OK:14-3Pg2exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1





## తెలుగు సాహిత్యంలో విశిష్టమైనది మొల్ల రామాయణం: సీఎం

**విజయవాడ,మార్చి13 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు సాహిత్యంలో మొల్లమాంబ పాత్ర అనిర్వచనీయమైనదని సిఎం చంద్రబాబు అన్నారు. తెలుగులో తొలి రచయిత్రిగా చరిత్రకారులచే అభివర్ణించబడుతున్న మొల్ల అచ్చ తెనుగు రచయిత్రిగా ప్రసిద్ధులన్నారు. సచివాలయంలో ఆయన శుక్రవారం మొల్ల చిత్రపటానికి నివాళులర్పించారు. తెలుగు సాహిత్యంలో మొల్ల రచించిన రామాయణానికి విశిష్ట స్థానం ఉందన్నారు. ఆమె జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.

## ఎపికి రూ.341 కోట్ల అదనపు సాయానికి కేంద్రం ఆమోదం

**విజయవాడ మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సహా ఆరు రాష్ట్రాలకు ప్రకృతి వైపరీత్యాల సహకారం కింద రూ. 1929.99 కోట్ల సాయానికి కేంద్రం ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి కమిటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఎపి, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, జమ్మూకాశ్మీర్‌లకు అదనపు కేంద్ర సహాయానికి ఉన్నత స్థాయి కమిటీ ఆమోదించింది. 2025 లో సంభవించిన ఆకస్మిక వరదలు, మొంథా తుపాను ప్రభావిత రాష్ట్రాలకు సాయాన్ని ప్రకటించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రూ.341.48 కోట్ల అదనపు సాయం అందించనున్నారు.

## బిసి రక్షణ చట్టం రూపకల్పనపై నేడు సమావేశం: సవిత

**విజయవాడ, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** వెనుకబడిన తరగతులు గౌరవ ప్రదమైన జీవనం సాగించడంలో భాగంగా బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై నేడు (శనివారం) జరగనున్న కీలక సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఈ సమావేశంలో బీసీ మంత్రులతో పాటు రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, హోం మంత్రి అనిత పాల్గొనబోతున్నారన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల్లో హామీలో భాగంగా వెనుకబడిన తరగతులకు గౌరవ ప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దీనిలో భాగంగా బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై ఇప్పటికే బీసీ మంత్రులు రెండు పర్యాయాలు భేటీ అయ్యామన్నారు. మూడో సారి విజయవాడ తాడిగడపలోని బీసీ వెల్ఫేర్ డైరెక్టరేట్‌లో కీలక సమావేశం నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తనతో పా టు మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్య ప్రసాద్, కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి,



వాసంశెట్టి సుభాశ్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ పాల్గొంటున్నారన్నారు. బీసీ మంత్రులతో పాటు రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, హోం మంత్రి అనిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్రయాదవ్‌తో పాటు న్యాయ శాఖ కార్యదర్శి, బీసీ వెల్ఫేర్ కార్యదర్శి కూడా ఈ సమావేశానికి హాజరుకానున్నట్లు తెలిపారు. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

## కల్తీలో మరో ఇరువురు మృతి

రాజమహేంద్రవరం, మార్చి13 ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం జరిగిన పాలు కల్తీ ఘటనకు సంబంధించిన ఆరోగ్య సమస్యల నేపథ్యంలో శుక్రవారం మరో ఇరువురు ప్రాణాలు కోల్పోయారు. డెల్టా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రెడ్డి.అనంత లక్ష్మి ్మ (55), కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కడలి కృష్ణరావు (73) తీవ్ర మూత్రపిండ వైఫల్యంతో మరణించారాని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వర రావు తెలిపారు. ప్రస్తుతం మొత్తం ఐదుగురు రోగులు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మిగిలిన రోగుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణలో ఉంచి, అవసరమైన అన్ని వైద్య చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రోగులు సంబంధిత నిపుణుల వైద్యుల పర్యవేక్షణలో సముచిత వైద్య చికిత్స పొందుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.

## సమరం ముమ్మరం

>> చేస్తామని హెచ్చరించిన వెంటనే ఇజ్రాయెల్ ఇరాన్ నగరాలపై దాడులు తీవ్రతరంచేసింది. ప్రభుత్వ అనుకూల ప్రదర్శనలు జరుగుతున్న ప్రాంతాల్లోనే దాడులు జరిగాయి. టెహ్రాన్‌లోని ప్రొటెస్ట్ స్క్వేర్ సమీపంలోకూడా భారీ పేలుళ్లుజరిగి ఒక మహిళ మరణించింది. ఈ ర్యాలీకి ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కూడా హాజరయ్యారు. ఇదిలా ఉంటే ఇరాన్‌పై ఇక తీవ్రస్థాయిలో దాడులు ఉం టాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. వచ్చేవారం మొత్తం ఇరాన్‌పై భూతలపోరు భారీ స్థాయిలోఉ ంటుందని, ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. ఉగ్రవాద దేశంగా ఉన్న ఇరాన్‌ను పూర్తిగా నాశనంచేస్తామని ట్రంప్ వెల్లడించారు. సైన్యం పరంగాను, ఆర్థికంగాను, అన్ని వైపులనుంచి కూడా ముప్పేటదాడులతో ఇరాన్‌ను భూస్థాపితంచేస్తామని హెచ్చరించారు. 47 ఏళ్లుగా అమాయక ప్రజలను చంపేస్తున్నారని, ఇపుడు అమెరికా 47వ అధ్యక్షుడుగా వారందరినీ ఖతంచేస్తామని అన్నారు.



## రైతుబిడ్డగా రైతుల సంక్షేమం కోసం కృషి

**గన్నవరం(కృష్ణా), మార్చి 13, ప్రభాతవార్త :** రాబోయే గోదావరి పుష్కరాల కన్నా ముందే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేస్తామని సిఎంభరోసా ఇచ్చారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధులను సియం విడుదల చేసారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల పోలవరం ప్రాజెక్టు నిర్మాణ భారం పెరగటంతోపాటు ప్రాజెక్టు నిర్మాణంలో తీవ్ర జాప్యం అయ్యిందని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోలవరం పనులు శరవేగంతో జరుగుతున్నాయన్నారు. కృష్ణాడెల్టాలోని రైతుల సాగునీటికి ఇబ్బందులు తీర్చాలనే లక్ష్యంతో పట్టిసీమ నిర్మాణం చేపట్టి రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల రాష్ట్రంలోని రిజర్వాయర్‌లలో 65శాతం నీళ్ళు ఉన్నాయని, భూగర్భజలాలు సైతం 1.8మీటర్లు పెరిగాయని పేర్కొన్నారు.

## భారీగా తెలుగు కేంద్రం

>> హెడ్‌కానిస్టేబుల్ పోస్టులు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. చిన్న పరిశ్రమలకు ఊతమిస్తూ దాదాపు 17 వేల మందికి ఉపాధి లభించేలా చర్చలు జరిపింది. రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పరిధిలోని పలు గ్రామాల్లో 424.45 ఎకరాల ప్రభుత్వ భూమిని జేఎస్‌డబ్ల్యూ స్టీల్ సంస్థకు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.21.30 కోట్ల చెల్లింపుపై ఈ భూమిని ఏపీఐఐసీకి బదలాయించనున్నారు. రెండేళ్లలో ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వీటితో పాటు కిమ్స్ ఆసుపత్రికి 2 ఎకరాలు, సంబంధిత ట్రస్టుకు 23 ఎకరాలు, తుళ్లూరు ఎడ్యుకేషన్ సొసైటీకి 3 ఎకరాలు పరిహారంగా కేటాయించారు. బాపట్ల జిల్లాలో లగ్జరీ రిసార్టుల కోసం ఏపీ టూరిజం అథారిటీకి 17 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి 20 ఎకరాలు, నెల్లూరులో ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణానికి ఎకరం భూమిని కేటాయించారు. ముత్తుకూరులో సింగపూర్ కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న ఆసుపత్రి కోసం 86 సెంట్ల భూమిని నామమాత్రపు ధరకు ఇచ్చేందుకు నిర్ణయించారు. ధాత్రి ఆభా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్‌లో భాగంగా 8 గిరిజన జిల్లాల్లోని అటవీ హక్కు పత్రాలు (ఎఫ్ఆర్ఏ) ఉన్న రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. పర్ డ్రాప్ మోర్ క్రాప్‌పథకం కింద డ్రిప్ ఇరిగేషన్‌పై 100 శాతం, స్ప్రింక్లర్లపై 90 శాతం సబ్సిడీని శాచురేషన్ పద్ధతిలో అందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొండ ప్రాంతాల్లో సాగు చేసే గిరిజనులకు నీటి వన రుల సమస్యను అధిగమించి, అధిక దిగుబడులు సాధించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను 54 శాతానికి పెంచుకోవడం వల్లే ఇది సాధ్యమైంది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నీటి కాలుష్య నివారణ, నియంత్రణ సవరణ చట్టం2024ను రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ప్రకారం, చిన్న చిన్న ఉల్లంఘనలకు విధించే జైలు శిక్షలను తొలగించి, వాటి స్థానంలో జరిమానాలు మాత్రమే విధిస్తారు. ఈ చట్టాన్ని ఆమోదించడం ద్వారా రాష్ట్రంలోని కాలుష్య నగరాలకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద కేంద్రం నుంచి నిధు లు పొందేందుకు, పరిశ్రమలపై ఫీజుల భారం తగ్గించుకునేందుకు వీలు కలుగుతుంది.

### ఉద్యోగినుల కోసం సఖీ నివాస్ హాస్టళ్లు

మిషన్ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఉద్యోగాలు చేసే మహిళల కోసం సఖీ నివాస్ పేరుతో 30 వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. సురక్షితమైన వసతితో పాటు, చిన్న పిల్లలున్న తల్లుల సౌకర్యార్థం ఈ హాస్టళ్లలో క్రెష్ (శిశు సంరక్షణ కేంద్రం) సదుపాయాన్నికూడా కల్పిస్తారు. ఉద్యోగినులు ఎక్కువ గా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయను న్నారు. హాస్టల్ నిర్వహణకు 8 మంది సిబ్బంది ని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు.

### వ్యాపారులకు జీఎస్టీ ట్రైబ్యునల్స్

జీఎస్టీ సంబంధిత వివాదాల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు, వ్యాపారులకు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అన్ని అప్పీళ్లను విజయవాడలోనే విచారిస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీన్ని నివారించేందుకు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడలలో మూడు అప్పిలేట్ ట్రైబ్యునల్ కార్యాలయాలను నోటిపై చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. దీనివల్ల కేసులు త్వరగా పరిష్కారమై రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం కూడా సకాలంలో అందుతుంది.

### జల జీవన్ మిషన్‌కు భారీగా నిధులు

ప్రతి ఇంటికి సురక్షి తమైన తాగునీరు అందించాలనే లక్ష ్యంతో చేపట్టిన జల జీవన్ మిషన్ (జేజేఎమ్) పథకం గడువు ముగిసినప్పటికీ, ప్రభుత్వ చొరవతో కేంద్రం దానిని 2028 వరకు పొడిగించింది. ఈ నేపథ్యంలో, వివిధ పథకాల కింద నిధులు సమకూర్చుకుని రూ.9,355 కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టులకు మంత్రివర్గం పరిపాలన ఆమోదం తెలిపింది. అలాగే, తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 3000 నివాస ప్రాంతాలకు రూ.1,814.71 కోట్లతో తాగునీటి పనులు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 76 మండలాల్లోని 65 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

### కొత్తగా కేంద్రీయ విద్యాలయాలు

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ మూడు కొత్త కేంద్రీయ విద్యాలయాల (కేవీ) ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రాఘవాపురంలో 5 ఎకరాలు, ఏలూరు జిల్లా నూజివీడులో 7 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పురుషోత్తపురంలో 5 ఎకరాల చొప్పున భూమిని కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌కు కేటాయించారు. బదిలీలపై వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం దీని ముఖ్య ఉద్దేశం.

### పోలవరం పనుల వేగవంతానికి ఆమోదం

రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్ట్ గడువు జూన్ 2027 వరకు ఉన్నప్పటికీ, పనులను త్వరగా పూర్తి చేసే లక్ష ్యంతో మూడో గ్యాంట్రీ క్రేన్‌నుఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ప్రాజెక్టులో లైనింగ్ పనులతో పాటు, సుదీర్ఘకాలం పనులు నిలిచిపోవడం వల్ల దెబ్బతిన్న రాతి పొరల వద్ద భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఈ అదనపు పనుల కోసం ప్యాకేజీ63ఏ కు రూ.23.47 కోట్లు, ప్యాకేజీ64ఏకు రూ.24.51 కోట్ల అదనపు వ్యయానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.



## తిరుమల లడ్డూ వ్యవహారంపై పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు

**విజయవాడ, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ఈ విషయంలో ఎలాంటి కామెంట్లు చేయకుండా నిలువరించాలని మానూరు శ్రీనివాస్ పిటిషన్ వేశారు. దీనిపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం విచారణ చేపట్టింది. అన్ని అంశాలు పరిశీలించాకే సీబీఐతో సిట్ వేయించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఏదైనా ఉంటే సీబీఐ ముందే చెప్పుకోవాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది.

## ప్రమాదాల నివారణకు చర్యలు

### జిల్లాకలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ, మార్చి 13, ప్రభాతవార్త :** రహదారి ప్రమాదాలను నివారించి రహదారి భద్రతలో ఎన్‌టిఆర్‌జిల్లాను మొదటిస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లాకలెక్టర్ లక్ష్మీశా పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లారహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 30శాతం రోడ్డుప్రమాదాలు ద్విచక్రవాహనాలకు సంబందించినవే అన్నారు.

## మాజీ డిజిపి హెచ్‌జె దొర కన్నుమూత

>> ఎపి కేడర్‌కు కేటాయించపడ్డారు. దొర ఐపిఎస్‌లో చేరిన సమయంలో ఉమ్మడి ఎపి సహా దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో నక్సలైట్ల సమస్య తీవ్రంగా వుండేది. ఆయన హయాంలోనే గ్రేహౌండ్స్‌తో పాటు ఎస్ఐబి విభాగాలు పురుడు పోసుకున్నాయి. ఈ రెండు విభాగాలు వచ్చాక ఉమ్మడి ఎపిలో నక్సలైట్లపై పోలీసులు పైచే యి సాధించగలిగారు. ఐపిఎస్ అధికారిగా ఉమ్మడి ఎపిలో అనేక చోట్ల పనిచేసిన దొర హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా, ఆర్టీసీ ఎండిగా, ఇంటెలిజెన్స్ ఐజిగా, సిఐడి అదనపు డిజిగా పనిచేశారు. 1996 నవంబరు 30వ తేదీన చంద్రబాబు నాయుడు సిఎంగా వున్న సమయంలో ఉమ్మడి ఎపి డిజిపిగా ఆయన నియమితులయ్యారు. ఆ పదవిలో ఆయన 2002 ఫిబ్రవరి 18వ తేదీ వరకు కొనసాగి అనంతరం కేంద్ర సర్వీసులోకి డిప్యూటేషన్‌పై వెళ్లి మొదట సిఐఎస్ఎఫ్ డిజిపిగానూ సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌గానూ పనిచేశారు. క్రీడల పట్ల ఎంతో ఆసక్తిగా వుండే దొర భారత ఒలిపిక్ సంఘానికి విశేష సేవలందించారు. భారత హాకీ సంఘం అధ్యక్షుడుగా కూడా కొంత కాలం పనిచేశారు. దివంగత దిగ్గజ ఐపిఎస్ అధికారి, భారత హా కీ సంఘం మాజీ అధ్యక్షుడు పంజాబ్ రాష్ట్రానికి చెందిన కెపిఎస్ గిల్‌కు దొర అత్యంత సన్నిహితుడు. భారత హాకీ అభివృద్ధికి, ఉమ్మడి ఎపి హాకీ సంఘం అభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశా రు. భారత హాకీ జట్టులో సుధీర్ఘకాలం ఆడిన హైదరాబాదీ ముఖేష్ కుమార్ సహా పలువురు ఆట గాళ్లు ఆయన హయాంలోనే వెలుగులోకి వచ్చారు. బేగంపేట్ హాకీ స్టేడియం ఆయన హయాంలోనే కొత్త హంగులను సంతరించుకుంది. 2003లో ఆయన పదవీ విరమణ చేశాక 2006లో జిఎంఆ ర్ సంస్థలో సెక్యూరిటీ సలహాదారుగా కొంతకాలం పనిచేశారు. జిఎంఆర్ సంస్థ ప్రతిష్టాత్మకంగా పలు విమానాశ్రయాలను నిర్మించిన సమయంలో అక్కడ భద్రతకు సంబంధించి దొర చేసిన సిఫార్సులు కీలకంగా మారాయి. ఈ సిఫార్సులు ఇప్ప టికీ అమల్లో వుండడం గమనార్హం. ఐపిఎస్ అధికా రిగా ఆయనకు రాష్ట్రపతి పోలీసు పతకంతో పాటు అనేక అవార్డులు అందుకున్నారు. హెచ్‌జె దొరకు ఒక కుమారుడు, ఒక కుమార్తె వున్నారు. దొర భౌతికకాయాన్ని బంజారాహిల్స్‌లోని ఆయన స్వగృహానికి తరలించారు. శనివారం నాడు మహా ప్రస్థానంలో ప్రభుత్వ లాంచనాలతో దొర భౌతికకా యానికి అంత్యక్రియలు జరగనున్నాయి. కాగా దొర భౌతికకాయాన్ని డిజిపి శివధర్ రెడ్డి సహా పలువురు సీనియర్ పోలీసు అధికారులు, విశ్రాంత ఐపిఎస్ అధికారులు సందర్శించి నివాళులు అర్పించారు.

### దొర మృతిపట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాపం

కాగా హెచ్‌జె దొర మృతిపట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ఉమ్మడి ఎపిలో పోలీసు శాఖలో అనేక సంస్కరణలు తీసుకు రావడంలో దొర కీలకంగా వ్యవహరించారని సిఎం కొనియాడారు. అప్పట్లో ఆయన చేబట్టిన సంస్కరణలు పోలీసు శాఖను బలోపేతం చేశాయని సిఎం తెలిపా రు. దొర కుటుంబ సభ్యులకు సిఎం ఈ సందర్భంగా ప్రగాడ సానుభూతి తెలిపారు. దొర మృతి పట్ల డిజిపి శివధర్ రెడ్డి తీవ్ర సంతాపం తెలిపా రు. ఉమ్మడి ఎపి హయాంలో పోలీసు శాఖ అభివృద్ధికి దొర ఎనలేని సేవలు అందించారని డిజిపి కొనియాడారు. దొర కుటుంబ సభ్యులకు ఆయన సానుభూతి తెలిపారు.

## హెచ్‌జె దొర మృతి పట్ల సిఎం చంద్రబాబు ఆవేదన

**విజయవాడ,మార్చి13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డీజీపీ మాజీ డీజీపీ హెచ్‌జె దొర మృతి పట్ల సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ... హెచ్‌జే దొర మృతి వార్త తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు. "ఎపి పోలీస్‌కు బ్రాండ్ క్రియేట్ చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఎన్టీఆర్ గారి దగ్గర ఇంటెలిజెన్స్ అధికారిగా, నా హయాంలో రాష్ట్ర డిజిపిగా దొర చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. నాడు రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న నక్సల్ సమస్య పరిష్కారంలో ఎంతో సమర్థవంతంగా వ్యవహరించారు. దొర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని ట్వీట్ చేశారు. హెచ్‌జే దొర కొంత కాలంగా కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన ఈరోజు తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పలువురు రాజకీయ నేతలు, పోలీసు అధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

## మరో 6 నెలల్లో స్థానిక ఎన్నికలు!

>> రామానాయుడుకు చెప్పారు. చేసిన పనిని మీరు మీడియాకు చెప్పుకోవడంలో విఫలమవుతున్నారని మంత్రులతో వ్యాఖ్యానించారు. మంత్రివర్గంలో అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై సీఎం మంత్రులతో చర్చించారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం వల్ల గ్యాస్ కొరత తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సిఎం సూచించారు. కొందరు గ్యాస్‌కి ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ పొయ్యిలు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఎలక్ట్రిక్ పొయ్యిలు ఎక్కువ వాడితే విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున, విద్యుత్ డిమాండ్ పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఏప్రిల్ 2న శాఖల పనితీరు మీద నివేదికలు ఇస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు. నివేదికలు ఆధారంగా సమీక్ష చేసుకుని పురోగతి సాధించాలని దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు జలాధార కార్యక్రమం చేపట్టాలని సూచించారు. కాలవులు, డ్రైన్లు శుభ్రం చేయించి భూగర్భ జలం పెంచటమే లక్ష్యంగా జలాధార చేపట్టాలన్నారు. మే 15 కల్లా సాగునీటిని విడుదల చేయాలని ఆదేశించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిరక్ష ్యం వల్ల దాదాపు 7 లక్షల ఎకరాలకు నీరందలేదన్న సీఎం, చివరి ఎకరాకు నీరిచ్చే దిశగా జలాధార జరగాలని సూచించారు. వరదల వల్ల రేపల్లె వద్ద బలహీనంగా ఉన్న కరకట్టను అభివృద్ధి చేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు. ఈ నెల 16న అమరావతిలో పొట్టిశ్రీరాములు విగ్రహావిష్క రణ చేపడుతున్నామని తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ పొట్టిశ్రీరాములు జయంతి ఘనంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### మంత్రి మండలి సమావేశానికి ఆరుగురు మంత్రులు గైర్హాజరు

వివిధ కారణాల వలన ఆరుగురు మంత్రులు మంత్రివర్గ సమావేశానికి రాలేకపోతున్నామని ముందస్తు సమాచారం ఇచ్చారు. తీవ్ర అనారోగ్యం వలన మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనిత, టీజీ భరత్ గైర్హాజరు కాగా భార్య సంవత్సరికం వల్ల ఫరుఖ్ కేబినేట్‌కు రాలేకపోయారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్ల పర్యవేక్షణ వలన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ కెబినెట్‌కు రాలేదు.

## తెలుగు వారిని స్వదేశానికి చేర్చే ప్రక్రియ వేగవంతం: ఎపి భవన్

విజయవాడ మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి: గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన తెలుగు వారిని స్వదేశానికి చేర్చే ప్రక్రియ వేగవంతం చేసినట్లు ఏపీ భవన్ అధికారులు వెల్లడించారు. బహ్రెయిన్‌లో ఉన్న తెలుగు వారిని ప్రత్యేకంగా హైదారాబాద్‌కు తరలించేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. గల్ఫ్ ఎయిర్ సంస్థతో ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పారు. బహ్రెయిన్‌లో ఇంకా 400 మందికి పైగా తెలుగు వారు స్వదేశానికి వచ్చేందుకు వేచి ఉన్నట్లు వెల్లడించారు. ఈమేరకు పౌర విమానయాన శాఖ, డీజీసీఏ అధికారులతో పాటు విదేశాంగ శాఖ రాయబార కార్యాలయాల సహకారం తీసుకుంటున్నట్లు అధికారులు చెప్పారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. గత మూడు రోజుల్లో సుమారు మూడు వందల మంది తెలుగు వారిని బ్రహెయిన్ నుంచి తరలించామని అధికారులు చెప్పారు. ఏపీ ఎన్ఆర్టీ ప్రతినిధుల సహకారంతో వీరందరూ సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారని ఏపీ భవన్ అధికారులు వెల్లడించారు.

## కొత్త జడ్జిగా జస్టిస్ లీసా గిల్ బాధ్యతల స్వీకారం

>> కొనసాగుతారు. ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె రికార్డు సృష్టించనున్నారు. హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల నియామకానికి ఆమోదం ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 33 ఉంది. తాజాగా జస్టిస్ లిసా గిల్ రాకతో ఆ సంఖ్య 34కు చేరింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ స్వస్థలం చండీగఢ్. అక్కడి కార్మెల్ కాన్వెంట్ స్కూల్ లో పాఠశాల విద్య అభ్యసించారు. ప్రభుత్వ మహిళా కాలేజీలో హ్యూమానిటీస్‌లో డిగ్రీ చదివారు. పంజాబ్ యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. జస్టిస్ లిసా గిల్ 1990లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకుని, పంజాబ్, హరియాణా హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. సివిల్, క్రిమినల్, రెవిన్యూ, రాజ్యాంగ పరమైన కేసుల ద్వారా అన్ని రంగాల్లో అనుభవం గడించారు. ఆమె సుదీర్ఘ కాలం పాటు చండీగఢ్ కు పలు కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ బోర్డులకు ప్రాతినిధ్యం వహించారు. అనంతరం 2014 మార్చి 31న పంజాబ్‌హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. పంజాబ్‌హరియాణా హైకోర్టులో జస్టిస్ లిసా గిల్ సేవలు అందించారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి సుప్రీంకోర్టు కొలీజియం నూతన సంప్రదాయానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుత సీజేల పదవీ విరమణ కాలం ముగియడానికి 2 నెలల ముందే, ఆ స్థానంలోకి కొత్త న్యాయమూర్తి పేరును ప్రతిపాదించాలని నిర్ణయించింది. న్యాయ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేసి దాని సామర్థం, నాణ్యతను పెంచేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని కొలీజియం పేర్కొంది. ఈ విధానం వల్ల హైకోర్టు సీజేగా బాధ్యతలు చేపట్టే లోపు ఆ హైకోర్టు వాతావరణానికి అలవాటు పడటానికి వీలవుతుందని పేర్కొంది. దీనిలో భాగంగా జస్టిస్ లిసా గిల్‌ను ఏపీ హైకోర్టుకు న్యాయమూర్తిగా తొలుత బదిలీ చేశారు. ప్రస్తుత సీజేగా ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ చేసిన వెంటనే ఆమె ఆ స్థానంలో నియమితులుకానున్నారు.

## సిఇసిపై అభిశంసన!

>> తొలుత 2025 నవంబర్‌లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీహార్‌తో పాటు ఇతర రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' చేపట్టడంపై సిఇసి జ్ఞానేశ్ కుమార్ పనికట్టుకుని ఓ వర్గానికి, పార్టీకి అనుకూలంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ అభిశంసన తీర్మానం నోటీసుకు పశ్చిమ బెంగాల్‌లో అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) నాయకత్వం వహించింది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్-మే నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి చెందిన పార్టీల సభ్యులతో ఆమ్ ఆద్మీ ఎంపిలు నోటీసుపై సంతకాలుచేశారు.

## ఇక 24x7 దుకాణాలు

>> **ప్రధాన ప్రాంతాల్లో అనుమతి**

ఏపీలోని వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. సులభతర వాణి జ్యంలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో దుకాణాలు, వాణిజ్య సంస్థలను 24గంటలూ నిర్వహిం చుకు నేందుకు అనుమతిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 4 లక్షలు అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసింది. రాష్ట్ర కార్మిక శాఖ ఈ మేరకు ఉత్తర్వు లు జారీ చేసింది. షాపులు, వాణిజ్య సంస్థల చట్టం 1988లోని కొన్ని నిబంధనల నుంచి మినహా యింపు ఇస్తూ ఈ నిర్ణయం తీసు కుంది. అయితే, ఈ వెసులు బాటు కల్పిస్తూనే ఉద్యోగుల సంక్షేమా నికి సంబంధించి ప్రభుత్వం కొన్ని స్పష్టమైన నిబంధనలను విధించిం ది. ప్రతి ఉద్యోగితో వారానికి గరిష్ఠంగా 48 గంటలు మాత్రమే పని చేయించాలని, ఆ సమయం మించితే తప్పనిసరిగా ఓవర్ టైం జీతం చెల్లించాలని ఆదేశించింది. అలాగే, ఉద్యోగులందరికీ వారానికి ఒక రోజు సెలవు ఇవ్వాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ సెలవు దినాల్లో పని చేయించాల్సి వస్తే, అందుకు బదులుగా మరో రోజు ప్రత్యామ్నాయ సెలవు మంజూరు చేయాలని పేర్కొంది. దీంతో పాటు 20 మంది లేదా అంతకంటే ఎక్కువ సిబ్బంది ఉన్న సంస్థలు లైఫ్‌టైమ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందేందుకు కూడా కార్మిక శాఖ అనుమతించింది.

## వారం - వర్జ్యం

14-03-2026, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, పూర్వాభాద్ర కార్తె
దశమి ఉ.8.10
ఉత్తరాషాఢ తె.4.48
వర్జ్యం : ఉ.8.59-10.40
దు.ఉ.6.17-7.53
శుభసమయం:ఉ.5.30-6.30,సా.6.30-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** ఎవరి మాటలను లెక్కచేయకుండా ధర్మబద్ధంగా మీ బాధ్యతలను నిర్వహిస్తారు. చిరకాల స్వప్నం నెరవేరే సమయం.

**వృషభం:** ముఖ్యముగా గంటలు - గంటలుగా ప్రతీ విషయంలో ఆలోచించే విధానానికి స్వస్తి చెప్పండి. వస్త్రలాభం.

**మిథునం:** ఎంతో శ్రమించి ప్రత్యేక శ్రద్ధవహించినప్పటికి వృత్తులలో సాధారణ ఫలితాలే లభిస్తాయి. వాహన సౌఖ్యం.

**కర్కాటకం:** వివాహాది శుభకార్యములకు సంబంధించి చర్చలు వ్యూహాలు పురోభివృద్ధిలో ఉంటాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**సింహం:** మీ నుండి ఉపకారము పొందినవారినుండే తిరిగి మీరు సహాయము పొందవలసివస్తుంది.

**కన్య :** శారీరక, మానసికోల్లాసానికి యోగా, ధ్యానం వంటివి ఉపకరిస్తాయి. కుటుంబ పురోగతి బాగుంటుంది. వాహనసౌఖ్యం.

**తుల:** జమా ఖర్చులకు సంబంధించిన వాటిలోని ఒడిదుడుకులు గుర్తించి మౌనంగా కార్యాచరణలో మార్పులు చేస్తారు.

**వృశ్చికం:** రాజకీయంగా గానీ, ఉద్యోగాలలో గానీ, ఉన్నతస్థితి సాధించడానికి అధికంగా శ్రమించి సానుకూలపడతారు.

**ధనుస్సు:** గృహ సంబంధమైన సమస్యలు ఎడతెరిపిలేని మీ ఆలోచనలవలన మానసిక వత్తిడి అధికం అవుతుంది. ఆరోగ్యంజాగ్రత్త.

**మకరం:** కోర్టు వ్యవహారాలు సానుకూల పడతాయి. కృషితో ఎంతటి కార్యక్రమాలనైనా సాధించవచ్చని నిరూపిస్తారు.

**కుంభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. తద్వారా కొంత లాభపడుతారు. స్పెక్యులేషన్లకు దూరంగా ఉండండి.

**మీనం:** కృషితో ఎంతటి కార్యక్రములనైనా సాధించవచ్చని నిరూపిస్తారు. ఆర్థిక వ్యవహారాలతో గోప్యత చెప్పదగినది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

14-3Pg3exHMNWJQETPL.qxd:14-3Pg3exHMNWJQETPL.qxd 1/1/02 7:16 AM Page 1



# అత్యుత్తమ ప్రతిభకనబరిచిన పోలీసు సిబ్బందికి 'డిజిపి కమెండేషన్ డిస్క్ 2026' పురస్కారం

**విజయవాడ మార్చి 13,ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వహణలో విశిష్ట సేవలు, అత్యుత్తమ ప్రతిభకనబరిచినందుకుగాను పోలీసు సిబ్బందికి "డీజీపీ కమెండేషన్ డిస్క్ 2026"ను ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ ప్రకటించింది. పోలీసు శాఖలో అత్యున్నత ప్రతిభ, ధైర్యసాహసాలు, సర్వీసులో నిబద్ధత ప్రదర్శించిన వారికి ప్రతి సంవత్సరం గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ కేటగిరిలో ఈ అవార్డులు ప్రదానం చేస్తారు. ఈ ఏడాది బ్రాంజ్ కేటగిరిలో ఇప్పటి వరకూ ముగ్గురు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. డీజీపీ ప్రధాన కార్యాలయంలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ అవార్డుకు ఎంపికైన వారికి "డీజీపీ కమెండేషన్ డిస్క్" లను ప్రధానం చేశారు.ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా ఈ నెల 7వ తారీఖున ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోగల పండిట్ నెహ్రూ బస్టాండ్ బయట ఉన్న ఓ ప్రైవేట్ హోటల్ డార్మిటరీలో రూమ్ నంబర్ 9ని తనిఖీ చేస్తుండగా... గదిలో అనుమానాస్పద కదలికలతో వ్యవహరిస్తున్న తెలంగాణ రాష్ట్రం, వరంగల్ జిల్లా, రామన్నగూడెంకు చెందిన కనకం మురళిని ప్రశ్నిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ను తోసివేసి.. సంచిలోంచి తుపాకీ తీసి కాల్చడానికి యత్నించగా... సాంకేతికలోపంతో లాక్ ఓపెన్ కాకపోవడం వల్ల తుపాకీ ఫైర్ కాలేదు. ముద్దాయి తప్పించుకునే ప్రయత్నంలో జనాలను కాల్చివేస్తానంటూ బెదిరిస్తూ పారిపోతున్న ముద్దాయిని వెంబడించి, ప్రాణాలు సైతం లెక్క చేయకుండా అత్యంత చాకచక్యంగా, ధైర్యసాహసాలతో అదుపు లోకి తీసుకున్న ఎం. కృష్ణకుమార్, పీసీ2223, సిటీ టాస్క్ ఫోర్స్ విజయవాడ... ఎం.వి. సారథి నాయక్, హెచ్ సీ2381, కృష్ణలంక పోలీస్ స్టేషన్, విజయవాడ,. పి. మనోహర్, హెచ్ సీ 95, ఈగల్ విభాగంలకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కమెండేషన్ డిస్క్ లను ప్రధానం చేశారు సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, ముద్దాయిని అదుపులోకి తీసుకోవడంలో పోలీసులు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, తెగువ అభినందనీయమని ప్రశంసించారు. విధి నిర్వహణలో పోలీసులు చూపిన నిబద్ధత, అప్రమత్తత ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీజీపీ రాజీవ్ కుమార్ మీనా సీఐడీ విభాగాధిపతి రవిశంకర్ అయ్యన్నార్, అడిషనల్ డీజీ శాంతి భద్రతలు ఎన్. మధుసూదనరెడ్డి, ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ, విజయవాడ నగర కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తదితర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



డిజిపి కమెండేషన్ డిస్క్ 2026' పురస్కారాలు పొందిన సిబ్బందితో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

## ప్రకృతి వ్యవసాయంతో ఆదర్శంగా నిలిచిన రైతు రోశయ్యకు సిఎం చంద్రబాబు ప్రశంస



**విజయవాడ, మార్చి 13, ప్రభాత వార్తప్రతి నిధి:** ప్రకృతి వ్యవసాయంతో ఆదర్శంగా నిలుస్తున్న గుంటూరు జిల్లా రైతు రోశయ్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. రైతు రోశయ్య చేస్తున్న ప్రకృతి సాగును కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ సామాజిక మాధ్యమం వేదికగా ట్వీట్ పెట్టారు.గుంటూరు జిల్లా కొల్లిపర మండలం అత్తోట గ్రామానికి చెందిన రైతు రోశయ్య కేవలం 75 సెంట్ల భూమిలోనే 52 రకాల పంటలను సాగు చేస్తున్నారు. ప్రకృతి సేద్య పద్ధతులను అనుసరిస్తూ విభిన్న పంటలను పండించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్న స్థలంలోనే విభిన్న పంటలను సాగు చేసి మంచి ఆదాయం పొందడం ఆయన ప్రత్యేకతగా మారిందని తెలిపారు. రోశయ్య ప్రస్తుతం 80 ఏళ్ల వయసులో కూడా వ్యవసాయంలో చురుకుగా పనిచేస్తూ ప్రతి నెలా రూ.20 వేలకు పైగా ఆదాయం పొందుతున్నారని చెప్పుకొచ్చారు. చిన్న స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించి, ప్రకృతి వ్యవసాయంతో విజయాన్ని సాధించడం యువ రైతులకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.

## స్వామివారి ఆశీస్సులందుకున్నాం :ప్రముఖులు

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనస్సు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కేంద్రమంత్రి మురుగన్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్,తమిళనాడు ఎమ్మెల్యే నైనార్ నాగేంద్రన్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## టెన్త్ విద్యార్థులకు ఊరట, ఒక నిమిషం ఆలస్యం నిబంధన రద్దు

**విజయవాడ,మార్చి 13,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో టెన్త్ విద్యార్థులకు ఊరట,ఒక నిమిషం ఆలస్యం నిబంధనను ప్రభుత్వం రద్దు చేసింది.పదో తరగతి పరీక్షలకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 6,40,916 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, వీరి కోసం 3,415 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్, ఉచిత బస్సు ప్రయాణం, నిమిషం నిబంధన సడలింపు వంటివి వీటిలో ప్రధానమైనవి.పట్టణ, నగర ప్రాంతాల్లోని విద్యార్థులు పరీక్షా కేంద్రాలను గుర్తించడంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు, ఈసారి హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. మొబైల్ ఫోన్‌తో ఈ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా గూగుల్ మ్యాప్స్ సహాయంతో సులభంగా సెంటర్‌కు చేరుకోవచ్చు. అంతేకాకుండా విద్యార్థులు తమ హాల్‌టికెట్‌ను చూపించి ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రానికి, తిరిగి ఇంటికి ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఈ సౌకర్యం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడనుంది. ప్రతి రోజూ ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. విద్యార్థులను ఉదయం 8:30 గంటల నుంచే పరీక్షా కేంద్ర ప్రాంగణంలోకి అనుమతిస్తారు. ఈ ఏడాది విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఖనిమిషం నిబంధనఖను కూడా సడలించారు. ప్రత్యేక పరిస్థితుల్లో పరీక్ష ప్రారంభమైన అరగంట తర్వాత కూడా విద్యార్థులను అనుమతిస్తామని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు సన్నద్ధమయ్యేందుకు వీలుగా రెండు పరీక్షల మధ్య సెలవులు ఉండేలా టైం టేబుల్‌ను రూపొందించారు. పరీక్షల నిర్వహణతో పాటే జవాబు పత్రాల మూల్యాంకనానికి కూడా అధికారులు పక్కా ప్రణాళిక సిద్ధం చేశారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగుతుంది. ఇందుకోసం 26 జిల్లాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈసారి మార్కుల లెక్కింపులో పొరపాట్లకు తావివ్వకుండా ఉండేందుకు, ట్యాబ్లెట్లలో మార్కులను నమోదు చేసే నూతన విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. ఒక్కో ఉపాధ్యాయుడు రోజుకు 40 జవాబు పత్రాలను మాత్రమే మూల్యాంకనం చేసేలా నిబంధన విధించారు.

## పిజి విద్యార్థినులకు ఉపాధి శిక్షణనిచ్చే శిక్షకులకు టెండర్లు



**తిరుపతి,మార్చి 13ప్రభాత వార్త ప్రతి నిధి:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో తొలి మహిళ విశ్వవిద్యాలయం తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో పిజి చదువుతున్న విద్యార్థినులకు ఉపాధి నైపుణ్యాల కోసం శిక్షణ నివ్వడానికి టెండర్లు ఆహ్వానిస్తున్నారు. అవసరమైన శిక్షణనివ్వడానికి ఎపిప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లకు ఆహ్వానం కోరారు. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ "డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు. ఎస్పిఎంవివి. ఎసి.ఇన్"సందర్శించాలని ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆచార్య బి. కిషోరి తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంటుకు వడ్డీ రాయితీ, నిధులు విడుదల

**విజయవాడ,మార్చి 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని కాలేజీ విద్యార్థులకు, యాజమాన్యాలకు నెల రోజులుగా నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు అంగీకరించింది, ఫీజు రీయింబర్స్‌మెంట్. నిధులపై వడ్డీ కోత విధించాలన్న ప్రతిపాదనతో తలెత్తిన వివాదానికి సీఎం చంద్రబాబు జోక్యంతో తెరపడింది. ఎలాంటి కోతలు లేకుండా పూర్తి బకాయిలను విడుదల చేయాలని ఆయన ఆదేశించడంతో నిధుల విడుదల ప్రక్రియ మళ్లీ మొదలైంది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు గత నెల 10న బడ్జెట్ రిలీజ్ ఆర్డర్స్ (బీఆర్వో) జారీ చేసింది. అయినప్పటికి నిధులు విడుదల చేయడంలో ఉన్నత విద్యాశాఖ అధికారులు ఓ మెలిక పెట్టారు. ప్రభుత్వం రుణం తెచ్చి ఈ బకాయిలు చెల్లిస్తున్నందున, ఆ రుణంపై పడే 7.5శాతం వడ్డీని (సుమారు రూ.90 కోట్లు) కాలేజీ యాజమాన్యాలే భరించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా కాలేజీలే ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకున్నట్లు అగ్రిమెంట్‌పై సంతకాలు చేయాలని కోరారు. అధికారుల ప్రతిపాదనను కాలేజీ యాజమాన్యాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన బకాయిలకు తామే వడ్డీ కట్టడమేంటని, రుణం తీసుకున్నట్లు ఎలా సంతకాలు చేస్తామని ప్రశ్నించాయి. ఈ వివాదం కారణంగా నిధుల విడుదల ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో పలు కాలేజీల యాజమాన్యాలు మెయిల్స్ ద్వారా నేరుగా సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశాయి. తమకు రావాల్సిన బకాయిలపై వడ్డీ విధించడం అన్యాయమని ఆయన దృష్టికి తీసుకెళ్లాయి. ఈ ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి, అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వడ్డీ ప్రతిపాదనను వెంటనే పక్కనపెట్టి, బకాయిలను యథాతథంగా విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో సాంఘిక సంక్షేమ శాఖ వెంటనే రంగంలోకి దిగింది.

# తిరుపతి మహానగరం మార్పు అవసరం!

### - చివరి కౌన్సిల్ సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీష - పూర్తయిన ఐదేళ్ల పాలన



**తిరుపతి,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రాస్థలం,ఆధ్యాత్మికనగరంగానేగాక స్మార్ట్‌సిటీగా రూపుదిద్దుకుంటున్న తిరుపతి మహానగరం(గ్రేటర్‌తిరుపతి)గా మార్పు చెందాల్సిన అవసరముందని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ ఆర్.శిరీష ఉద్ఘాటించారు. గత ఐదుసంవత్సరాల కౌన్సిల్ పాలనలో తీసుకున్న నిర్ణయాలు, జరిగిన అభివృద్ధి తిరుపతి గ్రేటర్ నగరంగా మారడానికి అడుగులు పడుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. 2021-26మధ్యకాలంలో తిరుపతి నగరపాలకసంస్థగా రూపుదిద్దుకుందని, తొలి కార్పొరేషన్ ఎన్నికలతో మేయర్ ,కార్పొరేటర్లుగా పదవులు ఏర్పడ్డాయన్నారు. గత ఐదేళ్ళలో మాకౌన్సిల్‌లో తిరుపతి నగర రూపురేఖలు మార్చేందుకు శ్రీకారం చుట్టామని ప్రతిష్టాత్మకంగా తెలిపారు. ఎంతో విశిష్టత ఉన్న తిరుపతి నగరానికి తొలి మేయర్ కావడం తనకు లభించిన అరుదైన గౌరవమన్నారు.రాష్ట్రప్రభుత్వం నగరపాలకసంస్థలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ పదవీకాలం ముగిసింది. శుక్రవారం ఉదయం ఎస్వీయూ సెనేట్‌హాల్‌లో చివరి కౌన్సెల్ సమావేశం జరిగింది. ప్రారంభ ఉపన్యాసంలో తొలిమేయర్ ,చివరి మేయర్ డాక్టర్ ఆర్.శిరీష మాట్లాడుతూ తిరుపతి మున్సిపాల్టీ నుండి నగరపాలక సంస్థగా ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తయిందన్నారు. ప్రత్యేక కౌన్సిల్ సమా వేశంలో మేయర్ చివరి ప్రసంగం చేశారు. ఆధ్యాత్మిక కేంద్రం, శ్రీవేంకటేశ్వరస్వామిపాదాల చెంత నెలకొన్న తిరుపతి నగరానికి ప్రజాప్రతినిధులుగా పనిచేయడం మనందరి అదృష్టమన్నారు. దాదాపు ఐదు లక్షల మంది తిరుపతి నగర జనాభాలో ఇదీ అప్పటి పరిస్థితుల్లో మనకు లభించిన అరుదైన అవకాశమన్నారు. గత ఐదు సంవత్సరాల కౌన్సిల్ పాలనలో అనేక తీపి గుర్తులు, మరిచిపోలేని అనుభూతులు మన కళ్ళ ముందు మెదలుతున్నాయన్నారు. ఎన్ని పరిమితులు ఉన్నా మనల్ని ఎన్నుకున్న ప్రజల ముందు మేము మీ కార్పొరేటర్లం అని చెప్పగలిగే స్థాయిలో మన పనితీరు సాగిందన్నారు. రాజకీయాలకు కొత్త అయిన విశేష అనుభవం ఉన్న పెద్దలు ఉన్నారు.

## కొండపల్లి లో రూ. 47 కోట్లు విలువైన అల్ప్రాజోలం సీజ్

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి ఐడీఏలో నార్కోటిక్ ఇంటెలిజెన్స్ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఐడీఏలోని ఒక కంపెనీలో అధికారులు భారీగా అల్ప్రాజోలంని గుర్తించారు. సుమారు 200 కేజీల ఆల్ప్రాజోలంని నార్కోటిక్ ఇంటెలిజెన్స్ స్వాధీనం చేసుకుని కంపెనీని సీజ్ చేశారు. కొండపల్లి ఐడీఏలో కంపెనీలో లభ్యమైన అల్ప్రాజోలం విలువ దాదాపు రూ. 47 కోట్లు ఉంటుందని నార్కోటిక్ ఇంటెలిజెన్స్ అంచనా వేస్తున్నారు. సుమారు 200 కేజీలకు పైగా అల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్న అనంతరం కంపెనీని అధికారులు సీజ్ చేశారు. అంతేకాకుండా అదనంగా 800 కిలోల ముడి పదార్థాలు, 2,860 లీటర్ల రసాయనాలు స్వాధీనం చేసుకున్నారు.అదే విధంగా ఫ్యాక్టరీలో రియాక్టర్, డ్రైయర్, సెంట్రిఫ్యూజ్ వంటి ఇండస్ట్రియల్ మెషిన్లను సైతం గుర్తించారు. దీనికితోడు ఇద్దరిని అరెస్ట్ చేశారు.

మాస్టర్‌మైండ్‌గా అనుభవం ఉన్న కంపెనీగా అధికారులు దీన్ని గుర్తించారు. డ్రగ్ తయారీకి కెమికల్ ఫ్యాక్టరీని అద్దెకు తీసుకుని నడుపుతున్నట్లు విచారణలో వెల్లడైంది.

# పెద్ద దిక్కును కోల్పోయిన జర్జంగి

### దొర మరణంతో గ్రామంలో విషాదఛాయలు

**కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) మార్చి 13 ప్రభాతవార్త** శుక్రవారం హైదరాబాద్‌లో కన్నుమూసిన హెచ్ జె దొర. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డి.జి.పిగా పని చేశారు. అనంతరం కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా, సి.ఐ.ఎస్.ఎఫ్ మాజీ డీ.జీగా పని చేశారు. ఈయన 1943లో శ్రీకాకుళం జిల్లా జర్జంగి గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్య జర్జంగిలో, ఉన్నత విద్య ఆంధ్ర విశ్వవిద్యాలయం విశాఖపట్నంలో జరిగింది. అనంతరం అఖిల భారత సర్వీస్ అయిన ఐ.పీ.ఎస్‌కు ఎంపికయ్యారు. ఈయన వివిధ హోదాలలో ఆంధ్రప్రదేశ్ లో పనిచేసి డి.జి.పి స్థాయిని చేరుకుని ఉద్యోగ విరమణ పొందారు. ఈయన తండ్రి సత్యనారాయణ దొర 1952 సంవత్సరం నరసన్నపేట శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. ఆయన హయాంలోనే కోటబొమ్మాళికి ఉన్నత పాఠశాల తీసుకువచ్చారు. హెచ్.జే.దొర అత్తవారు నందిగామ మండలం, వెంకన్నపేట గ్రామం కాగా, ఈయనకు భార్య మీనాక్షి, కుమారుడు సత్యనారాయణ (సాఫ్ట్వేర్ ఇంజనీర్), కుమార్తె సాయి లీల (లండన్‌లో వైద్య వృత్తి) ఉన్నారు. ఈయన సోదరుడు హెచ్.ఎల్.ఎన్. దొర విశాఖపట్నంలో కమర్షియల్ టాక్స్ ఎడిషనల్ కమిషనర్‌గా పని చేశారు. దొర గ్రామంలో కొంత స్థలాన్ని కొనుగోలు చేసి గ్రామ ప్రజలకు ఉచితంగా శుభకార్యాలు చేసుకునేందుకు గాను కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టారు. అలాగే ఒక శివాలయం, ఒక బాబా ఆలయం నిర్మాణం చేపట్టారు. తన స్వగృహాన్ని ఉచితంగా వృత్తి విద్య కోర్సులు నిర్వహణకు జి.ఎం.ఆర్ సంస్థకు అప్పగించారు. గ్రామానికి ఉన్నత పాఠశాల తీసుకురావడంతో పాటు, ప్రతి ఏడాది ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకాలు, ఉపాధ్యాయులకు దుస్తులు పంపిణీ చేపడుతూ వస్తున్నారు. దొర అంత్యక్రియలు శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ బంజారాహిల్స్‌లో తన స్వగృహము నందు నిర్వహించనున్నట్లు వారి బంధు వర్గాలు తెలిపాయి. దొర మృతి వార్త విన్న జర్జంగి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ గ్రామం ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



1965 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన ఆయన, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిజిపిగా, సి.ఐ.ఎస్.ఎఫ్ డైరక్టర్ జనరల్‌గా, ఎపిఎస్ ఆర్టీసీ ఎం.డిగా, ఇంటలిజెన్స్ అధికారిగా, హైదరాబాద్ పోలీస్ కమీషనర్‌గా ఇలా పలు హోదాలలో పనిచేసి మెరుగైన పనితీరు కనబరిచారు. పదవి విరమణ అనంతరం 2006లో జీఎమ్మార్ సంస్థలో ఢిల్లీ ఎయిర్‌ఫోర్ట్ సెక్యురిటి అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్‌గా పని చేసిన అవిశ్రాంతంగా సేవలందించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తి అయిన హెచ్.జె.దొర నా తండ్రి ఎర్రన్నాయుడుతో అనుబంధంగా ఉండే వారు. వారి మరణం దేశానికే తీరని లోటు.

## కిష్కింధలోనే హనుమంతుని భవ్యమందిర నిర్మాణం

**- నకిలీ పీఠాధిపతులు, బాబాలను నమ్మకండి**

**-విధుశేఖరభారతి మహాస్వామి పై సంచలన వ్యాఖ్యలు చేసిన గోవిందానందసరస్వతిస్వామి**

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** అయోధ్యలో రామమందిరం నిర్మించినట్లే కర్నాటక కిష్కింధలో హనుమంతుని భవ్యమందిరం నిర్మాణం చేపడతామని సుకశంకర పీఠాధపతి గోవిందానందసరస్వతిస్వామి వ్యాఖ్యానించారు. ఇందుకు అక్కడి ప్రభుత్వం వందకోట్ల రూపాయలు కూడా కేటాయించిందని ఆయన వెల్లడించారు. హనుమంతుని మందిరం నిర్మించి దేశవ్యాప్తంగా ప్రచారయాత్ర మొదలుపెడతానన్నారు. ఇందుకు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి, బద్రినారాయణుడు ఆశీస్సులు కోరానన్నారు. దేశంలో నకిలీ పీఠాధిపతులు, నకిలీ బాబాలు, నకిలీ మఠాధిపతుల పేరుతో చలామణి అవుతున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎవరూ నమ్మవద్దని ఆయన కీలకంగా అన్నారు. శృంగేరి శారదాపీఠం పీఠాధిపతి విధుశేఖరభారతి నకిలీ పీఠాధిపతి అని ఆయన విమర్శనాస్త్రాలు సంధించారు. తిరుమలలో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమంగా మారాయి. జమ్మూకాశ్మీర్‌లో పిఒకె వద్ద శారదాఅమ్మవారి విగ్రహం ప్రతిష్టకూడా జరగనుందన్నారు. హంపి విజయనగరానికి తిరుపతికి అవినాభావ సంబంధం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ ధర్మాన్ని రక్షించే ప్రక్రియలో ఆయన శృంగేరి శారదాపీఠం పీఠాధిపతి విధుశేఖరభారతి స్వామిపై చేసిన విమర్శన వ్యాఖ్యలు స్వాముల్లో రగడకు కారణంగా మారాయి. శృంగేరి శారదాపీఠంకు విధుశేఖరభారతి స్వామి ఉత్తరాదికారికాదని గోవిందానందసరస్వతిస్వామి తిరుమల ఆలయం ముందు సంచలన వ్యాఖ్యలు చేయడం హిందుసంఘాల్లో కలకలంగా మారింది. తిరుమలకు రావడంతో ఈ వ్యాఖ్యలు చేశారు.

# తిరుమల సమాచారం

## 19న ఉగాది ఆస్థానం

### - 17న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం - విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 19వతేదీ గురువారం తెలుగు నూతన "పరాభవనామసంవత్సర" ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సందర్భంగా 19వ తేదీవిఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. 18వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. శ్రీనివాసుడు కొలువైన ఆనందనిలయంలో బంగారు వాకిలిలో 19వతేదీ గురువారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. అనంతరం పంచాంగ శ్రవణం జరుగుతుంది.ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది. 17వతేదీ మంగళవారం ఉదయం చేపడుతున్నారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలో సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. ఆరోజు అష్టదళపాదపద్మారాధన సేవ కూడా రద్దు చేశారు. 16వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## నెయ్యికల్తీపై ఆధారాలుంటే సిబిఐకి ఇవ్వండి

### - పిటిషనర్‌కు సుప్రీం ధర్మాసనం ఆదేశం



**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి గతంలో కల్తీనెయ్యి వాడారనే వివాదంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా పరిస్థితులు మారుతున్నాయని పిటిషనర్ తరపున న్యాయవాది సుప్రీంకోర్టు ధర్మాసనంకు తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు ఈ అంశంపై బహిరంగంగా వ్యాఖ్యలు చేయకుండా నిలువరించాలని కోరుతూ మానూరు శ్రీనివాస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు పెండింగ్ లో ఉన్నందున ,తాము జోక్యం చేసుకోలేమన్న సుప్రీంకోర్టు న్యాయస్థానం.లడ్డూ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ ను ధర్మాసనం కొట్టివేసింది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే సీబీఐకి తెలియజేయాలని సూచన లడ్డూల కల్తీనెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని పిటిషన్‌లో శ్రీనివాస్ పేర్కొన్నారు. దీనిపై తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడానికి మీరేమైనా నిపుణులా అని పిటిషనర్ తరపున న్యాయవాదిని ప్రశ్నించింది. కల్తీ నెయ్యి వ్యవహారంలో ఏదైనా ఆధారాలుంటే సిబిఐకి ఇవ్వాలని పిటిషనర్‌ను ఆదేశించింది. కల్తీనెయ్యి వ్యవహారంలో సిబిఐ విచారణ చేస్తుండటంతో ఏమైనా ఆధారాలు ఉంటే సిబిఐకి ఇవ్వాలని ఆదేశించింది. ఇంకా ఈ కేసులో ఏకసభ్యకమిటీ విశ్రాంత ఐఎఎస్ దినేశ్‌కుమార్ కూడా విచారణ చేపడుతున్నారు. ఆయన ఇప్పటికే కొనుగోళ్ళకమిటీ జిఎంనుండి పలు కీలక ఆధారాలు రాబట్టారనేది సమాచారం. మరీ రానున్న వారంలో ఎలాంటి పరిణామాలు జరగనున్నాయనేది కలకలం రేపనుంది.

## సంక్షేమం, అభివృద్ధితో తెలంగాణ ప్రజలు సుభిక్షం

### - తిరుమల ఆలయం తరహాలో వేములవాడ అభివృద్ధి - తెలంగాణ విప్ ఆదిశ్రీనివాస్



**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధితో, సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని తిరుమల శ్రీవారిని వేడుకున్నట్లు తెలంగాణ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణలో దక్షిణకాశిగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు నిరాటంకంగా కొనసాగాలని ఏడుకొండల స్వామిని ప్రార్థించానన్నారు. మరో వెయ్యిసంవత్సరాలు భక్తుల రద్దీకి సరిపడే సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. 150కోట్ల రూపాయలతో నాలుగు ఎకరాలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. తిరుమల ఆలయం తరహాలో వేములవాడను అభి వృద్ధి చేయాలని నిర్ణయించుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో పీఠాధిపతులు



**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం స్వామీజీలు, పీఠాధిపతులు దర్శించుకున్నారు. ఉదయం శృంగేరి శారదాపీఠం పీఠాధిపతి విధుశేఖరభారతి మహాస్వామి, గోవిందానంద సరస్వతి స్వామి శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. స్వామివారికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్‌రామకృష్ణ ఆలయమర్యాదలతో మహద్వారం వద్ద స్వాగతం పలికారు.పీఠాదిపతులు ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడి సర్వశ్రేయస్ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకుదాతలు తమ వంతుగా విరాళాలందిస్తున్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన పెరి రాధిక వేంకటేశ్వర సర్వ శ్రేయస్ ట్రస్ట్‌కు 10 లక్షల రూపాయలు విరాళ డిడిని టిటిడి ఇఒకు అందజేశారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి ఉన్నారు.


Bank of Baroda

## బ్యాంక్ ఆఫ్ బరోడా

### బంగారు నగలు వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాదారులు మా బ్యాంకు శాఖనందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, నోటీసులు పంపినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. కావున ఈ పత్రికా ప్రకటన ద్వారా దిగువ ఖాతాదారులకి తెలియజేయునది ఏమనగా **తేది.26.03.2026** లోగా బకాయి సొమ్ము, వడ్డీ & ఇతర ఖర్చులను కలిపి మొత్తంను బ్యాంకునకు చెల్లించవలసినదిగా కోరడమైనది లేని యెడల సదరు బంగారు నగలను మా బ్యాంకు శాఖ ఆవరణలో **తేది.30.03.2026 సోమవారం మధ్యాహ్నం 3 గం||లకు** బహిరంగ వేలము వేసి మీ పేరున ఉన్న బకాయిలు జమ కట్టుకొనబడును. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికా ముఖంగా చివరగా తెలియజేడమైనది. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| ఖాతాదారుల పేర్లు | ఖాతా నెంబరు | ఎన్‌పిఏ/ఓవర్ డ్యూ తేది | బకాయి మొత్తం (రూ.లలో) |
|---|---|---|---|
| మహారాణిపేట బ్రాంచ్, విశాఖపట్నం. ఫోన్: 9440218215/8639261542 | | | |
| తోటాడ వెంకట రమణి | 75550600011257 | 08-01-2026 | 63,315/- + వడ్డీ |

వేలం నియమ నిబంధనలు: 1) వేలంలో పాల్గొనువారు **తేది.30.03.2026**న మధ్యాహ్నం 1.00 గంటలలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.25,000/- ధరావత్తు సొమ్మును 'బ్యాంక్ ఆఫ్ బరోడా, పైన తెలిపిన బ్రాంచ్ పేరున క్యాష్ డిపాజిట్ చేయవలెను. (2) ఏ కారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (3) మరిన్ని వివరములకు సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించండి.

తేది : 13-03-2026 సం/- బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

14-3Pg6exHMNWJQE.qxd:14-3Pg6exHMNWJQE.qxd 1/1/02 6:19 AM Page 1



# మహిళల జోలికొస్తే ఖబడ్దార్!

● స్త్రీలపై నేరాలకు పాల్పడే వారిని అత్యంత కఠినంగా అణచివేస్తాం ● సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినా చర్యలు తీసుకుంటాం ● రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా పటిష్ట కార్యాచరణ చేపట్టాలి ● సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్‌ల నియంత్రణకు చర్యలు తీసుకోండి ● శాంతిభద్రతల సమీక్షలో అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం



విజయవాడ, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో మహిళలపై నేరాలు జరుగకుండా మరింత మెరుగైన రీతిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. క్రైమ్ ఎగినేన్స్ట్ విమెన్ విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసు యంత్రాంగానికి సూచించారు. స్త్రీలపై నేరాలకు పాల్పడే వారిని అత్యంత కఠినంగా అణచివేస్తామని పునరుద్ఘాటించారు. రౌడీషీటర్లను కట్టడి చేయడానికి డ్రోన్లతో నిఘా పెట్టే అంశాన్ని పరిశీలించాలన్నారు. గత పాలనలో గంజాయి, అక్రమ మద్యం లాంటివి విచ్చలవిడిగా ఉండేవని, వదంతులు సృష్టించటం, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననం లాంటివి గతంలో ఉన్నాయని గుర్తు చేశారు. నెల్లూరులో రౌడీ ముఠాలను గుర్తించారన్న ఆయన ఇలాంటి ముఠాలు మిగిలిన జిల్లాల్లో ఉన్నాయేమో నిఘా పెట్టాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి గ్యాంగులను కట్టడి చేయటంతో పాటు డీఅడిక్షన్ కేంద్రాల ద్వారా మార్పు తీసుకురావాలని హితవు పలికారు. నేరాలు జరిగినప్పుడు పోలీసులు కఠినంగా ఉంటే నిందితులకు భయం వస్తుందని తేల్చిచెప్పారు. గంజాయి, డ్రగ్స్ చాలా వరకు నియంత్రించటాన్ని ప్రశంసించిన సీఎం, నిర్మూలన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదని, నిబంధనల అమలులో కఠినంగా ఉండాలని సిఎం స్పష్టం చేశారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా పటిష్ట కార్యాచరణ చేపట్టాలని, ప్రతీ ప్రాణమూ విలువైనదే అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ప్రమాదాల నివారణకు పోలీసు, రవాణాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోని సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై సిఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ అంశాలను సిఎంఓ మీడియాకు విడుదల చేసింది. సైబర్ క్రైమ్, మనీ ఫ్రాడ్, డిజిటల్ అరెస్టులపై ప్రజలను అప్రమత్తం చేసేలా విశాఖ పోలీసులు రూపొందించిన ప్రచార వీడియోలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్రంలో నేరాల రేటు 6 శాతం మేర తగ్గి, శాంతిభద్రతలు నియంత్రణలో ఉన్నాయని సీఎం అన్నారు. ఆర్థిక నేరాలు, సైబర్ ఫ్రాడ్స్ పెరిగాయని, వీటిని కట్టడి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతలు సరిగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని స్పష్టం చేశారు. రోడ్ సేఫ్టీ చర్యలు పకడ్బంధీగా అమలు చేయాలని అన్నారు. అవసరమైన చోట ట్రామా సెంటర్లను ఏర్పాటు చేయాలని, 503 బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు సరి చేయాలనీ ఆదేశించారు. రాష్ట్రంలో పోలీస్ ఫోర్స్ రేషనలైజేషన్ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అవసరమైన చోట పోలీస్ సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. కొత్త జిల్లాలు, సున్నితమైన ప్రాంతాలు, సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉండే దేవాలయాల వద్ద అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. శ్రీకాకుళం లాంటి కొన్ని జిల్లాల్లో చేపడుతున్న ఉత్తమ విధానాలను ఇతర ప్రాంతాల్లోనూ అనుసరించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠినంగానే వ్యవహరించాలని ఎవరైనా సరే ఉపేక్షించవద్దని తేల్చిచెప్పారు. బ్రీత్ అనలైజర్లు, స్పీడ్ గన్స్ కొనుగోలుకు 44 కోట్లు విడుదల చేస్తామన్నారు. జాతీయ సగటుతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల విషయంలో ఏపీ మరింత మెరుగు పడాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లాంటి అంశాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. అనకాపల్లి, పశ్చిమ గోదావరి, విశాఖ, తదితర జిల్లాల్లోని బ్లాక్ స్పాట్లపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల ఎస్పీలు, కలెక్టర్లు ప్రతీ బ్లాక్ స్పాట్లను తనిఖీ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహిళలపై జరుగుతున్న నేరాల్లో నిందితులకు భయం ఉండేలా కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళపై నేరాల్లో జీరో టాలరెన్సు ఉంటేనే మార్పు సాధ్యమని అన్నారు. మదనపల్లి తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఎస్పీలు కఠినంగా ఉండాలన్నారు.

# సమాజాభివృద్ధిలో పట్టభద్రులు కీలక పాత్ర

● యోగి వేమన వర్సిటి స్నాతకోత్సవంలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ● 176 మంది ప్రతిభా వంతులకు బంగారు పతకాలు ● 70 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్లు ప్రదానం ● ఏరో స్పేస్ శాస్త్రవేత్త, సలహాదారు డా.కోటా హరినారాయణ, సైంటిస్ట్ డా. శేఖర్ సి.మండేలకు గౌరవ డాక్టరేట్‌లు




కడప, మార్చి 13 ప్రభాతవార్త: పట్టభద్రులు సమాజాభివృద్ధి, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శుక్రవారం యోగి వేమన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఛాన్సలర్, గవర్నర్ నజీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఏరో స్పేస్ ప్రముఖ శాస్త్రవేత్త డా. కోట హరినారాయణ, హానరిస్ కాజా గౌరవ డాక్టరేట్ స్వీకరించిన డా.శేఖర్ సి. మాండే హాజరు కాగా యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. బెల్లం కొండ రాజశేఖర్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ పద్మ, ప్రొఫెసర్ మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు. ఏరో స్పేస్ శాస్త్రవేత్త, సలహాదారు డా.కోటా హరి నారాయణ, సైంటిస్ట్ డా. శేఖర్ సి.మండేలకు యోగివేమన విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌లను గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. అనంతరం వివిధ సబ్జెక్టుల్లో ప్రతిభ చూపిన 176 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. 70మంది విద్యార్థులకు డాక్టరేట్‌ల ప్రదానం చేశారు. 2021, 2022, 2023, 2024 సంవత్సరాల్లో గ్రాడ్యుయేట్స్, పిజి గ్రాడ్యుయేట్స్ పూర్తి చేసుకున్న 1,194 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం చేశారు. మరో 11,664 మంది డిగ్రీ విద్యార్థులు కాన్వకేషన్ ద్వారా వారి డిగ్రీలకు అర్హత పొందారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ కడప జిల్లా గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతమని తెలిపారు. ప్రముఖ తత్వవేత్తలు, కవులు, మేధావులు, స్వాతంత్ర్య సమరయోధుల పుట్టినిల్లు అయిన ఈ జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత కవి, తత్వవేత్త, సామాజిక సంస్కర్త యోగి వేమన పేరుతో స్థాపించబడిన యోగివేమన విశ్వవిద్యాలయం విద్యా అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలిపారు. భవిష్యత్తు కోసం అవసరమైన నైపుణ్యాలు, ఆధునిక సాంకేతికతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధస్సు అభివృద్ధి జీవితంలోని అనేక రంగాల్లో మార్పులకు దారి తీస్తుందని, అయితే మానవ విలువలు మరియు అనుభూతి కూడా సమానంగా ముఖ్యమని చెప్పారు. పట్టభద్రులు తమ జీవితంలో ఎంచుకున్న రంగాల్లో నిబద్ధతతో, కష్టపడి పనిచేస్తూ విజయాలను సాధించాలని ఆకాంక్షి ంచారు.

ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్సిటీ వివిధ శాఖల ప్రొఫెసర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సమాజంలో ప్రతి ధనవంతుడు జకాత్ చెల్లిస్తే పేదరికమే ఉండదు

### హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్



శ్రీకాళహస్తి, మార్చి 13 ప్రభాత వార్త: ముస్లిం సమాజంలో ప్రతి ధనవంతుడు దివ్యఖుర్‌ఆన్‌లో పేర్కొన్నట్లు ఖచ్చితంగా 'జకాత్' చెల్లిస్తే పేదరికమే ఉండదని హాఫీజే ఖుర్ ఆన్ మౌలాన రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం రంజాన్ సందర్భంగా జామియా మస్జిద్‌లో ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ రంజాన్ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అన్నారు. వరాల జల్లుకు మనం తెలిసి తెలియక చేసిన పాపాలకు నిష్కృతి అల్లాహ్‌ను శరణు కోరి మోకరిల్లి కన్నీరు మున్నీరుగా ప్రార్థిస్తే అల్లాహ్ ఆదరిస్తారని మనకు వరాలు ప్రసాదిస్తారని వివరించారు. మనం ఇక్కడ వచ్చింది శాశ్వతంగా ఉండటానికి కాదు. ఈ జీవితం మనకు తాత్కాలిక మజిలి అని గుర్తించాలన్నారు. మనం చేసిన ఆరాధనలు, మంచి పనులు, పరోపకారం, బంధుమిత్రులు శ్రేయస్సు మనల్ని స్వర్గస్తుల్ని చేస్తుందనే విషయాన్ని జీవిత రహస్యాన్ని తెలుసుకొని మసలుకోవాలని రేహాన్ సూచించారు.

## ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు సర్వసన్నద్ధం

### 16 నుండి భక్తులకు అన్నప్రసాదం వితరణ: టిటిడి జెఇఓ వీరబ్రహ్మం



రాజంపేట, మార్చి 13 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంచినాలతో నిర్వహించే ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని టిటిడి జెఇఓ వి.వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జెఇఓ మాట్లాడుతూ ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్చి 16 నుండి నిత్య అన్నప్రసాదం వితరణ ప్రారంభించనున్నట్లు తెలిపారు. టిటిడిలోని అన్ని విభాగాలు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నిత్య అన్నప్రసాద భవనాన్ని మార్చి 16న ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన ఆలయ నాలుగు మాడ వీధులు, నిత్య అన్నప్రసాద భవనం, శ్రీ సీతారాముల కల్యాణ వేదికలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం టిటిడి జిల్లా అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ టి.వి.సత్య నారాయణ, ఎస్ఇ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇఓలు శివప్రసాద్, సెల్వం, డిఇ (ఎలక్ట్రికల్) తదితర అధికారులు పాల్గొన్నారు.

## సీడ్ యాక్సెస్ రోడ్డును మంగళగిరి రహదారికి అనుసంధానించే పనుల్లో భూసమస్య

### స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి నారాయణ

విజయవాడ, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి: ఉండవల్లి వద్ద బకింగ్ హామ్ కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. సీడ్ యాక్సెస్ రోడ్డును మంగళగిరి రహదారికి అనుసంధానించే పనుల్లో మరో 4.5 ఎకరాలు భూ సమస్య ఉంది. భూసేకరణ చేసేందుకు అవకాశం ఉన్నా. మరో నెల రోజులు సమయం ఇస్తున్నాం. ఏప్రిల్ 9 నాటికి భూసమీకరణకు రైతులు ముందుకు రాకుంటే. భూసేకరణ చేపడతాం. భూ సమీకరణకు రైతులు సహకరించాలి. బకింగ్ హాం కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ నెలాఖరులోగా పనులు పూర్తిగా చేస్తామని కాంట్రాక్టు సంస్థలు చెబుతున్నాయి. బకింగ్ హాం కెనాల్ కంటే ముందు మరో 2 స్టీల్ బ్రిడ్జిలు గుంటూరు ఛానల్, కొండవీటి వాగులపైరానున్నాయి. ఇవి కూడా పూర్తయితే సీడ్ యాక్సెస్ రహదారి పూర్తయినట్లే అని మంత్రి తెలిపారు.

## అప్పుల మంత్రి పయ్యావుల కేశవ్: పేర్నినాని

విజయవాడ, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ఫైనాన్స్ మినిష్టర్ పయ్యావుల కేశవ్‌ను అప్పుల మంత్రిగా మారిపోయారని మాజీ మంత్రి వైసిపి నేత పేర్ని నాని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అప్పుల విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతోందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పక్కా ఆధారాలతో నిజాలు మాట్లాడారని, వాటిని అబద్ధమని నిరూపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని సవాల్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వం రూ.3.27 లక్షల కోట్ల అప్పు చేసినట్లు జీవోలు ఉన్నాయని, కానీ అప్పులు కేవలం లక్ష కోట్లేనని తప్పుడు లెక్కలు చెబుతున్నారని మండిపడ్డారు. ఈ లెక్కలపై వారం రోజుల్లోగా స్పష్టత ఇవ్వాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలపై అకృత్యాలు పెరుగుతున్నాయని, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మహిళను వేధిస్తే చర్యలు తీసుకోకపోగా, తిరిగి ఆమెపైనే కేసులు పెట్టడం దుర్మార్గమని విమర్శించారు. మహిళలను వేధిస్తే అదే వారికి చివరి రోజు అన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు.

## పిజి విద్యార్థినులకు ఉపాధి శిక్షణకు శిక్షకులకు టెండర్లు

తిరుపతి, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలి మహిళ విశ్వవిద్యాలయం తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో పిజి చదువుతున్న విద్యార్థినులకు ఉపాధి నైపుణ్యాల కోసం శిక్షణ నివ్వడానికి టెండర్లు ఆహ్వానిస్తున్నారు. అవసరమైన శిక్షణనివ్వడానికి ఎపి ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లకు ఆహ్వానం కోరారు. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ "డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.ఎస్‌పిఎంవివి.ఎసి.ఇన్" సందర్శించాలని ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆచార్య బి. కిషోరి తెలిపారు.

## పిజి వైద్యురాలు ఆత్మహత్యాయత్నం

- ఎమర్జెన్సీ వార్డులో కోలుకుంటున్న తేజస్విని
- ప్రేమ విఫలం కావడమే ఆత్మహత్యకు కారణం
- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి

నెల్లూరు, మార్చి 13 ప్రభాతవార్త: నెల్లూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ గైనకాలజీ విభాగంలో పీజీ రెండవ సంవత్సరం చదువుతున్న డాక్టర్ తేజస్విని శుక్రవారం ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. దీంతో వైద్యురాలు అపస్మారక స్థితిలోకి వెళ్ళగా, వెంటనే వైద్య సిబ్బంది ఎమర్జెన్సీ వార్డుకు తరలించి చికిత్స ప్రారంభించడంతో కోలుకుంటోంది. ఈ సంఘటన ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకెళ్లితే గుంటూరుకు చెందిన డాక్టర్ తేజస్విని (24) ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ గైనకాలజీ విభాగంలో, పీజీ రెండవ సంవత్సరం చదువుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఉన్నట్టుండి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆసుపత్రిలోనే ఆమె కూలిపోయింది. దీంతో అక్కడే ఉన్న వైద్య సిబ్బంది ఆమెను ఎమర్జెన్సీ వార్డుకు తరలించి వైద్య చికిత్సలు అందించడంతో కోలుకుంటుంది. గురువారం తేజస్విని మూడీగా ఉండడంతో ఆమెను సైక్రియాటిక్ విభాగానికి పంపించి చికిత్సలు అందించారు. తేజస్విని పరిస్థితి చూసి ఊరికి వెళ్లాలని వైద్యులు సలహా ఇచ్చారు. అయితే సదరు డాక్టర్ ఊరికి పోకపోగా ఆత్మహత్యా యత్నానికి పాల్పడడం చర్చనీయాంశంగా మారింది.

**సూసైడ్ నోటు రాసి ఆత్మహత్యాయత్నం:** శుక్రవారం ఆత్మహత్య చేసుకునే తరుణంలో డాక్టర్ తేజస్విని సూసైడ్ నోటు రాసింది. నా చావుకు ఎవరూ కారణం కాదని అందులో పేర్కొంది. నా మానసిక పరిస్థితి బాగాలేదని బతకలేక వెళ్ళిపోతున్నానని రాసింది. తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పున్నట్టు పేర్కొంది. అలాగే గైనకాలజీ హెచ్‌ఓడి డాక్టర్ గీతా లక్ష్మితో పాటు, పృథ్వికి సారీ చెబుతున్నట్టు రాసింది. ఈ సందర్భంగా ఎసి సుబ్బారెడ్డి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ డాక్టర్ తేజస్విని, పృథ్వి అనే అతన్ని ప్రేమించినట్టు తెలుస్తుందన్నారు. ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తుండడంతో, ఇక తాను ప్రేమించిన పృథ్వి దక్కడన్న ఉద్దేశంతో ఈ ఆత్మహత్యకు పాల్పడినట్టు ఉందని తెలియజేశారు. ఈ ఆత్మహత్యాయత్నానికి సంబంధించి తల్లిదండ్రులకు కూడా సమాచారం ఇచ్చినట్టు చెప్పారు. ఇదిలా ఉంటే డాక్టర్ తేజస్విని ప్రేమించిన పృథ్వి లాయర్ చదువు పూర్తి చేసినట్టు తెలిసింది. పృథ్వీ కూడా జిజిహెచ్‌లో బాధితురాలు తేజస్వినిని కలిసి ఓదార్చినట్టు తెలిసింది.



# బిసి కులాలన్నింటికి అసెంబ్లీలో ప్రాతినిధ్యం లక్ష్యం

● రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ● తెలుగు సాహిత్యంలో మొల్లమాంబ రచనలకు ప్రత్యేకమైన స్థానం ● శాలివాహనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న: మంత్రి కొల్లు రవీంద్ర


మొల్లమాంబకు నివాళి అర్పిస్తున్న మంత్రులు

విజయవాడ, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి: బిసిలలో అన్ని కులాలకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని రాష్ట్ర బిసి, ఇడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవంలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో పాటు, మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో మొల్లమాంబ రచనలకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఆమె తెలుగు కవయిత్రి కావడం తెలుగు జాతి అదృష్టమన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ రచయిత్రి మొల్లమాంబ అని అన్నారు. సంస్కృతంలోని వాల్మీకి రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలోకి తొలిసారి రచించిన ఘనత కవయిత్రి మొల్లమాంబదేనని అన్నారు. మొల్ల తన రచనలలో నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చారన్నారు. నేటి తరం మహిళాలకు, కవయిత్రిలకు మొల్ల ఆదర్శనీయమన్నారు. మొల్ల రచనలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మందరిపై ఉందన్నారు.

**బిసిలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం:** బిసిలకు సిఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. శాలివాహన ఫెడరేషన్ ఏర్పాటు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆదరణ- 1, ఆదరణ- 2 పథకాలను అమలు చేసి, కుమ్మరులకు పనిముట్లను సిఎం చంద్రబాబు అందజేశారన్నారు. త్వరలో రూ.1000 కోట్లతో ఆదరణ 3.0లో విద్యుత్‌తో నడిచే ఆధునిక పనిముట్లు అందజేయనున్నామన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో బిసిలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. త్వరలో డిఎస్సీ నోటిఫికేషన్ రాబోతోందని, బిసి అభ్యర్థులకు మరోసారి ఉచితంగా బిసి స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్ర కుమ్మరి/శాలివాహన అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పేరేపి ఈశ్వర్ తెలిపిన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

**మొల్ల స్ఫూర్తి ప్రధాత:** వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి రచించిన మొల్లమాంబ అందరికీ స్ఫూర్తి అని మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. ఆయా కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సిఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆలోచని అని అన్నారు. కేవలం కార్పొరేషన్లకు పాలక మండళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి నిధులు సైతం కేటాయిస్తున్నారన్నారు. నూతన బడ్జెట్‌లో బిసిల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం రూ.50 వేల కోట్లు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను బిసి సామాజిక వర్గీయులు వినియోగించుకుని, అభివృద్ధి పథంలో పయనించాలని మంత్రి ఆకాంక్షించారు. ముందుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలో ఉన్న మొల్ల విగ్రహానికి మంత్రులు సవిత, కొల్లు రవీంద్ర పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి/శాలివాహన అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పేరేపి ఈశ్వర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గద్దె అనురాధ, పాలకమండలి డైరెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, కుమ్మరి/శాలివాహన సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

## పలాస కేంద్రీయ విద్యాలయలో తరగతులు షురూ!

● కేంద్ర విద్యాశాఖ అధికారిక ఉత్తర్వులు ● ఫలించిన రామ్మోహన్ నాయుడు కృషి



శ్రీకాకుళం, మార్చి 3 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా, పలాసలో కేంద్రీయ విద్యాలయ తరగతులు 2026-27 విద్యా సంవత్సరం నుండి ప్రారంభం అవుతున్నట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇందుకు సంబంధించి కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రీయ విద్యాలయ సంగతాన్ నుండి శుక్రవారం అధికారిక ఉత్తర్వులు వెలువడినట్లు తెలిపారు. ఆ ఉత్తర్వుల ప్రకారం కేంద్రీయ విద్యాలయ పాఠశాలను పలాసలో ఏర్పాటుకు గత సంవత్సరం అక్టోబర్ మూడవ తేదిన అనుమతులు ఇచ్చినట్టు తెలిపారు. తరువాత పాఠశాల ఏర్పాటుకు అవసరమైన భూములు, ఇతర భవనాలు, వసతుల కోసం పలు కమిటీలు క్షేత్ర స్థాయి పరిశీలనలు చేసినట్టు పేర్కొన్నారు. భూముల బదలాయింపు, తాత్కాలిక తరగతుల నిర్వహణ కోసం వసతుల పరిశీలన పూర్తిగా జరిగిన నేపథ్యంలో రాబోయే విద్యా సంవత్సరం 2026-27 తరగతుల నిర్వహణ ప్రారంభిస్తున్నట్టు ఉత్తర్వులలో స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ఒకటి నుండి అయిదవ తరగతి వరకు ప్రతీ తరగతికి ఒక సెక్షన్ చొప్పున ప్రవేశాలు తీసుకుంటున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కాగా ఇదివరకే స్థానిక అధికారులతో కలసి ఈ ఏడాది ఫిబ్రవరి 17న పలాస రైల్వే కాలనీలోని ఆర్.పి.ఎఫ్ బారక్స్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిశీలన చేసి అవసరమైన సూచనలు చేశారు. రైల్వే అధికారులతో మాట్లాడి వారి నుండి కేంద్రీయ విద్యాలయకు గదుల బదిలీకి శాఖాపరమైన ప్రక్రియ వేగవంతం చెయ్యాలని స్పష్టం చేశారు. అనంతరం నెమలికొండ ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయ ప్రతిపాదిత స్థలాన్ని సైతం క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. తాజాగా తరగతుల నిర్వహణకు ఉత్తర్వులు విడుదలైన నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా పలాస పరిసర ప్రాంతాల వారితో పాటు జిల్లాలోని సాయుధ దళాల సిబ్బందికి, కేంద్ర సంస్థల ఉద్యోగులకు పలాసలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశాలు లభిస్తాయని అన్నారు.

కాగా రామ్మోహన్ నాయుడు చొరవతో ఇప్పటికే ఒక కేంద్రీయ విద్యాలయ ఉన్న శ్రీకాకుళం జిల్లాలో స్థానికులకు సేవలధించేందుకు వీలుగా పలాసలో మరొకటి ఏర్పాటు కాబోతుండటం ఈ విద్యా సంవత్సరం నుండి తరగతులు సైతం ప్రారంభం కాబోతుండటం పట్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నమ్మకంతో చేరి... చోరి... నిందితుడు అరెస్ట్



నెల్లూరు క్రైమ్, మార్చి 13, ప్రభాతవార్త: ఎంతో నమ్మకంగా ఉంటూ యజమాని కుటుంబం దగ్గర మంచి పేరు తెచ్చుకుంటు న్నట్లు నటించి చివరకు ఆ ఇంట్లోనే చోరికీ పాల్పడ్డాడు ఒక ప్రబుద్ధుడు. ఈ సంఘటనలో నిందితుడిని వేదయపాలెం పోలీ సులు శుక్రవారం మాధవ రోజు తీసుకొని చోరీ సొత్తు స్వాగతం చేసుకున్నారు. వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు కేసు పూర్వాపరాలను వెల్లడించారు. కొండాయపాలెం ప్రాంతంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారి శ్రీధర్‌రెడ్డి నివాసం ఉంటున్నారు. ఆయన వద్ద సత్యసాయి జిల్లా పెనుగొండ మండలం రేగిమేకల పల్లికి చెందిన కొండూరు శ్రీనివాసులరెడ్డి సహాయకునిగా పనిచేస్తున్నారు. ఈ నెల 5వ తేది సాయంత్రం శ్రీధర్‌రెడ్డి వ్యాపారానికి సంబంధించిన రూ.16.50 లక్షల నగదును ఇంటికి తీసుకువచ్చి శ్రీనివాసులు రెడ్డికి ఇచ్చి బీరువాలో భద్రపరచమని చెప్పారు. 6వ తేది శ్రీధర్ రెడ్డి నిద్రలేచి చూడగా సహాయకుడుతో పాటు బీరువాలో ఉంచిన రూ.16.50 లక్షల నగదు, 55 గ్రాముల బంగారు గొలుసు కనిపించలేదు. దీంతో చోరి ఘటనపై బాధితుడు వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు సాంకేతికత ఆధారంగా శుక్రవారం భగత్‌సింగ్ కాలనీ వద్ద శ్రీనివాసులరెడ్డిని అరెస్ట్‌చేశారు. నిందితుని వద్ద నుంచి రూ.15.70 లక్షల నగదు, 55 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.

## అన్ని ప్రమాణాల్లో వేదాలే సర్వ శ్రేష్టం

### శృంగేరీ శారదా పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతి స్వామి



తిరుమల, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి: వైదిక విద్య చాలా ఉత్కృష్టమైన విద్య అని, అన్ని ప్రమాణాల్లో వేదాలే సర్వ శ్రేష్టమైనవని శృంగేరీ శారదా పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతి స్వామి తెలిపారు. ఎన్నో జన్మల్లో పుణ్యం చేసుకుంటేగానీ వైదిక విద్యను అభ్యసించే అవకాశం కలగదని తెలియజేశారు. తిరుమల ధర్మగిరిలోని వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠంలో ఆరు రోజుల పాటు నిర్వహించిన 29వ వేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సు చివరగా శుక్రవారం సమాపనోత్సవానికి (విజయోత్సవానికి) విశిష్ట అతిథిగా ఆయన విచ్చేశారు. ఇక్కడ వేద విద్యార్థుల నుద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ధర్మమే సమస్త ప్రపంచానికి ఆధారమని, వైదికమార్గం ద్వారానే ప్రపంచ శ్రేయస్సు లభిస్తుందని చెప్పారు.

తిరుమల క్షేత్రంలో ఉన్న వేద విజ్ఞాన పీఠం ప్రాచీన కాలం నుండి వేద, శాస్త్ర, ఆగమ విద్యలకు సంజీవనిగా నిలుస్తోందన్నారు. అనంతరం ఆయన పరీక్షల్లో ఉత్తీర్ణులైన 313 మంది విద్యార్థులను సన్మానించి విజయ పత్రికలను ప్రదానం చేశారు. వేద, శాస్త్ర, ఆగమాల్లోని 37 విభాగాల్లో దేశవ్యాప్తంగా 412 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 313 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 202 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవ్వగా, 111 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని, పండితులు పాల్గొన్నారు.

## నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

### గిరిజన పల్లెలో పవన్ కల్యాణ్ వేడుకలు

విజయవాడ, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులు వేడుకలను సిద్ధమయ్యారు. అయితే, ఈ ఏడాది పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిపుత్రుల మధ్య జరుపుకోవాలని పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్ణయించారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గ్రామంలో పవన్ కల్యాణ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొంటారు. గిరిజనుల కష్టసుఖాలను తెలుసుకుంటూనే, వారి మధ్య పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించ నున్నారు. తొలుత ఒనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను పవన్ కల్యాణ్ ఆవిష్కరిస్తారు. అనంతరం పిఎం జన్ మన్ పథకం కింద నిర్మించిన రోడ్లను ఆయన స్వయంగా పరిశీలిస్తారు. ఒనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు నిర్మించిన 2.4 కి.మీ రహదారిని కాలినడకన ప్రయాణిస్తూ పనుల నాణ్యతను తనిఖీ చేస్తారు. తర్వాత నందిగరువు గ్రామ ప్రజలతో పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా భేటీ అవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు మాటా-మంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పర్యటన చివరలో గిరిజనులతో కలిసి పవన్ కల్యాణ్ మధ్యాహ్న భోజనం చేస్తారు. అధ్యక్షుడి పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో జనసైనికులు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయిలు

## అవంతి "అవెన్సిస్ 2కె26" యువజనోత్సవాలలో ఉప్పొంగిన ఉత్సాహం



తరువాత చదువుకున్న విద్యాసంస్థను ప్రేమించాలి అలాగే మమ్మల్ని మీరు ప్రేమించాలని హితవు పలికారు. ప్రస్తుత ప్రపంచంలో సాంకేతికత పరిజ్ఞానం అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు అడుగులు వేస్తుందని, మీరు కూడా ఆ రంగాలలో నైపుణ్యాన్ని సాధించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమములో మిస్టర్ జి. మురళీకృష్ణ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ మాట్లాడుతూ మన భారతదేశం వికసిత్ భారత్ కార్యక్రమము అలాగే రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు ద్వారా అభివృద్ధి చేపడుతుందని, ప్రస్తుత సమాజంలో మారుతున్న పరిస్థితులు బట్టి మీ ఆలోచనలు ఉండాలని, సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఇన్నోవేటివ్ స్కిల్స్ కలిగి ఉజ్వల భవిష్యత్తును కలిగి ఉండాలని చెప్పారు. ప్రొఫెసర్ డా. జి. జయసుమ, రిజిస్ట్రార్ జె.ఎన్.టి.యు. గురజాడ, విజయనగరం వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా మన ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ముందుకెళ్తుందని. ప్రస్తుత సాంకేతికత అభివృద్ధి అంతా డ్రోన్ టెక్నాలజీ, మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, పైతాన్, డేటా ఎనలిటిక్స్, ఫుల్ స్టాక్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు వలన చాలా ఉద్యోగ అవకాశాలు వున్నాయి. కళాశాలలో ఇటువంటి యూత్ ఫెస్ట్ లు వలన క్రీడల్లోనూ, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొని మీరు శారీరక ఆరోగ్యముతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పొందుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. మిస్టర్ శ్రీధర్ కోసరాజు, ఎమ్.డి., నిమల్ సాఫ్ట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మన రాష్ట్రానికి గూగుల్, డేటా సెంటర్లు చాలా వస్తున్నాయి. డా. పి.పి. లాల్ కృష్ణ, ఎమ్.డి. సీ.ఈ.ఓ., విశాఖ ఫార్మసిటీ లిమిటెడ్ మాట్లాడుతూ ప్రస్తుతము ఫార్మసీ రంగంలో చాలా అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి, ప్రస్తుత సమాజములో మనషి ఆరోగ్యముగా, సంతోషముగా జీవిస్తున్నారు అంటే ఫార్మాసిస్టు యొక్క గొప్పతనం ఎంతో వుంది. ఉషా నగిశెట్టి, ఇండియన్ బాక్సర్ మేజర్ ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత మాట్లాడుతూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అనేవి సమాజంలో చాలా ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, టాటా ఎక్స్పో మోటార్ బైక్స్ కార్స్ రేసింగ్ యువతను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సినీ నేపథ్య గాయకులైన శ్రీమతి గీతామాధురి యువతను హుషారైన పాటలతో ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక జనరల్ సెక్రెటరీ, ఐ. శ్రావణ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్, అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్, డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. పూర్ణ నాగశ్రీ, డైరెక్టర్ ఎడ్మిన్ ఎస్. విశ్వ ప్రసాద్, డిగ్రీ ప్రిన్సిపాల్ పిన్నింటి రామకృష్ణ, డిప్లొమో ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి జగదీశ్వర్రావు ప్రోగ్రామ్ కన్వీనర్స్ డా. షరీఫ్, డా. రాము, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్, భోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి హయంలో అభివృద్ధికి పెద్దపీట

ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మాడుగుల నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి సూచనలతో నియోజకవర్గం పరిధిలో వియంఆర్డిఎ తరుపున సుమారు రూ 1.76 కోట్ల ను కేటాయించామని, అలానే ఇతర ప్రాంతాల అభివృద్ధి కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేవరాపల్లి లో సుమారు రూ.76 లక్షలతో 2 ఎకరాల విస్తీర్ణంలో అందరికి ప్రయోజనకరంగా ఉండేలా పార్క్ ను అభివృద్ధి చేశామన్నారు. పిల్లల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అందుకే ఇక్కడ జాగింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. అలానే రీ.కోటపాడు లో సామాజిక అవసరాల నిమిత్తం సుమారు కోటి రూపాయల వ్యయంతో కళ్యాణ మండలం అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గ్రామీణ నియోజకవర్గమైన మాడుగులకు వియంఆర్డిఎ నుంచి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం మంచి శుభపరిణామమని పేర్కొన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ ధన సంపద తో పాటు విజ్ఞాన సంపద కూడా అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణీకరణ దిశగా వియంఆర్డిఎ ద్వారా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్ శిరీష, కార్యనిర్వాహక ఇంజనీర్ రాంబాబు, పలువురు స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వియంఆర్డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ కలిసి దేవరపల్లి లో రూ.76 లక్షలతో నిర్మించిన పార్క్, పార్క్ ఆవరణలో నిర్మించిన సామాజిక భవనాలను ప్రారంభించారు. అలానే కోటపాడులో రూ. 1 కోటి రూపాయల తో నిర్మించనున్న కళ్యాణ మండపం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.

## ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌ను ఘనంగా సత్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి..

ప్రారంభించిన తర్వాత అప్పటి కాంట్రాక్టర్ కాలవను ఆక్రమించిన నిర్మాణాలు తీయించినప్పుడు అధికారులు సహకరించలేదని దానివల్ల కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయాడని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని ఏది ఏమైనా యానాద్రి కాలువ ఆక్రములను తొలగించి కాలువ ఆధునీకరణ పనులు కచ్చితంగా చేసి చూపెడతానని అన్నారు. అనంతరం మున్సిపాలిటీలో మంత్రి నారాయణ



హామీ మేరకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామాకుమారి కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు అందరూ కలిసి ఫోటో కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించి ఈ సమావేశంలో పలు తీర్మానాలను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు గుప్త, బెజవాడ నాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, ఏఈ నానాజీ, గణపతి వెంకట సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 15 కోట్లతో అనూహ్య ప్రగతి

తమ లక్ష్యానికి మించి జరగడం పూర్తి సంతృప్తిని కలిగించిందని 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత పేర్కొన్నారు. కార్పొరేటర్ సునీత జానకిరామరాజు దంపతులను పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సత్కరించారు. నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ కొణతాల మురళి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ జి రామ్మూర్తి, 83వ వార్డు కార్పొరేటర్ జాజుల రమేష్, 80 వ వార్డు వైసిపి ఇంచార్జ్ కే ఎం నాయుడు, డాక్టర్ విష్ణుమూర్తి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు ప్రసంగించారు.

## నర్సీపట్నంలో అట్టహాసంగా నూకాలమ్మ గరగల తొలిజాగారం

మార్గమధ్యలో మహిళలు గరగలపై పసుపు నీళ్లు పోస్తూ, ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ శ్రీ నూకాలమ్మ తల్లి తమ ఇంటి ఇలవేల్పు అని, తమ కుటుంబం ప్రతి ఏటా ఈ పండుగను ఎంతో భక్తితో, అంగరంగ వైభవంగా నిర్వహిస్తోందని తెలిపారు. రెండవ జాగారం 14వ తేదీ, పెద్ద జాగారం 17వ తేదీ, 18వ తేదీన నూకాలమ్మ పండగ అంగరంగ వైభవంగా జరగనున్నట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## మీసేవలో రేషన్ సేవలు పునరుద్ధరణ!

గాజువాక,మార్చి 13,ప్రభాతవార్త



మీసేవ నిర్వాహకులకు ఇచ్చిన హామీని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. గత ప్రభుత్వం నిలిపివేసిన రేషన్ కార్డు సేవలను (కొత్త కార్డులు, మార్పులు, చేర్పులు) తిరిగి మీసేవ కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకొచ్చారు. యువగళం పాదయాత్రలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో మీసేవ ప్రతినిధులు లోకేశ్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించగా, అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అన్నట్లుగానే తాజాగా ఈ సేవలను పునరుద్ధరించడంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర మీసేవ జనరల్ సెక్రెటరీ చదరం తులసిరామ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## 69వ వార్డ్ లో అభివృద్ధి పనులకు భూమి పూజ

గాజువాక, మార్చి 13, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డ్ పరిధి ఎస్సీ కాలనీ, రజక వీధిలో చేపట్టనున్న నూతన పనులకు వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ 15 లక్షల జీవీఎంసీ నిధులతో ఎ స్సీ కాలనీ,రజక వీధిలలో సీసీ రోడ్లు,కాలువలను నిర్మిస్తున్నామని తెలిపారు.వార్డులోని ప్రతిగల్లీని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సేవా సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ట్రావెల్స్ బస్సు అడ్డగించి బెదిరింపు

- డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరింపు - అద్దాలు ధ్వంసం చేసిన ఇద్దరు అరెస్ట్

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



విశాఖ నగరంలో ట్రావెల్స్ బస్సును అడ్డగించి డ్రైవర్‌ను బెదిరించి నగదు తీసుకుని, అనంతరం బస్సు అద్దాలు ధ్వంసం చేసిన ఇద్దరిని శుక్రవారం టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు, కంచరపాలెంకు చెందిన వెన్నెల శ్రీనివాస్ ఈ నెల 12న తెల్లవారుజామున ట్రావెల్స్ బస్సును నడుపుకుంటూ గుంటల ప్రాంతం వైపు వెళ్తుండగా, ఇద్దరు యువకులు బస్సును అడ్డగించారు. డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించి మొదట రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు.డ్రైవర్ వద్ద ఉన్న రూ.100 లు తీసుకున్న నిందితులు, అనంతరం ఆగ్రహంతో బస్సు అద్దాలను ధ్వంసం చేసి అక్కడి నుంచి పరారైనట్లు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు టూ టౌన్ సీఐ ఎర్రం నాయుడు నేతృత్వంలోని కేసు నమోదు చేసి సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించారు. నిందితులు ముల్లపయ్యమ్మ వీధికి చెందిన పసుపురెడ్డి పవన్‌కుమార్ అలియాస్ పవన్ (22), అచ్చియమ్మపేట భూపేష్‌నగర్‌కు చెందిన నాగల శశికుమార్ అలియాస్ శశిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. నిందితులపై బెదిరింపు, దౌర్జన్యం, ఆస్తి ధ్వంసం తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వాల్టెయిర్ డివిజన్ లో రైల్వే సేవా అవార్డు

విశాఖపట్నం, మార్చి 13 ప్రభాతవార్త




ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్‌లో శుక్రవారం 70వ రైల్వే వీక్ అవార్డు రైల్ సేవా పురస్కార్ కార్యక్రమాన్ని విశాఖపట్నంలోని రైల్ క్లబ్‌లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈస్ట్ కోస్ట్ ఆర్డబ్ల్యూడబ్ల్యూఓ అధ్యక్షురాలు జ్యోత్స్న బోహ్రా, ఈ. శాంతారామ్, ఏడిఆర్ఎం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), కె. రామారావు, ఏడిఆర్ఎం (ఆపరేషన్స్), ఇతర అధికారులతో పాటు, ఉపాధ్యక్షురాలు గాయత్రి శాంతారామ్ రైల్వే ఉద్యోగులు సహ ఈస్ట్ కోస్ట్ ఆర్డబ్ల్యూడబ్ల్యూఓ కార్యనిర్వాహక సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సభను ఉద్దేశించి డిఆర్ఎమ్ లలిత్ బోహ్రా మాట్లాడుతూ, రైల్ సేవా పురస్కార్ వేడుకలు రైల్వేలోని ప్రతి యూనిట్ పనితీరును సమీక్షించడానికి అధికారులు సిబ్బంది వారి ప్రశంసనీయమైన పని అసాధారణ విజయాల కోసం అందించిన ప్రశంసనీయ సేవలను గుర్తించడానికి అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. రైల్వేల ప్రగతిశీల వృద్ధికి రైల్వే సిబ్బంది చేసిన విలువైన కృషికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డివిజన్ పనితీరు, వినూత్న కార్యక్రమాలు విజయాలను డిఆర్ఎమ్ లలిత్ బోహ్రా చెప్పారు. వీటిలో విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో నిఘా ప్రయాణీకుల సహాయం కోసం ఏఐ ఆధారిత రైల్ రోబోకాప్"ఏ ఎస్ సి అర్జున్" పరిచయం ఉన్నాయి. ముఖ గుర్తింపు సాంకేతికతను ఉపయోగించి అలవాటు పడిన నేరస్థులను గుర్తించి పట్టుకోవడానికి ఏఐ వ్యవస్థ విజయవంతంగా సహాయపడింది. వాల్టెయిర్ డివిజన్ భారతీయ రైల్వేలలో రూ. 1500 కోట్ల సరుకు రవాణా ఆదాయంలో వృద్ధి చెందిందని డిఆర్ఎమ్ అన్నారు, ఇది దాదాపు 40 డివిజన్ల సంచిత ఆదాయం. ప్రయాణీకులకు అనుకూలమైన మరియు ఆదాయాన్ని పెంచే అనేక కార్యక్రమాలను కూడా ఆయన ప్రస్తావించారు: డబ్ల్యు ఏ పి 7 లోకోమోటివ్‌లపై వినూత్నమైన నాన్ ఫేర్ రెవెన్యూ చొరవగా వాణిజ్య ప్రకటనలను ప్రారంభించడం, సేవా నాణ్యతను మెరుగుపరచడానికి రైళ్లలో వినూత్నమైన పరిశుభ్రమైన టీ మరియు కాఫీ వెండింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టడం. ఒక ప్రధాన ప్రకటనగా, ప్రస్తుతం ప్రత్యేక సర్వీసులుగా నడుస్తున్న నాలుగు రైళ్లను క్రమబద్ధీకరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు, వాటిలో: విశాఖపట్నంతిరుపతి స్పెషల్స్ రెండు వారపు సర్వీసులుగా మార్చబడతాయి, విశాఖపట్నం బెంగళూరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ మరియు విశాఖపట్నంచర్లపల్లి వీక్లీ ఎక్స్‌ప్రెస్ సర్వీస్. ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా తొలిసారిగా 78.45 మిలియన్ టన్నుల లోడింగ్ లక్ష్యాన్ని అధిగమించడం ద్వారా వాల్టెయిర్ డివిజన్ కూడా ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ఆర్థిక సంవత్సరం ముగియడానికి 24 రోజుల ముందు ఈ అద్భుతమైన ఘనత సాధించబడింది, ఇది డివిజన్‌కు చారిత్రాత్మక విజయాన్ని సూచిస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో వాల్టెయిర్ డివిజన్ 84 మిలియన్ టన్నుల మ్యాజిక్ మార్కును దాటబోతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు 72 మంది సిబ్బందికి మెరిట్ అవార్డులు ప్రదానం చేయబడ్డాయి వివిధ విభాగాలకు 14 షీల్డ్‌లు ప్రదానం చేయబడ్డాయి. అంతకుముందు, వాల్టెయిర్ డివిజన్ మొత్తం సామర్థ్య షీల్డ్‌ను, వివిధ విభాగాలకు 14 ఎఫిషియన్సీ షీల్డ్‌లను అందుకుంది. అదనంగా, ఇటీవల భువనేశ్వర్‌లో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో వాల్టెయిర్ డివిజన్ నుండి 17 మంది ఉద్యోగులు విశిష్ట రైల్ సేవా పురస్కార్2025ను అందుకున్నారు. ముందుగా, సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ జుసుఫ్ కబీర్ అన్సారీ స్వాగత ప్రసంగం చేసి, సభకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ల ప్రతినిధులు, మీడియా సిబ్బంది, అధికారులు సంఖ్యలో పాల్గొన్నారు.

## పిఎస్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసినపంజాబ్ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్

విశాఖపట్నం, మార్చి 13 ప్రభాతవార్త




ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పి. ఎస్. నాయుడు ని మంగళగిరి లో గల వారి చాంబర్ నందు పంజాబ్ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఇంద్ర పాల్ సింగ్, సతీ సమేతం గా కలిశారు. ఈ సందర్భం గా ఏపి సమాచార కమిషన్ పనితీరు గురుంచి పంజాబ్ సిఐసి అడిగి తెలుసుకొన్నారు. పంజాబ్ సమాచార హక్కు కమీషన్ పనితీరు వివరించారు. సమాచార చట్టం సమర్థవంతం గా అమలు అయ్యేందుకు ప్రభుత్వ సహకారం కూడా అవసరమని ఇరువురు కమిషనర్స్ భావించారు. ఈ సమావేశం లో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ చావలి. సునిల్ పాల్గొన్నారు. అనంతరం పంజాబ్ సిఐసి ని ధుస్సాలువ తో సత్కరించి జ్ఞాపికను అందచేశారు తదుపరి పంజాబ్ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఇంద్ర పాల్ సింగ్, ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పిఎస్ నాయుడు ధుశాలవతో సత్కరించారు.

## జీవీఎంసీ స్థాయి సంఘంలో అభివృద్ధి పనులకు ఆమోదం

విశాఖ నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మార్చి 13,ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో అందరూ స్థాయి సభ్యులతో, జీవీఎంసీ అధికారులతో కలిసి స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో ప్రధాన ఎజెండాలో 193 అంశాలు, 101 టేబుల్ అజెండా అంశాలతో పాటు మొత్తం 294 అంశాలు పొందుపరచగా, వాటిని స్థాయి సంఘం సభ్యులు క్షుణ్ణంగా చర్చించి ప్రధాన అజెండాలోని అన్ని అంశాలను ఆమోదించడం జరిగిందని, టేబుల్ అజెండాలో 101 అంశాలలో ఒక అంశం వాయిదా వేయగా మిగిలినవి ఆమోదించడం జరిగిందని మొత్తంగా 294 అంశాలలో 293 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని స్థాయి సంఘం చైర్పర్సన్ తెలిపారు.అనంతరం స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ మేయర్ గా, స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్‌గా తను పదవిని చేపట్టిన నాటి నుండి విశాఖ నగర అభివృద్ధి దిశగా, అన్ని వార్డులలో ప్రజలకు కల్పించవలసిన మౌలిక వసతులు, రోడ్లు,కాలువలు, ఫుట్ పాతులు నిర్మాణాలు, మరమ్మతులు తదితర అభివృద్ధి పనులను కౌన్సిల్, స్టాండింగ్ కమిటీ సభ్యుల సహకారంతో మంజూరు చేసి విశాఖ నగర అభివృద్ధికి కృషి చేశామన్నారు. సహకరించిన జీవీఎంసీ కమిషనర్లకు, అధికారులకు, ఇంజనీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిల్ కాలం ముగిసిన తర్వాత కూడా వార్డులలో ప్రజల సమస్యలపై సభ్యులు సమర్పించబోవు రిప్రెజెంటేషన్లను పరిగణనలోనికి తీసుకొని జీవీఎంసీ అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించేలా సహకరించాలని చైర్ పర్సన్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై అవగాహన సదస్సు

- పోష్ చట్టం, సైబర్ నేరాల నివారణపై చర్చ

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



వీసీఎస్సీ ఆధ్వర్యంలో మహిళా మాసోత్సవాల సందర్భంగా మహిళల భద్రత, హక్కులపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహించారు. నగరంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పోష్ చట్టం (పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం), మహిళల కోసం సైబర్ భద్రత అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లక్ష్మి ముక్కావల్లి, కిషోర్ దాసరి మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న సీమ సిక్రీ పోష్ చట్టంలోని ముఖ్యాంశాలు, ఉద్యోగ స్థలాల్లో లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేసే విధానం, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ (ఐసీసీ) పాత్రను వివరించారు. అలాగే మహిళలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న తాజా సైబర్ నేరాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫిర్యాదు చేసే మార్గాలపై కూడా వివరించారు. ఈ కార్యక్ర మాన్ని నవీన్ జగ్గుమంత్రి సమన్వయం చేయగా, జెసిఐ వైజాగ్ పోర్ట్ సిటీ సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమం నిర్వహణకు సహకరించిన సీఈఓ విజయ్ కుమార్, సెక్రటరీ, ఎస్‌డీఐకి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇనాం రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు మంజూరుకి కృషి

పద్మనాభం, మార్చి13, ప్రభాతవార్త





భీమిలి నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఉన్న ఇనాం రైతులకు అన్నదాత సుఖీభవ, పి.ఎం కిసాన్ పథకం నిధులు మంజూరికి కృషిచేస్తారని జిల్లా కలెక్టర్ హరేంధ్రప్రసాదు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇనాం రైతులకు హామీ ఇచ్చారు.శుక్రవారం పద్మనాభం మండల కాంప్లెక్స్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడవ విడత అన్నదాత సుఖీభవ నిధులు పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో 810 మంది ఇనాం రైతులకు నిధులు రాలేదని తమ దృష్టికి వచ్చిందని, రైతులకు తప్పనిసరిగా న్యాయం చేస్తారని వారు అన్నారు. అలాగే వరికి బదులు ఉద్యానవన శాఖ పంటలు సాగుచేసి ఆర్థికంగా రైతులు బలపడాలని వారు రైతులకు సూచించారు. అన్నదాత సుఖీభవ నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ముందుగా ఎమ్మెల్యే గంటా మద్దిగ్రామంలో చోడి పంటను పరిశీలించారు.అనంతరం ట్రాక్టరుపై మద్దిగ్రామం నుండి పద్మనాభం వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ రామస్వామినాయుడు,పార్టీ అధ్యక్షుడు రమణ, జెడి అప్పలస్వామినాయుడు, ఎంపిటీసీ లక్ష్మీ, కార్పోరేటర్ చిన్నికుమారలక్ష్మీ, నాయకులు రామరాజు, ఎర్రినాయుడు, నందిని,ఎర్రిబాబు, బుచ్చిపంతులు, జగన్నాధం,రైతులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు పరీక్షల కిట్టు పంపిణీ

గాజువాక,మార్చి 13,ప్రభాతవార్త



మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త, మాధవ మురళి విద్యా కేంద్రం మాజీ కరస్పాండెంట్ కీర్తిశేషులు సనపల సత్య రావు మాస్టర్ జ్ఞాపకార్థం వారి విద్యార్థులు జీవీఎంసీ మాధవధార పదోవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా పెన్ను, పెన్సిల్, స్కేల్, మెండర్, రబ్బర్, నా పరీక్షల కిట్టు సుమారుగా 180 మంది విద్యార్థిని, విద్యార్థులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కళింగ కార్పొరేషన్ డైరెక్టర్, 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవధార ప్రాంతంలో మాధవ మురళి స్కూల్లో విద్యను అభ్యసించిన విద్యార్థిని, విద్యార్థులు ఎంతోమంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. తమ స్కూల్లో చదివిన పేద విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్యను అందించారని ఈ సందర్భంగా తెలియజేశారు. కీర్తిశేషులు సత్యారావు వారి విద్యార్థులు ఇటువంటి సేవలు అందించడం ఎంతో అభినందనీయమని తెలియజేశారు. ఈ సందర్భంగా మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్, జీవీఎంసీ మాధవధార పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత గారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సనపల శ్రీకాంత్, అధ్యక్షులు నంబాల ఈశ్వరరావు, సనపల హరిబాబు, అన్నెపు రవికుమార్, సనపల వెంకటరావు, పేడాడ మనికంట, పేడాడ సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చాం రూ 100కోట్లతో అభివృద్ధి..

- ప్రజల కళ్లల్లో ఆనందం..సంతృప్తి నిచ్చింది కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి

గాజువాక,మార్చి 13,ప్రభాతవార్త



ఎన్నికల్లో వార్డ్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని,దాదాపు రూ100 కోట్ల పైగా ప్రభుత్వ నిధులతో అభివృద్ధి.. వార్డ్ ప్రజల కళ్ళల్లో ఆనందం నింపిందని, ఇది వార్డ్ ప్రజాదేవుళ్ళు నా కిచ్చిన అదృష్టంగా భావిస్తున్నానని జీవీఎంసీ 69వవార్డ్కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి స్పష్టంచేసారు. తుంగ్లాం లో వార్డ్ గ్రామ పెద్దలు శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియాతో కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ.. గత 5సం లుగా వార్డులో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రధానంగా హరిజన జగ్గయ్య పాలెంలో ఏళ్ల తరబడి నెలకొన్న వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని కార్పొరేటర్ తెలిపారు. 2021లో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రత్యేక ప్రణాళికతో మురుగునీటి పారుదల వ్యవస్థను (డ్రైనేజీ) ప్రక్షాళన చేశామన్నారు. వర్షపు నీరు గ్రామంలోకి రాకుండా ప్రవాహాన్ని మళ్లించడం ద్వారా స్థానికులకు వరద గండం తప్పిందని వివరించారు. స్మశానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనవార్డులో రహదారులు, వీధి దీపాలు, వైద్య సదుపాయాల మెరుగుదలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో 69వ వార్డును ప్రజలు సహకారంతో అభివృద్ధి పథంలో నడిపించడంలో తనవంతు కృషి చేశానని తెలిపారు. ఇది తనకు సంతృప్తి నిచ్చిందని అన్నారు. 15న భారీ ర్యాలీ.. ఖిఅభివృద్ధి ఉత్సవర...వార్డు ప్రగతిని చాటిచెబుతూ ఈనెల 15వ తేదీ సాయంత్రం 3 గంటలకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు గోవిందరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఖిఅభివృద్ధి ఉత్సవంఖి నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పద్మనాభం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలప నిలపాలి



పద్మనాభం, మార్చి 13, ప్రభాతవార్త

త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పద్మనాభం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని ఎంపీపీ కె.రాంబాబు పదవ తరగతి విద్యార్థులను కోరారు.అనంతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన పరీక్షలు రాసే సామగ్రిని అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా రాయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం కృష్ణకుమార్, పాఠశాల చైర్మన్, నాయకులు తాలాడ పద్మనాభం, సత్యనారాయణ, పాల్గొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

TENDER NOTICE

RC No. 5194/B5/AO(F), Dt:09 .03.2026

Date of Issue of Tender Document : 13.03.2026 @ 11.00 AM onwards
Date of Issue of Tender Document : 13.03.2026 @ 11.00 AM onwards
Last Date & Time of Bid Submission : 27.03.2026 @ 3.30 PM
Opening of Bid Documents : 27.03.2026 at 4.00 PM

| S. No. | Name of the Work | Tender Schedule Cost Plus GST Non Refundable | Tender Deposit | Security Deposit | Period |
|---|---|---|---|---|---|
| 1. | Engaging Chartered Accountant for Preparation of Annual Accounts and Reconcilation of all Receipts with DCBS of GVMC | Rs.2,500/- Plus GST Rs.450/- | Rs. 50,000/- | The Lowest Agency/ Firm Shall Deposit Rs.1,00,000/- towards performance Bank Guarantee and Security Deposit at the time of the agreement. Job Chart will be attached to the Tender Document | 36 Months |

The Tender Document can be downloaded at https://www.gvmc.gov.in/wss
Note: For other details required in respect of above Tender Notice Contact Additional Commissioner (Finance), GVMC in office Working hours.

Sd/- Additional Commissioner (Finance), GVMC

## కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో
# విజయవంతమైన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స

**విశాఖపట్నం (ప్రభాతవార్త)**



భారతదేశంలో ప్రతి ఏడు మందిలో ఒకరు ఏదో ఒక రకమైన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. దేశంలో సుమారు 12 నుండి 13 కోట్ల మంది కిడ్నీ సంబంధిత వ్యాధులతో ఉన్నారని అంచనా. ప్రతి సంవత్సరం ఒక మిలియన్ జనాభాకు సుమారు 200 మంది కొత్తగా ఎండ్ స్టేజ్ కిడ్నీ ఫెయిల్యూర్ కు చేరుకుంటున్నారు.ఎండ్ స్టేజ్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగులకు కిడ్నీ మార్పిడి (ట్రాన్స్‌ప్లాంటేషన్) ఉత్తమమైన చికిత్స పద్ధతి.కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో, హాస్పిటల్ మెంటర్ డా. టి. రవి రాజు పర్యవేక్షణలో, మార్చి 13, 2026 న విజయవంతమైన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది.క్లినికల్ వివరాలు: హేమశ్రీ, 23 సంవత్సరాల యువతి, ప్రసవం తర్వాత కిడ్నీ వైఫల్యానికి గురై గత ఐదు నెలలుగా డయాలిసిస్ తీసుకుంటోంది. ఆమె తండ్రి స్వచ్ఛందంగా తన కిడ్నీని దానం చేయడానికి ముందుకు వచ్చారు. పరీక్షల అనంతరం ఆయనను సరైన దాతగా గుర్తించారు.నెఫ్రాలజీ బృందం: డా. శరత్ జ్యో త్స్నడా. రాకేష్‌శస్త్రచికిత్స బృందం: డా. చి. ఉమామహేశ్వరరావు డా. పి. పూర్ణచంద్రరావు డా. ఎం. వివేకానంసుమారు ఐదు గంటల పాటు సాగిన ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం దాత మరియు గ్రహీత ఇద్దరూ కోలుకుంటున్నారు.సాధారణంగా అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు పెద్ద నగరాల్లో ఉన్న ప్రముఖ ఆసుపత్రుల్లోనే జరుగుతాయి. మన దేశంలో ఒక దూర గ్రామీణ ప్రాంతంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతంగా కిడ్నీ మార్పిడి జరగడం ఒక ముఖ్యమైన మైలురాయి అని వైద్యులు తెలిపారు.

## హిట్ అండ్ రన్ బాధితులకు రూ.1.50 లక్షల పరిహారం అందజేత

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా హిట్ అండ్ రన్ కేసుల్లో గాయపడిన ముగ్గురు బాధితులకు మొత్తం రూ.1.50 లక్షల పరిహారం అందజేశారు. బాధితుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ.50 వేల చొప్పున జమ చేసినట్లు అధికారులు తెలిపారు.గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ ఘటనలో గాయపడిన గోపాలపట్నం బుచ్చిరాజుపాలెం గొల్లవీధికి చెందిన బొమ్మిడి సాయి తరుణ్‌కు రూ.50 వేలు అందించారు. అలాగే పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గాయపడిన కొమ్మాది వైఎస్సార్ కాలనీకి చెందిన కారంపూడి సత్తిబాబుకు రూ.50 వేలు మంజూరు చేశారు. కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గాయపడిన పెందుర్తి మండలం చినమసిడివాడ క్రాంతినగర్‌కు చెందిన అల్లిపిల్లి అప్పారావుకు మరో రూ.50 వేలు పరిహారం జమ చేశారు.పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని సహాయక కేంద్రం ద్వారా ప్రమాద బాధితులకు పరిహారం అందే వరకు అవసరమైన సహాయం అందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఇప్పటి వరకు కమిషనరేట్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ కేసుల్లో 28 మంది మృతుల కుటుంబాలకు రూ.56 లక్షలు, 114 మంది గాయపడిన వారికి రూ.57 లక్షలు చెల్లించగా, మొత్తం 142 మంది బాధితులకు రూ.1.13 కోట్లు పరిహారం అందించినట్లు వెల్లడించారు. హిట్ అండ్ రన్ కేసుల్లో పరిహారం కోసం దరఖాస్తు చేయదలచిన బాధితులు పోలీస్ కమిషనర్ కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లోని రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రంను సంప్రదించవచ్చని తెలిపారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నంబర్ 7995095793 ద్వారా కూడా సమాచారం పొందవచ్చన్నారు

## ఈనెల 17న పైడిమాంబ అమ్మవారి జాతర

**- జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం ఆలయ అధ్యక్షులు రామలక్ష్మణ్**

**ఆరిలోవ, మార్చి 13, ప్రభాతవార్త**



14 గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం ఈనెల 17వ తేదీన మంగళవారం అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఆలయ అధ్యక్షులు మీసాల రామలక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్బంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అమ్మవారి జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని 15వ తేది ఆదివారం రోజున ఎస్సై జి నగర్ నుండి పైడిమాంబ ఆలయం వరకు సహస్రపూర్ణ కలశాలతో గొప్ప ఊరేగింపు జరుగునున్నట్లు తెలిపారు. ఈ ఊరేగింపులో వివిధ ప్రాంతాల నుండి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటారన్నారు. అదే విధంగా పండుగ రోజున వేకువ జాము నుండే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు ఉంటాయని, సాయంత్రం ఆలయ ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తో పాటు పెద్ద ఎత్తున బాణాసంచా, తప్పెడుగుళ్ళు, పులివేషాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మారువరం 24వ తేదీన మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో మహా అన్న సమారాధన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆరిలోవ పోలీస్ వారి సహకారం తీసుకున్నట్లు రామ లక్ష్మణులు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు కొలుసు సత్తిబాబు, కనకల గురునాయుడు, బివి సాయి, మొల్లి శేఖర్ పాల్గొన్నారు.

## విశాఖలో ఈ నెల 14న డ్రామా జూనియర్స్ సీజన్ 9 ఆడిషన్స్

**ఆరిలోవ మార్చి 13 ప్రభాతవార్త**

ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే ఛానల్ జీ తెలుగు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసి బుల్లితెరపై మెరిసే అవకాశం కల్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న సక్సెస్ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 9 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 8 సీజన్‌లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోంది. డ్రామా జూనియర్స్ సీజన్ 9 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోంది. 4 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది జీ తెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ వేదికగా తమ నటనతో అలరించే పిల్లలకోసం ఆఫ్లైన్ ఆడిషన్స్ నిర్వహించనుంది.నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోంది. ఈ ఆడిషన్స్ శనివారం( మార్చి 14న) శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, టి.పి.టి కాలనీ, సీతమ్మ ధార నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు నిర్వహించబడతాయి.

## ప్రకృతివానిపాలెంలో సిమ్మెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**ఆనందపురం, మార్చి 13, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం తరపున భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మంజూరు చేసిన రూ.32 లక్షల ఉపాధి హామీపథకం నిధులతో నిర్మించనున్న సిమ్మెంట్ రోడ్డుకు



శుక్రవారం నాయకులు శంకుస్థాపన చేశారు. కావున ప్రకృతివానిపాలెం గ్రామం నుంచి శ్రీ బంగారమ్మతల్లి గుడి మీదగా నగరపాలెం తారు రోడ్డు వరకూ సిమ్మెంట్ రోడ్డు నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఆనందపురం మండలా ధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, బాలి అప్పలరాజు (బంక్ రాజు), వైస్ ప్రెసిడెంట్ పిల్లా సూరిబాబు, వార్డ్ మెంబర్ అక్కరమాని ఆదినారాయణ, రాజగిరి రమణ,బాయిన ఆనంద్, తాట్రాజు అప్పలరాజు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల కట్టడికి వీడియో ప్రచార చిత్రాల ఆవిష్కరణ

**- ప్రజల అవగాహన కోసం 24 రకాల సైబర్, ఆర్థిక నేరాలపై 24 షార్ట్ ఫిలింలు**

**- విశాఖ పోలీసులు రూపొందించిన షార్ట్ ఫిలింలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి**

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**




సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు సహా ఇతర ఆర్థిక నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా విశాఖ పోలీసులు రూపొందించిన వీడియో ప్రచార చిత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఈ వీడియోలను వీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చీని అభినందించారు. మొత్తంగా 24 రకాల సైబర్ నేరాల మోడస్ ఆపరేండీపై 24 రకాల షార్ట్ ఫిలింలను విశాఖ పోలీసులు రూపొందించారు. దేశ వ్యాప్తంగా సైబర్, ఆర్థిక నేరాలు, డిజిటల్ మోసాల బారిన పడి రూ. 30,211 కోట్లను ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రికి బాగ్చీ వివరించారు. ఇక రాష్ట్రంలో 2021లో రూ. 34 కోట్లు, 2022లో రూ. 117.50 కోట్లు, 2023లో రూ. 378 కోట్లు సైబర్ ఫ్రాడ్ వల్ల ప్రజలు నష్టం పోయారని తెలిపారు. 2024లో రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలకు సంబంధించి 66,507 ఫిర్యాదులు అందితే రూ. 974.12 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వెల్లడించారు. 2025లో 64,048 ఫిర్యాదులు రాగా రూ. 828 కోట్లను సైబర్, ఆర్థిక, డిజిటల్ ఫ్రాడ్ వల్ల ప్రజలు నష్టపోయారని బాగ్చీ చెప్పారు. ఇక విశాఖ విషయానికి వచ్చేసరికి 2019 నుంచి ఇప్పటి వరకు మొత్తంగా రూ. 304 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. ఇలాంటి మోసాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈ షార్ట్ ఫిలింలను రూపొందించినట్టు విశాఖ సీపీ బాగ్చీ సీఎంకు వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించేలా చక్కటి షార్ట్ ఫిలింలు రూపొందించినందుకు విశాఖ సీపీ ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఎస్ సాయి ప్రసాద్ సహా ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి అభినందనల వెల్లువ

**గాజువాక, మార్చి 13,ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సభ్యుడిగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి నియమితులైన సందర్భంగా టి ఎన్ ఆర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వైకాపా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుడివాడ లతీష్, వార్డు ప్రతినిధులు నూకరాజు, చిట్‌బాబు, త్రినాథ్, సురేష్, అవినాష్ తదితరులు నాగిరెడ్డిని కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్ఛానిచ్చి అభినందనలు తెలియజేసారు. ఆయన నిబద్ధతకు తగిన గుర్తింపు లభించిందని, నాగిరెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు పేర్కొన్నారు.

## ఇనాం రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం

**- భీమిలి ఎమ్మెల్యే గంటా హామీ**

**పద్మనాభం, మార్చి 13, ప్రభాతవార్త**



మండలంలోని ఇనాం రైతులందరికీ అన్నదాత సుఖీభవ నిధులు మంజూరుకు కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఇంకా 810 మందికి ఈ నిధులు జమ కాలేదని రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని, దీనిపై రెవిన్యూ మంత్రితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. పద్మనాభం గ్రామంలో శుక్రవారం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రూ. 20 వేల పెట్టుబడి సాయాన్ని మూడు విడతల్లో అందించామని పేర్కొన్నారు. పండించే పంటకు ధర నిర్ణయించుకునే హక్కు రైతులకు లేకపోవడం విచారకరమన్నారు. రైతులకు ధీమా కల్పించేలా ప్రభుత్వం ఆర్థిక భరోసా ఇవ్వడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్లు అప్పు ఉన్నప్పటికీ.. సంక్షేమాన్ని, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని వివరించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి 164 సీట్లు ఇచ్చారని, అభివృద్ధి చేసి వారి రుణం తీర్చుకుంటామని చెప్పారు. జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ పై 90 శాతం రాయితీ ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. అంతకుముందు మద్ది గ్రామంలో వరి స్థానంలో రైతు సాగు చేసిన చోడి పంటను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. అనంతరం ట్రాక్టర్ పైకి ఎక్కి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రమణ ఆవాల గంగరాజు, కురిమిన లీలావతి, తాట్రాజు అప్పారావు, కాళ్ల నగేష్ కుమార్, కాళ్ల వెంకట సత్యనారాయణ, మొకర అప్పలనాయుడు, సరగడ అప్పారావు, గొల్లపూడి ఎర్నాయుడు, కంటుభుక్త వెంకట లక్ష్మి, నందిని, పావని, గండ్రెడ్డి సోమినాయుడు, రమేష్, సూరాల సత్య వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కీహోల్ శస్త్రచికిత్సలతో జాయింట్ నొప్పులకు ఉపశమనం

**విశాఖపట్నం: మార్చి 10 ప్రభాతవార్త**




ఆధునిక వైద్య సాంకేతికతతో జాయింట్ సమస్యలకు మెరుగైన చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ యూనిట్ ప్రముఖ సీనియర్ కన్సల్టెంట్ నీ హిప్ రీప్లేస్‌మెంట్ మరియు ట్రామా సర్జన్ డా. వివేకానంద భీమిసెట్టి (ఎంఎస్ ఆర్థో – ఉస్మానియా, ఎంసిహెచ్ ఆర్థో – యుకే) ఈరోజు విశాఖపట్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు.రోబోటిక్ టెక్నాలజీ మరియు మినిమల్ ఇన్వేసివ్ కీహోల్ విధానాలతో మోకాళ్లు, భుజాలకు సంబంధించిన సమస్యలను సమర్థంగా చికిత్స చేయవచ్చన్నారు. తీవ్రమైన మోకాలి ఆర్థరైటిస్ ఉన్నవారికి రోబోటిక్ టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స ద్వారా ఖచ్చితత్వంతో ఇంప్లాంట్ అమర్చే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ విధానం వల్ల శస్త్రచికిత్స అనంతరం నొప్పి తక్కువగా ఉండి, రోగులు త్వరగా నడవగలుగుతారని వివరించారు. మోకాలి ఆస్టియోఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, మోకాలి ఆకృతి లోపాలు, మందులతో తగ్గని నొప్పి వంటి సమస్యలున్న వారికి ఈ శస్త్రచికిత్స ఉపయోగపడుతుందన్నారు.అలాగే తీవ్రమైన భుజ ఆర్థరైటిస్ లేదా క్లిష్టమైన ఫ్రాక్చర్లు ఉన్నవారికి షోల్డర్ రీప్లేస్‌మెంట్ సర్జరీ ద్వారా నొప్పి తగ్గి, భుజ కదలికలు మెరుగుపడతాయని తెలిపారు. రోజువారీ పనులు చేయడం సులభమవుతుందని వివరించారు. క్రీడా గాయాలు, లిగమెంట్ సమస్యలకు ఆర్థ్రోస్కోపిక్ కీహోల్ శస్త్రచికిత్సలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. చిన్న రంధ్రాల ద్వారా కెమెరా సహాయంతో చేసే ఈ విధానం వల్ల గాయాలు తక్కువగా ఉండి, రోగులు త్వరగా కోలుకుంటారని చెప్పారు. ఏసిఎల్ లిగమెంట్ గాయాలు, మెనిస్కస్ సమస్యలు, రోటేటర్ కఫ్ టియర్, భుజం డిస్లోకేషన్ వంటి సమస్యలను ఈ విధానంతో చికిత్స చేయవచ్చన్నారు.యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, ఆధునిక సాంకేతిక పరికరాలతో జాయింట్ సమస్యలకు సమగ్ర చికిత్స అందుబాటులో ఉందని డా. వివేకానంద తెలిపారు. దేశంలోని ప్రముఖ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఒకటైన యశోద హాస్పిటల్స్‌లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ రోగులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు, ఈ విధానం ద్వారా ఎంతోమంది రోగులకు వైద్యం అతి తక్కువ ఖర్చుతో అందించడం జరుగుతుందని మీడియా కు చెప్పారు.ఈ కార్యక్రమంలో డా. వివేకానంద గారితో పాటు విశాఖపట్నం ఏరియా అసిస్టెంట్ మార్కెటింగ్ మేనేజర్ వెంకటరమణ రుకనాన మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జాతీయ లోక్ అదాలత్

**- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు**

**విశాఖపట్నం, మార్చ్ 13 ప్రభాతవార్త**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాలలో 2026 మార్చ్ 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాలు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కింద కేసులు, బ్యాంకు మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక , కుటుంబ తగాదాలు (విడాకులు మినహా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని ఆయన వివరించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నంలో లేదా ఫోన్: 08912560414, 2575046, ఇమెయిల్, అలాగే మండల న్యాయ సేవా సంఘాలు (భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు)లో సంప్రదించవచ్చని తెలిపారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేత

**ఆనందపురం, మార్చి 13, ప్రభాతవార్త**



కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆనందపురం మండలం, వెల్లంకి పంచాయతీ బొడ్డపాలెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త సాడి లక్ష్మణరెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు. ఈ మేరకు పార్టీ తరపున మంజూరైన రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కును లక్ష్మణ రెడ్డి భార్య అరుణకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్మణ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన కార్యకర్తల సంక్షేమ నిధి నుండి ఆర్థిక సాయం అందించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజవర్గ నాయకులు చిక్కాల విజయ బాబు, ఆనందపురం మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు కాకర వెంకట రమణ, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, మండల కార్యదర్శి సాడి ముత్యాల రెడ్డి, కాకర సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## యువకుడి గాయలకు దాడి కారణం కాదు...!

**- ప్రమాద సంఘట వలనే...పాలవలస ఘటనపై పోలీసుల స్పష్ట తఫోరెన్సిక్ నిపుణుల నివేదిక**

**ఆనందపురం, మార్చి 13, ప్రభాతవార్త:**



ఆనందపురం మండలం ఎగువ పాలవలస గ్రామంలో ఇటీవల తాడివాడ సాయి (22) అనే యువకుడు తీవ్రంగా గాయపడి ఆపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్న సంఘటనపై గత కొన్ని రోజులగా నెలకొన్న పలు అనుమానాలకు పోలీసులు ఎట్టకేలకు స్పష్టత ఇచ్చారు. కొంతమంది దాడి చేసి తమ కుమారుడపై హత్యాయత్నం చేశారని బాధితుడు తల్లి తండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకోలేదని పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో సీపీ శంఖ భత్ర భాగ్చి ఆదేశాలతో ఈ సంఘటనపై ప్రత్యేక దర్యాప్తు జరిపిన పోలీసులు అది హత్యాయత్నం కాదని, ప్రమాదవశాత్తు పడిపోవడం వల్లే యువకుడికి గాయాలయ్యాయని ఈ మేరకు తమ విచారణలో వెల్లడయిందని ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ అప్పలరాజు వివరించారు. ఘటనపై అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సంఘటనా స్థలాన్ని హైదరాబాద్, విజయవాడకు చెందిన ఫోరెన్సిక్ ఎవిడెన్స్ రెస్పాన్స్ బృందం, విశాఖపట్నం ప్రాంతీయ ఫోరెన్సిక్ ప్రయోగశాల నిపుణులు, ఆంధ్ర విశ్వవిద్యాలయ వైద్య నిపుణులు కలిసి పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన ప్రదేశాన్ని ఫోరెన్సిక్ నిపుణులు పూర్తిగా పరిశీలించి అక్కడి పరిస్థితులను సాంకేతికంగా విశ్లేషించినట్లు తెలిపారు. సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలను సేకరించి పరీక్షించిన తర్వాత వారి నివేదికల ప్రకారం యువకుడిపై ఎటువంటి హత్యాయత్నం జరిగినట్లు ఆధారాలు లభించలేదని స్పష్టం చేసినట్లు ఏసీపీ తెలిపారు. ప్రమాదవశాత్తు మేడ మీద నుండి కిందపడిపోవడం వల్లే యువకుడికి గాయాలు సంభవించినట్లు ఫోరెన్సిక్ నివేదికలు పేర్కొన్నాయని వివరించారు. ఈ ఘటనపై కొన్ని రోజులుగా కొనసాగుతున్న దర్యాప్తును ఏసీపీ అప్పలరాజు, ఆనందపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వాసునాయుడు పర్యవేక్షిస్తున్న విషయం తెలిసిందే. ప్రారంభంలో ఈ ఘటనపై హత్యాయత్నం జరిగిందనే అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, వివిధ కోణాల్లో విచారణ జరిపిన తర్వాత ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా నిర్ధారణకు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి ఫోరెన్సిక్ నిపుణులు, వైద్య నిపుణులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వారి నివేదికలు ఆధారంగా ఘటనపై ఉన్న అనుమానాలకు తెరపడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం స్పష్టత వచ్చినట్లు ఏసీపీ అప్పలరాజు వెల్లడించారు.

## మారిటిపూడి పరదేశి బృందం ఆధ్వర్యంలో
## మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి ఘనసత్కారం

**గాజువాక, మార్చి 13, ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేళ గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. పార్టీ రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ (పి.ఎ.సి) సభ్యుడిగా నాగిరెడ్డిని నియమిస్తూ వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు గాజువాకలోని టీఎన్ఆర్ క్యాంప్ కార్యాలయంలో పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిటిపూడి పరదేశి ఆధ్వర్యంలో నాగిరెడ్డిని ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మారిటిపూడి పరదేశి మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడి పార్టీని స్థాపించిన నాటి నుంచి నాగిరెడ్డి వెన్నంటే ఉన్నారని గుర్తుచేశారు. గత 16 ఏళ్లుగా గాజువాక నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ పదవిని అప్పగించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంట్యాడ గురుమూర్తి, గంగులూరి రోజా రాణి, కాకినాడ పెంటారావు, ముులకలపల్లి వెంకటేష్, ఇంటికిబిల్లి ప్రకాష్, కోసరెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిజిక్స్ వాలా విద్యాపీట్ విశాఖలో

**విశాఖపట్నం (ప్రభాతవార్త)**



పలు జాతీయస్థాయి విద్యాసంస్థలు విశాఖలో నెలకొల్పడం అభినందనీయమని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ద్వారకానగర్ ఫస్ట్ లైన్ లో గల ఫిజిక్స్ వాలా విద్యాపీట్ ను ఆయన రిబ్బన్ కత్తిరించి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీ యుగంలో విద్యార్థులకు సరైన శిక్షణ ఇచ్చే సంస్థలు ఎంతైనా అవసరమని దాని దృష్టిలో ఉంచుకొని విశాఖలో ఫిజిక్స్ వాలా వంటి జాతీయ స్థాయి సంస్థలు నెలకొల్పడం ముదావహం అన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు విద్యతోపాటు మంచి నడవడికను అలవాటు చేసే రీతిన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ సింగ్ రాథోర్, బిజినెస్ హెడ్ నిశాంత్ మిశ్రా, మహమ్మద్ నజీర్,సుధాకర్ రెడ్డి, శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని సంస్థ బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ సింగ్ రాథోర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటి ఆఫ్ లైన్ కేంద్రంగా విశాఖలో ఈ కేంద్రాన్ని ప్రారంభించామని, జేఈఈ, నీట్, ఫౌండేషన్ కోర్సులకు సంబంధించి సుమారు 750 మంది విద్యార్థులు శిక్షణ పొందే విధంగా ఆధునిక క్లాస్ రూములతో అధునాతన శిక్షణ మెటీరియల్ తో అనుభవజ్ఞులైన అధ్యాపకుల లచే ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశంలో సుమారు 215 బ్రాంచీలు తమకి ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్లో విశాఖ తో పాటు విజయవాడలో కూడా తమ బ్రాంచ్ ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. దేశంలో ఫిజిక్స్ వాలా కు ప్రత్యేక గుర్తింపు ఉన్న సందర్భంలో ఆన్లైన్ ద్వారా తర్ఫీదు పొందుతున్న తమ విద్యార్థులు ఆఫ్లైన్లో జాయిన్ అయ్యి ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు అనేకమంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాలనీలో వ్యక్తి అనుమానాస్పద మృతి - పొదల్లో మృతదేహం గుర్తింపు.. కారణాలపై దర్యాప్తు

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త) :**

నగరంలోని మధురవాడ ఆర్టీసీ కాలనీ పరిధిలో ఓ కార్ డ్రైవర్ మృతిచెందిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. సాయిప్రియ నివాస్ అపార్ట్‌మెంట్ సమీపంలోని పొదల్లో వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసుల వివరాల మేరకు, మధురవాడ స్వతంత్రనగర్‌కు చెందిన కుమ్మరపు రవి (41) కార్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల స్టీల్ ప్లాంట్ కు చెందిన ఓ వ్యక్తి వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్నట్లు తెలిసింది.ఈ నెల 12వ తేదీ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన రవి తిరిగి ఇంటికి చేరుకోలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం ఉదయం మధురవాడ ఆర్టీసీ కాలనీలోని సాయిప్రియ నివాస్ సమీపంలో మృతదేహం కనిపించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.ప్రాథమిక విచారణలో, మృతుడు వాంబే కాలనీ సమీపంలో కారును నిలిపి అక్కడి నుంచి నడుచుకుంటూ వచ్చి అపార్ట్‌మెంట్ పక్కనున్న పొదల్లో పడిపోయినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. శరీరంపై గాయాల ఆనవాళ్లు ఉన్నాయా, ఆరోగ్య సమస్యల వల్లే మృతి సంభవించిందా అన్న కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పీ.ఎం.పాలెం సీఐ బాలకృష్ణ నేతృత్వంలోని కేసు నమోదు చేసి, మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు చేస్తున్నారు.



## పేద ప్రజల అత్యవసర ఆరోగ్య భద్రత ముఖ్యమంత్రి సహాయనిధి : ప్రగడ నాగేశ్వరరావు



ఎలమంచిలి, మార్చి 13, ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కష్టాలలో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి ఎప్పుడూ ముందు ఉంటారని అందుకోసమే నిరంతరంగా సీఎం సహాయనిధి చెక్కులను అందిస్తున్నారని, పేదవారికి అండగా ఉంటూ, వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లే విధంగా ఆలోచన చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు మంత్రి నారా లోకేష్ అనునిత్యం కృషి చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధికి ప్రజల అత్యున్నత ప్రమాణాలను పెంపొందించడానికి చంద్రబాబును కృషి అమోఘమని అన్నారు. మండలంలోని మున్సిపాలిటీ పరిధిలోని 14 మందికి,10,00,612 రూపాయలు విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ మూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, లాలం భరత్, పీలా తులసీరామ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, కులుకులూరు విజయరామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొటారు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, సీనియర్ నాయకులు రాజాన సూర్య నాగేశ్వరరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, గొన్న బత్తుల శేషు, గంజి శ్రీనివాసరావు, ఎరిపిల్లి చిట్టిబాబు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జిలు బొద్దపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, బొద్దపు నాగేశ్వరరావు, నమ్మి రమణ, పండూరి శ్రీనివాసరావు, సురకాసుల రమణ, బీసెట్టి చిన్న అప్పారావు, సిహెచ్ గుప్తా, పాల్గొన్నారు.

## నూకాంబికను దర్శించుకున్న పివిఎన్ మాధవ్ దంపతులు

అనకాపల్లి మార్చి 13, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు రాష్ట్ర పండగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయనను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయనను దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ అమ్మవారి చిత్రపటం ప్రసాదం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, పొన్నగంటి అప్పారావు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంఏఎల్ కళాశాలలో మెగా జాబ్ మేళా



అనకాపల్లి మార్చి 13 ప్రభాతవార్త

అనకాపల్లి మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఏఎంఏఎల్ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, అనకాపల్లి వారి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు సుమారు 18 కంపెనీల ప్రతినిధులు హాజరై, 375 మందిని ఇంటర్వ్యూ చేయగా, 127 మంది ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, అనకాపల్లి జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. గోవిందరావు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కష్టే ఫలి అన్నట్లుగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేస్తే ఆ కంపెనీ అభివృద్ధి చెందడమే కాక ఆ అభివృద్ధిని ఉద్యోగికి కూడా పంచుతుందని, ఉద్యోగంలో ఎదుగుదల కనిపిస్తుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని తద్వారా ఫలితాన్ని ఆశించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టీ. నిరంజన్ కుమార్, సూపరింటెండెంట్ పి. అనురాధ, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఉద్యోగులు పి. శ్రీనివాసరావు డిస్ట్రిక్ట్ ప్లేస్మెంట్ ఆఫీసర్, టీ. చంద్ర గణేష్ హెచ్ ఆర్ ఎం ఐ ఎస్, ఏ. చక్రవర్తి స్కిల్ కోఆర్డినేటర్, మందపల్లి శివ నాన్ టెక్నికల్ ఆఫీసర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు జాతి గర్వించ దగ్గ కవయిత్రి మొల్ల

### రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర

అనకాపల్లి మార్చి 13,ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ శ్రీదేవి ఆధ్వర్యంలో తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, ఏపీ బీసీ గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ, మొల్లమాంబ తెలుగు రచయిత కావడం అదృష్టమన్నారు. కడప జిల్లా గోపవరం గ్రామంలో సామాన్యమైన కుమ్మరి కుటుంబంలో జన్మించిన మొల్ల శ్రీరాముని భక్తురాలన్నారు. వాల్మీకి రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలో అనువదించిన మహనీయురాలన్నారు. ఈ రామాయాణం మొల్ల రామాయాణంగా ప్రఖ్యాత గాంచిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. తెలుగులో తొలి మహా కావ్యం మొల్ల రామాయణమన్నారు. మొల్ల తన రచనలలో నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చారన్నారు. నేటి తరం మహిళాలకు, కవయిత్రిలకు మొల్ల ఆదర్శనీయమన్నారు. మొల్ల రచనలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సురేంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోడి ఆర్ఓ సత్యనారాయణ, బీసీ సంఘం అధికారులు, పీలా నారాయణరావు, బీసీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 22న కాకినాడలో జోనల్ బాడీ బిల్డింగ్ పోటీలు



అనకాపల్లి మార్చి 13 ప్రభాతవార్త

ఈ నెల 22న (ఆదివారం) ఆర్యపటం మండలం, కాజులూరు నందు జరుగు జోనల్ బాడీ బిల్డింగ్ పోటీలు రాష్ట్ర అధ్యక్షులు స్వామి రమేష్, వాడపల్లి శ్రీనివాసరావు కార్యదర్శిగా ఉన్నది ఆంధ్రా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చందాల ఆదినారాయణ చారిటబుల్ ట్రస్ట్ వారి సారధ్యంలో జరుగుతున్నాయని. అనకాపల్లి బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ కార్యదర్శి శిలపరశెట్టి బాబి (నేషనల్ బాడీ బిల్డర్) అధ్యక్షులు అమరపల్లి కృష్ణాజి, కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ పోటీలలో విశాఖ, అనకాపల్లి, వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాలు మాత్రమే పాల్గొంటాయి అని తెలిపారు. అనకాపల్లి జిల్లా కి సంబంధించిన బాడీ బిల్డర్స్ సిద్ధం కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ పోటీలు బాడి బిల్డింగ్‌లో 55 కేజీల గ్రూప్ నుండి 85 కేజీల పైబడిన గ్రూప్ వరకు(7 కేటగిరీలో), అలాగే మెన్ ఫిజిక్ రెండు కేటగిరీలు, మాస్టర్స్ ఒక కేటగిరి ఉంటాయని తెలిపారు. ఓవరాల్ మొదటి ఛాంపియన్‌కి 40,000, రెండవ ఛాంపియన్‌కి 20,000 అలాగే ప్రతీ కేటగిరీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, (3వేలు, 2వేలు, 1వెయ్యి) బహుమతులు ఉంటాయని బాడీ బిల్డర్స్ కీ శరీర బరువు అదే రోజు మధ్యాహ్నాం 12 నుండి 3 గంటల వరకు మాత్రమే తీసుకుంటారని అలాగే రాష్ట్ర అసోసియేషన్ నియమ నిబంధనలు, క్రమశిక్షణ పాటించి పోటీలలో పాల్గొనాలని బాబి కోరారు.

## ప్రయత్నిస్తే ఫలితాలు అద్భుతం

### ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఎం.ఏ.రజాక్

నక్కపల్లి, ప్రభాతవార్త



రెండు రోజుల్లో ప్రతిష్టాత్మకంగా జరగబోతున్న పదవ తరగతి పరీక్షలను ఆత్మ విశ్వాసంతో ధైర్యంగా పరీక్షలు రాయాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాసనిపుణులు ఎం.ఏ.రజాక్ అన్నారు. శుక్రవారం పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. ప్రతీవిద్యార్థీ పాజిటీవ్ థింకింగ్‌తో ఉండాలని, చదివిన అంశాలను ఎక్కువగా పునశ్చరణ చేయాలని అన్నారు. ఏకాగ్రత అలవరచుకుంటూ చదవాలని, సమయపాలన పాటిస్తూ, ప్రణాళికాయుతంగా చదివితే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చున్నారు. విద్యార్థులందరికీ పరీక్షా సామగ్రిని ఆయన ఆర్థికసహకారంతో అందించారు. అనంతరం ఉపాధ్యాయులను ఆయనచేతులమీదుగా సత్కరించారు. ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.పాల్గుణ రావు, ఎ.వి.ఎల్.ఎన్. కుమారి, రమేష్ బాబు, దవరశింగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



ఎస్.రాయవరం మార్చి 13 ప్రభాతవార్త

మండలంలో పెదగుమ్ములూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్ష సామాగ్రి ప్లాంక్, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్ప్నర్, స్కేల్ అంగరాజు సురేష్ కుమార్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంపద కంటే చదువు గొప్పదని ఎందుకంటే సంపదను మనం కాపాడుకోవాలి కానీ చదువు మనల్ని కాపాడుతుంది. సద్గురు జగ్గీ వాసుదేవ్ వ్యాఖ్యలను విద్యార్థులకు తెలియజేశారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులందరూ మంచి ఫలితాలను సాధించాలని పాఠశాల కీర్తి ప్రతిష్టతలను నలువైపుల వ్యాపింప చేయాలని సూచించి విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుధామాధురి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఉదయం అల్పాహారం.. మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ఎస్.రాయవరం, మార్చి 13, ప్రభాతవార్త



మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో శుక్రవారం పాయకరావుపేట నియోజకవర్గం యూత్ అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ మరియు గ్రామ సర్పంచ్ కలిగట్ల మాణిక్యం ఆధ్వర్యంలో సుమారు 200 మంది ఉపాధి కూలీలకు అల్పాహారం.మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవికాలం మొదలు కావడంతో ఉపాధి పనిలో అలసట దాహార్తి తీరడం కోసం అల్పాహారం మజ్జిగ ప్యాకెట్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వర రావు, నగిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదుపై "బోడపాటి" సమీక్ష



(నక్కపల్లి, ప్రభాతవార్త)

అత్యంత ప్రతిష్టంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారిగా జరుగుతున్న జనసేన పార్టీ సభ్యత్వ నమోదుపై నక్కపల్లి మండలానికి చెందిన బాధ్యులతో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ గురువారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం తో పాటు పలువురు సాధకులతో సభ్యత్వ నమోదు పై ఫోన్లో చర్చించారు. ఆయనతోపాటు జనసేన పార్టీ నాయకులు పాము గణేష్, ఎలమంచిలి చంద్రరావు, జోగారావు తదితరులు ఉన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించండి

### ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో హాజరయ్యే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు డా.గాదె శ్రీనివాసులు నాయుడు విద్యా ర్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన నక్కపల్లి బాలికలు ఉన్నత పాఠశాలను సంద ర్శించి 10వ తరగతి పరీక్షలకు హాజరువు తున్న విద్యార్థులను ఆశీర్వదించారు. పాఠశాల కు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఉద్యోగ,ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి ని ప్రకటించాలని, త్వరలో పిఆర్సి ని అమలు చేయాలని, సర్వీస్ రూల్స్ అమలకు కృషి చేయాలని, పెండింగ్ లో ఉన్న డియర్ లు విడుదల చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డి.గోపినాధ్, మండల శాఖ అధ్యక్షులు టి.వి.రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయి రాలు శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు ఎ. సత్యవతి, శేషగిరి, గుణవతి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



(అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు, నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రహదారుల నిర్మాణ పనులకు శుక్రవారం పాయకరావు పేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్దండపురం తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్ర బాబ్జి, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు అమలకంటి హరికృష్ణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, హై స్కూల్ చైర్మన్ వెలగా శ్రీను, మాజీ ఉపసర్పంచ్ బొల్లం రమణ, సీనియర్ నాయకులు కీర్తి గోవిందరావు, పేకేటి చిన్న రాజారావు, పొడగట్ల రాజు, జనసేన గ్రామ శాఖ సెక్రటరీ ఆవాల గోవింద్, చంద్రగిరి రమణ, పేకేటి గోవిందరావు, పేకేటి రాము, కుర్ర సూరిబాబు, వెల్లం శెట్టి సోమరాజు, తదితరులు వెంకటేష్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కన్వీనర్ వెంకటేష్ మాట్లాడుతూ, సుమారు యాభై లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఉద్దండ పురం గ్రామంలో సీసీ రహదారుల నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు సుధాకర్ ఉన్నారు.

## రహదారి పనులు ప్రారంభం

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)



మండలంలోని ఉపమాక శివారు సారిపల్లి పాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆశీస్సులతో 25లక్షలు నిధులు మంజూరు కాగా ఆ నిధులతో గ్రామాల్లో ఆరు రోడ్లు నిర్మాణ పనులకు నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి చేతుల మీదుగా ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు కాలంలో ఉపమాక గ్రామ పంచాయతీకి సిమెంట్ రోడ్లు నిమిత్తం కోటి పది లక్షల రూపాయలు, తాగునీటికి సంబంధించి పది లక్షల రూపాయలు మంజూరు చేసిన హోం మంత్రి అనితకి గ్రామ ప్రజలు, నాయకులు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రగడ వీరబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి శ్రీను, టిడిపి నాయకులు ఎలమంచిలి రమణబాబు, ఎలమంచిలి జోగారావు, ఎలమంచిలి శ్రీను, శీరం నూకరాజు, చొప్ప నరసింహమూర్తి, నాగబాబు తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసు, వెంకటప్పారావు, జనసేన నాయకులు ఎలమంచిలి చంద్రరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల కాలనీ ఇండ్లకు శంకుస్థాపన



నక్కపల్లి, ప్రభాతవార్త

పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేటాయించిన ఇండ్ల స్థలాల్లో గృహ నిర్మాణాలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది. ఈ మేరకు మండలంలోని పెద్ద బోధిగలం సమీపంలో ఉన్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో తమ్మయ్యపేటకు చెందిన కొప్పిరెడ్డి కుటుంబీకులు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఘంటా తిరుపతిరావు, సర్పంచ్ తల్లా భార్గవ్ తదితరులు ఉన్నారు.

## వంద పడకల ఆసుపత్రి చేయండి.. అన్ని వసతులు కల్పించండి : సిపిఎం వినతి

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)



నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చి అన్ని వసతులు కల్పించాలని ప్రజలకు అన్ని సేవలు అందుబాటులో తేవాలని సిపిఎం నాయకులు ఆసుపత్రి సూపర్డెంట్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వై.సునీల్ కుమార్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నందు కలసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం. రాజేష్, మండల నాయకులు ఎం. మహేష్ బాబు, కె. కాశీరావు, పి. రమణ తదితరులు ఉన్నారు.




## అక్షర- ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములుకండి: ఎంపీడీవో చైతన్య



'(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలో అక్షర- ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఆదివారం అన్ని గ్రామాల్లో నిర్వహించే చివరి పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో బీ చైతన్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం పై మండల స్థాయి అధికారులకు గ్రామ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేష్, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు ,ఏపీఎం శ్రీనివాసరావు, జ్యోతి ఏపీవో భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ధర్మసాగరంలో ఘనంగా 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్'.. రైతుల ఖాతాల్లోకి నగదు జమ

నర్సీపట్నం-ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం ధర్మసాగరంలో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ. 20,000 చొప్పున ఆర్థిక సాయం అందించే ఈ పథకం మూడవ విడత నిధుల పంపిణీని స్థానికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా రైతులకు లబ్ధిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, వ్యవసాయ పెట్టుబడికి ఈ నగదు రైతాంగానికి ఎంతో ఆసరాగా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ రామారావు, జడ్పీటీసీ రమణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, శ్రీ రంగస్వామి, నర్సీపట్నం మండలం టీడీపీ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, వ్యవసాయ అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అనుమానస్పదస్థితిలో వ్యక్తి మృతి

నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామ శివారులో మామిడి తోటలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఒక వ్యక్తిని గుర్తించారు. వివరాల్లోకి వెళితే షేక్ వల్లి(42), అను వ్యక్తి గుర్తించి దర్యాప్తు ప్రారంభించగా చనిపోయిన వ్యక్తి వేంపాడు చుట్టుపక్కల ప్రాంతాలలో షాపులకు, ఇళ్లల్లో ధూపాలు వేస్తూ జీవనం సాగిస్తున్నట్లు గుర్తించారు. పై ఫోటోలో ఉన్న వ్యక్తి సమాచారం తెలుసుకుంటే బంధువులు వచ్చేంతవరకు 50 పడకల ఆసుపత్రిలో మృతదేహం భద్రపరచడం జరిగిందని పోలీసులు తెలిపారు. వారందరికీ షేర్ చేసి అతని యొక్క రక్త బంధువులు ఉంటే తక్షణమే నక్కపల్లి సిఐకి (94407 96105), ఎస్ఐ (9666370870)కి తెలియజేయవలసిందిగా సూచించారు.

## నూకాంబిక అమ్మవారికి సారే పట్టు వస్త్రాలు సమర్పణ

అనకాపల్లి మార్చి 13, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పద్మశాలి సంఘం నిర్వహణలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకంబిక అమ్మవారికి పద్మశాలీలు సంయుక్తంగా శుక్రవారం అమ్మవారికి చీర సారే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ సంఘ అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడ అయితే వైష్ణవ దేవాలయాలు ఉన్నాయో అక్కడ పద్మశాలీలు చీర సారే పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, తిరుచానూరు పద్మావతి అమ్మవారికి, మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి వారికి అహోబిలం, ఒంటిమిట్ట, నారాయణవనం తదితర ప్రాంతాల్లో అమ్మవారలకు పద్మశాలీలచే పట్టు వస్త్రాలు సమర్పించే క్రమంలో ఈ ప్రాంతంలో కొలువై ఉన్న నూకాంబిక అమ్మవారికి పట్టు వస్త్రాలు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని ఈ క్రియను ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని ఈ సందర్భంగా చెప్పారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తిప్పాన అప్పారావు, గౌరవ అధ్యక్షులు పంపాన సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డి ఈశ్వరరావు ,ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో అనేక ప్రాంతాల నుంచి పద్మశాలీ కుటుంబీకులు పెద్ద ఎత్తున హాజరై 100 మంది దంపతులు పట్టు వస్త్రాలు, చీర సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ పెద్దలు చిల్లపల్లి శ్రీనివాసరావు, అలాగే మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పుల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ బోర్డు సభ్యులు సూరిశెట్టి సూరిబాబు, బల్ల పరమేశ్వరరావు, దేవస్థానం ఈవో అండ్ చైర్మన్ ఆలయ సిబ్బంది పూర్తిగా సహకరించి అందరికీ దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ గడ్డం దివ్యతేజ, కార్యదర్శి సూరిశెట్టి భావన ఋషి,కాకి పైడిరాజు వైస్ ప్రెసిడెంట్ దొడ్డి సూరిబాబు ట్రెజరర్ ఆకుల అప్పారావు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ



పాయకరావుపేట, మార్చి 13, ప్రభాతవార్త

పాయకరావుపేట ఇందిరా కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షలకు ఉపయోగించే పెన్నులు, కంపాస్ బాక్సులు, పెన్సిల్స్ పంపిణీ చేసిన రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడపాటి శ్రీను, పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎమ్మిలి దుర్గాప్రసాద్, టిడిపి నాయకులు బందుల కనకరాజు, పట్టణ టిడిపి కార్యదర్శి వరసాల మురళి స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కాగిత గ్రామానికి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాక

(నక్కపల్లి, ప్రభాతవార్త)



పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నక్కపల్లి మండలం కాగిత గ్రామంలో 14 వతేదీ శనివారం ఉదయం 9గంటలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ పర్యటించనున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్రలో భాగంగా పాల్గొంటారని జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ జి. గోవిందరావు శుక్రవారం తెలిపారు. మండలంలోని కాగిత గ్రామంలోని పెద్ద చెరువులో జరుగుతున్న ఉపాధిపనులను ఆమె పరిశీలిస్తారని, అనంతరం వేతనదార్లు సమస్యలు అడిగి తెలుసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిళతోపాటు రాష్ట్రకిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ప్రభాకరరావు, రాష్ట్రనాయకులు మీసాల సుబ్బన్న, జిల్లా అధ్యక్షుడు బి. శ్రీనివాసరావు, నియోజకవర్గ కన్వీనర్ నారాయణ చక్రవర్తి, కాంగ్రెస్ నాయుకులు పాల్గొంటారన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు

నర్సీపట్నం,మార్చి 13,ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్తబయపురెడ్డి పాలెం గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ధ్వజ స్థంభ ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఈ మేరకు శుక్రవారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. శనివారం ఉదయం 9.02నిమిషాలకు ఈ ధ్వజ స్తంభం ప్రతిష్ఠా మహోత్సవాలు జరగనున్నాయని ఆలయ అధ్యక్షులు రేజేటి ఆదిశేషు, ధర్మకర్త సుర్ల అప్పలనాయుడు తెలిపారు. ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా శనివారం మధ్యాహ్నం 12గంటల నుండి ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ జరుగునని, కావున ఈ ప్రతిష్ఠా మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## నేడు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ..భారీ ఏర్పాట్లు..

### పర్యవేక్షించిన రాష్ట్ర జనసేన నేత "బోడపాటి"



(నక్కపల్లి, ప్రభాతవార్త)

పాయకరావుపేట నియోజకవర్గంలో శనివారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ అంబరాన్ని అంటే విధంగా నిర్వహించేందుకు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు నక్కపల్లిలో జరుగుతున్న ఏర్పాటులను రాష్ట్ర పార్టీ కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్తు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నక్కపల్లి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద మధ్యా హ్నం 3 గంటలకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుం దని చెప్పారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు నక్కపల్లి నుండి అడ్డు రోడ్డు బహిరంగ సభా ప్రాంగణం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని, ప్రతి ఒక్క జనసేన కార్యకర్త ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు శ్రీనివాస కళ్యాణ మండపం రోడ్డు వద్ద కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభ ప్రారంభం అవుతుందన్నారు. ఆయనతోపాటు పాము గణేశ్వరరావు, ఎలమంచిలి చంద్రరావు, జోగారావు ఉన్నారు.

## పండుగలా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

### జనసైనికులకు నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర పిలుపు



నర్సీపట్నం,మార్చి 13,ప్రభాతవార్త

నర్సీపట్నంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర జనసైనికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం ఉత్తరవాహిని వద్ద నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న జరిగే ఆవిర్భావ వేడుకలను నాలుగు మండలాల్లో ఘనంగా నిర్వహించాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిల్లో పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టి పండుగ వాతావరణంలో వేడుకలు జరపాలని కోరారు. పేదలు, అనాథలు, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేదల జీవనంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. పార్టీ స్థాపన నుంచి ఇప్పటివరకు ప్రజల సమస్యలపై అండగా నిలుస్తోందన్నారు. ప్రతి జనసైనికుడు పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమి సభ్యత్వ నమోదు గడువు ఈ నెల 17వ తేదీ వరకు పొడిగించారని, నియోజకవర్గంలో సభ్యత్వ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు తెలిపారు. ఈ సమావేశంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ రేగుబల్ల సాంబమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు మంచి ఫలితాలు సాధించాలని, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి,మార్చి 13, ప్రభాతవార్త



సోమవారం నుండి జరుగునున్న పదో తరగతి పరీక్షలు వెళుతున్న విద్యార్థులందరికీ ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ తన ఆశీస్సులను అందజేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పదో తరగతి విద్యార్థులు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ను కలిసి ఎమ్మెల్యే ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ వారితో మాట్లాడుతూ ధైర్యంగా పరీక్షలు రాయాలని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పరీక్షలు భయపడే విషయం కాదు మీ ప్రతిభను చూపించే మంచి అవకాశం అని, ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాస్తే విజయం తప్పకుండా మీదే అవుతుందని, కష్టపడి చదివిన ప్రతి గంట మీ భవిష్యత్తును బలంగా నిర్మిస్తుందని పట్టుదల క్రమశిక్షణ ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని, శాంతంగా ధైర్యంగా ప్రశ్నలకు సమాధానం రాయండి మంచి ఫలితాలు వస్తాయని, మీ విజయమే మీ తల్లిదండ్రులు గురువులకు గర్వకారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కొటారు నరేష్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటించాలి.. ఎస్ఐ పి రామారావు



గొలుగొండ మార్చి 13 ప్రభాతవార్త

సురక్షితమైన ప్రయాణం కోసం వాహనదారులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని గొలుగొండ ఎస్ఐ పి రామారావు అన్నారు. నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు, రూరల్ సీఐ రావతమ్మ ఆదేశాల మేరకు అటవీ ప్రాంతంలో వాహన తనిఖీలను నిర్వహించారు. కార్లు, ద్విచక్ర వాహ నాలు, భారీ వాహనాలు ప్రతి ఒక్కరూ చట్టం నిర్దేశిం చిన ప్రమాణాలను ఆచరించాలని వాటి ద్వారా సురక్షితంగా గమ్యాలను చేరుకోవచ్చు అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, అలాగే మద్యం సేవించి వాహనాలు నడుపు రాదని, మైనర్ బాలలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. వాహనాలు తనిఖీ నిర్వహిస్తూ మీ సూచనలను ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమం బ్యానర్ ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం నిర్వహించారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీపై ఇంజన్లు పంపిణీ

(నక్కపల్లి ,ప్రభాతవార్త )



మండలంలోని పెద్ద తీనార్ల గ్రామపంచాయతీ దొండవాక గ్రామంలో మెరుగు జగ్గారావు, మెరుగు జగ్గారావు అనే ఇరువురు మత్స్యకారులకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా బోట్స్ ఇంజిన్స్ సబ్సిడీపై మంజూరు కాగా వాటిని కూటమి నాయకులు, ఎంపిటిసి నాగేశ్వరరావు, గోశల తాతారావు, బొంది చిట్టి బాబు, పల్లేటి దేవుడు, బొంది దేవుడు, మైలపల్లి అమ్మోరియా, బొంది మహేష్, ఫిషరీస్ అసిస్టెంట్ కర్రి రమేష్ సమక్షంలో లబ్ధిదారులకి దొండవాక గ్రామంలో శనివారం అందజేశారు.

## పట్టణంలో బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



ఎలమంచిలి ,మార్చి 13, ప్రభాతవార్త

పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థులతో ఎమ్మెల్యే సుందర విజయ కుమార్ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. బాలుర వసతి గృహంలో నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. వసతి గృహాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించారు. మరుగుదొడ్ల శుభ్రత పై వసతి గృహ నిర్వాహకులను ప్రశ్నించారు. అనంతరం వసితిగృహంలోని స్టాకును పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎండి చేపల కేంద్రాన్ని పరిశీలించిన డైరెక్టర్ రావు.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలో (రైతు ఉత్పత్తి దారుల సంస్థ) ద్వారా చేపట్టిన ఏంటి చేపల ఉత్పత్తి కేంద్రాలను బలోపేతం చేసేందుకు శనివారం ఫిషరీస్ డైరెక్టర్ రావు, మండల స్పెషల్ ఆఫీసర్ విజయ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా బోర్డు ఆఫ్ డైరెక్టర్ వ్యాపారస్తులతో ముఖాముఖిగా మాట్లాడారుముఖ్యంగా ఎండి చేపలు కొనుగోలు చేసి ప్రాసెసింగ్ ప్యాకింగ్ విధానంపై అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు పూర్తిస్థాయిలో వివరాలను డైరెక్టర్‌కు తెలియజేశారు.

## నూకాంబిక అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు



ఎస్.రాయవరం మార్చి 13 ప్రభాత వార్త

మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నూకంబిక అమ్మవారు ఆలయంలో శుక్రవారం నిర్వహణ అధికారి బొమ్మకంటి మురళి మరియు దేవాదాయ ధర్మదాయ శేఖ సిబ్బంది ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు.హుండీ ఆదాయం1.28,936 రూపాయలు ఆదాయం వచ్చిందని నూకంబిక అమ్మవారి ఉత్సవకమిటీ చెర్మన్ దుబాసి రమేష్ తెలియజేశారు.

## గురు భవానీ నానాజీకి మాతృవియోగం



(అడ్డు రోడ్డు ,ప్రభాతవార్త)

ఆల్ ఇండియా భవానీ దీక్షా ఛారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ గురుభవానీ తంగెళ్ల నానాజీకి మా తృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి తంగెళ్ల నూకరత్నం (64) అనారోగ్యంతో నక్కపల్లి మండలం సీహెచ్ఎల్ పురం గ్రామంలోని స్వగ్రామంలో శుక్రవారం ఉదయం మరణించారు. ఆమె మృతికి పలువురు గ్రామపెద్దలు, అనేక ప్రాంతాలకు చెందిన గురుభవానీలు సంతాప, సానుభూతిని వ్యక్తం చేశారు. నానాజీ, శ్రీనివాసరావు సోదరులను పలువురు పరామర్శించారు.సీహెచ్ఎల్ పురంలో శుక్రవారం ఆమె అంత్యక్రియలు జరిగాయి.

## టీవీలకు అతుక్కుపోయిన రైతులు

(అడ్డరోడ్డు, ప్రభాతవార్త)



భారత ప్రధానమంత్రి చేతుల మీదుగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 22వ పిఎం కిసాన్ నిధులు 2000 3వ విడత అన్నదాత సుఖీభవ రూ.4000 రైతుల ఖాతాలో జమ కార్యక్రమాన్ని సచివాలయాల్లో శనివారం ఉదయం రైతులు వీక్షించారు.రైతులకు సంవత్సరానికి రూ.20,000 పెట్టుబడి సాయంలో భాగంగా ఆఖరి విడత నిధులు జమ చేయడం జరుగుతుందని జిల్లా జనసేన పార్టీ సహాయ కార్యదర్శి అప్పలరాజు రైతులకు వివరించారు. కార్యక్రమంలో కురందాసు సింహాచలం, దేవర సత్తిబాబు, దేవర రామకృష్ణ, రైతులతో పాటు అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

### మహిళలకు చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలి.. ఎస్సై సావిత్రి



ఎలమంచిలి మార్చి 13 ప్రభాతవార్త

పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఇందిరాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో కొండలరావు, పట్టణ ఎస్సై సావిత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై సావిత్రి మాట్లాడుతూ మహిళలు నేటి సమాజంలో అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని, పురుషులకు దీటుగా ఇంటి సంపాదనలో కూడా తమ వంతు కృషి చేస్తున్నారని అన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చట్టాలపై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగనవాడి టీచర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మాకవరపాలెం మార్చి 13 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం దాలింపేట మెయిన్ రోడ్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఈమేరకు శుక్రవారం మధ్యాహ్నం ఎస్.రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన దిలీప్ కుమార్(19) ద్విచక్ర వాహనంపై నర్సీపట్నం వెళుతుండగా సంఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనంపై వెలుతున్న దిలీప్ కుమార్ ను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. నర్సీపట్నం-మాకవరపాలెం మెయిన్ రోడ్డుపై జరిగిన సంఘటనలో దిలీప్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని స్థానిక ఎస్సై దామోదర్ నాయుడు సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం

### అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకంలో మూడో విడత విడుదల



అనకాపల్లి మార్చి 13 (ప్రభాతవార్త)

రైతే రాజు కావాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక గుండాల జంక్షన్ లో ఉన్న ఆర్ ఏ ఆర్ ఎస్ నందు వ్యవసాయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ సహాయ సంచాలకులు అనకాపల్లి వారిచే శుక్రవారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రైతన్న మీకోసం 2025-26 మూడో విడత పంపిణీ కార్యక్రమానికి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్, ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ని, వ్యవసాయ యంత్రాలను పరిశీలించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గౌహతి నుండి లైవ్ ప్రసంగానే వీక్షించి తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గన్నవరం నుండి లైవ్ ప్రసంగం వీక్షించారు. రామకృష్ణ మాట్లాడుతూ రైతే రాజు కావాలని అని కొనియాడారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమం చేయబడుతూ, రైతులకు ఒక ఆధారం చూపించాలని ఉద్దేశంతో ఎన్నికల ముందు ఏదైతే వాగ్దానం చేశారో రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా సరే ప్రతిష్టాకరంగా ఈ కార్యక్రమం చేపడుతున్నారు అన్నారు. సూపర్ 6 లో భాగంగా అన్ని కార్యక్రమంలో నెరవేస్తున్న సందర్భంలో ఈ కార్యక్రమం కూడా నెరవేరుస్తున్నారు అంటూ రైతులకు అండగా ఈ ప్రభుత్వం నిలబడుతుంది అన్నారు. సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14000 రూపాయలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు కలిపి సంవత్సరానికి 20000 చొప్పున ఆర్థిక సహాయం రైతులు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్రగవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర , బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , డీసీఎంఎస్ చైర్మన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఇతర సంస్థల చైర్మన్లు, వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రఖ్యాత సంస్థల ఉద్యోగాలకు ఎస్‌జిఏ విద్యార్థుల ఎంపిక

ఎలమంచిలి, మార్చి 13, ప్రభాతవార్త



పట్టణంలోని స్థానిక శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)కు చెందిన 17 మంది విద్యార్థులకు విశాఖపట్నం ప్రభుత్వ మహిళా కళాశాలలో జరిగిన మెగాజాబ్ మేళాలో ఉద్యోగాలు లభించాయి. దీనిలో ప్రఖ్యాత సంస్థలైన యొకహోమ,మిరాకిల్ సాఫ్ట్వేర్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, అపోలో వంటి ప్రముఖ సంస్థలలో విద్యార్థులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డా.ప్రేమ చంద్రశేఖర్ అభినందించారు. ఈ సందర్భంగా ఈ నియామకాలు లభించడానికి కృషిచేసిన కళాశాల జెకే సి కోఆర్డినేటర్, ఫిజిక్స్ అధ్యాపకులు కె వెంకన్న, జెకెసి మెంటార్ మార్టిన్ ,కెమిస్ట్రీ అధ్యాపకులు వెంకటేశ్వరరావులను అభినందించారు. కళాశాల విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి పెద్ద పీట

అనకాపల్లి రూరల్ మార్చి 13 (ప్రభాత వార్త)



కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యత కల్పిస్తుందని అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసన సభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. 83వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జీ బొద్దపు ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ 82,83 వార్డులకు చెందిన 19మందికి 9లక్షల 62వేల రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు.వారికీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం,అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అని అన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో మంచి సంస్కరణలు తీసుకువస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు పారుస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర ,82, 83వ వార్డుల టీడీపీ ఇంచార్జీలు పోలారపు త్రినాధ్, బొద్దపు ప్రసాద్,82, 83వ వార్డుల టీడీపీ అధ్యక్షులు దాడి జగన్, యాంద్ర రామకృష్ణ, 84వ వార్డు టీడీపీ అధ్యక్షులు తలారి లక్ష్మి ప్రసాద్,టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ జనసేన బీజేపీ పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

## పరీక్షలంటే భయం వద్దు.. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి: కలెక్టర్ విజయకృష్ణన్

యలమంచిలి, మార్చి 13, ప్రభాతవార్త



పరీక్షలు అనేవి విద్యార్థులు నేర్చుకున్న జ్ఞానాన్ని పరీక్షించడానికి మాత్రమేనని, అవి జీవితాన్ని నిర్ణ యించే చివరి అవకాశాలు కావని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. శుక్రవారం యలమంచిలి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) విద్యార్థులతో నిర్వహించిన ప్రత్యక్ష ముఖాముఖి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పదో తరగతి ప్రభుత్వ పరీక్షల కు సిద్ధమవుతున్న విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ విజయకృష్ణన్ స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఒత్తిడి లేని చదువే విజయానికి మార్గం అని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు పరీక్షల పట్ల భయాం దోళనలు, ఒత్తిడి వీడాలని సూచించారు. కేవలం ర్యాంకులు, అత్యధిక మార్కుల కోసం పాకులాడకుండా, మీలోని నైపుణ్యాన్ని గుర్తించి, కష్టపడి చదవడంపైనే దృష్టి పెట్టాలని హితవు పలికారు. మీ కష్టాన్ని నమ్ముకోండి, ఫలితం దానంతట అదే వస్తుంది అని విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, మీరు ఒక నిర్ణీత సమయంలో ఎంత సమాచారాన్ని గుర్తుంచుకోగలరు? దాన్ని పేపర్ మీద ఎంత స్పష్టంగా ప్రెజెంట్ చేయగలరు? మీ ప్రిపరేషన్‌ను ఎలా ప్లాన్ చేసుకున్నారు? అనే విషయాలను మాత్రమే పరీక్షలు కొలుస్తాయి.మీలో ఉన్న సృజనాత్మకత, మీ నాయకత్వ లక్షణాలు, కష్టాల్లో ఉన్నప్పుడు మీరు స్పందించే తీరు, మీ జీవితంలోని అసలైన ప్రతిభను పరీక్షలు ఎప్పటికీ కొలవలేవు. అందుకే మనం మొదట మన మెదడులో ఉన్న పరీక్ష అంటే భయం అనే పాత ప్రోగ్రామింగ్‌ను బ్రేక్ చేయాలి. పరీక్షను ఒక గండంలా కాకుండా, ఒక అవకాశంగా చూడటం అలవాటు చేసుకోవాలి.పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు.

### ప్రణతి ధీమా -- మండల్ ఫస్ట్ సాధిస్తాననే నమ్మకం

ఈ లైవ్ ఇంటరాక్షన్‌లో భాగంగా పాఠశాలకు చెందిన ఎ.ప్రణతి అనే విద్యార్థిని కలెక్టర్‌తో నేరుగా మాట్లాడారు. తమ పాఠశాల నుండి ఈ ఏడాది అత్యధిక మార్కులు సాధించి, మండల స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలుస్తానని, అలాగేలో సీట్లను కూడా అధిక సంఖ్యలో సాధించి యలమంచిలి జిల్లా పరిషత్ పాఠశాల పేరు నిలబెడతామని కలెక్టర్‌కి మాట ఇచ్చారు. విద్యార్థిని ధైర్యాన్ని చూసి కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల, ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు. విద్యార్థులందరికీ పరీక్షల కిట్‌లను శుభాకాంక్షలను అందజేయడంతో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది.

## అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

(అచ్చుతాపురం మార్చి 13 ప్రభాతవార్త)



మండల కేంద్రంలో ఉన్న ఏపీఐఐసీ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో ఎలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు, కాలువలు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ ఇతర మౌలిక వసతులన్నీ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు స్పందించాలని సూచించారు, ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి ఆర్డీవో రమణ, విఎమ్ఆర్డిఏ, పంచాయతీరాజ్, ఏపీఈపీడీసీఎల్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులు, రోడ్డు కాంట్రాక్టర్లు, పోలీసులు పాల్గొన్నారు, సమీక్ష అనంతరం అచ్యుతాపురం కూడలి వద్ద ఫ్లైవర్, రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి ప్రజలు రాకపోకలకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను కోరారు,

## వివక్షత చూపకుండా అభివృద్ధికి సహకరించారు..

### ఎమ్మెల్యే కొణతాల, మేయర్ పీలాకు వైసిపి కార్పొరేటర్ సునీత జాని ప్రశంసలు వెల్లువ



అనకాపల్లి మార్చి 13 (ప్రభాతవార్త)

ప్రతిపక్ష వైసిపి కీలక నేతలను 82వ వార్డ్ కార్పొరేటర్‌గా తన వీడ్కోలు కార్యక్రమానికి ఆహ్వానించారు. అయితే ఈ కృతజ్ఞత సభలో సంబంధిత వార్డ్ కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు ప్రస్తుతం అధికారంలో ఉన్న జనసేన ఎమ్మెల్యే రామకృష్ణ, తెలుగుదేశం పార్టీకి చెందిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావులు తాను ప్రతిపక్ష వార్డు కార్పొరేటర్ అయినప్పటికీ ఎటువంటి వివక్షత చూపకుండా తమ వార్డులో పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారని ఆయన సభా ముఖంగా కొనియాడి తన విజ్ఞతను చాటుకున్నారు. ఇదే వేదికపై వైసీపీకి చెందిన నగర మాజీ మేయర్ హరి వెంకట కుమారి తన వార్డు పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించారు అంటూనే అధికార పక్ష ఎమ్మెల్యే రామకృష్ణ తో సుదీర్ఘకాలంగా తన కున్న రాజకీయ అనుబంధాన్ని, తాను ఉనికిని సాధించడంలో ఆయన అందించిన ప్రోత్సాహాన్ని పలుమార్లు కొనియాడి తన కృతజ్ఞత భావాన్ని రుజువు చేసుకున్నారు. జానకిరామరాజు సతీమణి వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత సైతం నగర మేయర్ పిలా శ్రీనివాసరావు తన వార్డు పరిధిలో పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి పనులకు నిధులు విడుదలలో అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంలో మంత్రి హోదాలో గుడివాడ అమర్నాథ్, పార్లమెంటు సభ్యుని హోదాలో బివి సత్యవతి రాజకీయంగా అందించిన ప్రోత్సాహాన్ని గుర్తు చేసు కున్నారు. ప్రధానంగా 82 వార్డును గత పార్లమెంట్ సభ్యులు బీవీ సత్యవతి దత్తత తీసుకొని పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి పనులు చేపట్టారని వార్డ్ కార్పొరేటర్ సునీత జానకిరామ్ రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. సహజంగా ప్రతిపక్ష పార్టీకి చెందిన వైసీపీ సభలో అధికార పక్షం నేతలపై నిందలు మోపడానికే పరిమితమై సభలు జరుగుతుంటాయి. కానీ అందుకు భిన్నంగా 82 వ వార్డు కర్పొరేటర్ సునీత జానకిరామరాజు పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమం కేవలం వైసిపి కీలక నేతలు పార్టీ శ్రేణులు తో నిర్వహించినప్పటికీ జనసేన పార్టీ ఎమ్మెల్యే రామకృష్ణ అందించిన సహకారం సైతం ప్రస్తావిస్తూ కృతజ్ఞతలు తెలపడం ద్వారా పట్టణ వైసిపి అధ్యక్షులు వార్డ్ కార్పొరేటర్ జానకిరామరాజు తన విజ్ఞతను చాటుకున్నారు.

## జీవీఎంసీ నిధులతో మల్టీపర్పస్ కమిటీ హాల్ శంకుస్థాపన చేసిన గాజువాక ఎమ్మెల్యే పల్లా



అగనంపూడి ప్రభాత వార్త

జీవీఎంసీ 85 వ వార్డు లేమర్తి గ్రామంలో జీవీఎంసీ నిధులతో 48 లక్షలు నిర్మిస్తున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌కి గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గనే సుందరగా తీర్చిదిద్దరమే తన ధ్యేయమని అన్నారు. అనంతరం హై స్కూల్ కార్పొరేటర్ వరలక్ష్మి ప్రసాదు సొంత నిధులతో ఏర్పాటుచేసిన సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు దుల్ల రామనాయుడు, గౌర సోమశేఖర్, బలి రెడ్డి సత్యనారాయణ, అట్టా సన్యాసి అప్పారావు, దాసరి ఆదిత్య, డాక్టర్ తాతాజీ బండారు చందు రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

మాకవరపాలెం మార్చి 13 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పెద్దిపాలెంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో కుమ్మరి వృత్తి వారిని ఘనంగా సత్కరించారు. జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు ప్రముఖ వైద్యులు కిల్లాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో మొల్ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ కవయిత్రి మొల్లను కుమ్మరి మల్లమాంబ అని కూడా పిలుస్తారు అన్నారు. తెలుగు భాషలో రామాయణాన్ని రచించి సామాన్యులకు అర్థమయ్యే రీతిలో కావ్యానందించిన కవిత్రి మొల్ల ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీను మాట్లాడుతూ కవయిత్రి మొల్ల మాటల్లో మట్టి మన సంస్కృతి, మట్టి మన జీవనం, ఇటువంటి మట్టిని కళగా మార్చి సమాజానికి అవసరమైన వివిధ పాత్రలను తయారుచేసి అందించిన గొప్ప సాంప్రదాయ వృత్తి కుమ్మరి వృత్తి అన్నారు. సంస్కృతి జీవన విధానంతోనే కుమ్మరి వృత్తుల పూర్వీకులకు ఆ గౌరవం దక్కేదన్నారు. కవయిత్రి జయంతి సందర్భంగా కుమ్మరి వృత్తిలో మట్టి పాత్రను తయారు చేసిన అనుభవజ్ఞులైన కళాకారులను సత్కరించు కోవడం అంటే మనల్ని మనమే సత్కరించుకోవడం అన్నారు. కార్యక్రమంలో ఓబీసీ అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కాకరపల్లి సుబ్రహ్మణ్యం, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదారి శ్రీధర్, జిల్లా యువ మార్చా నాయకులు ఆంజనేయ మూర్తి, బిజెపి నాయకులు రుత్తల జమ్మిలు, బిజెపి సీనియర్ నాయకులు గాదే శ్రీనివాస్, బోలెం శివ, పెద్దిపాలెం మాజీ సర్పంచ్ బోలెం సన్నిబాబు, గ్రామ పెద్దలు చిటికెల శివరామకృష్ణ (బాబు) రుత్తల నానాజీ, పాల్గొన్నారు.



## సబ్సిడీపై ఇంజన్లు పంపిణీ

(నక్కపల్లి ,ప్రభాతవార్త )

మండలంలోని పెద్ద తీనార్ల గ్రామపంచాయతీ దొండవాక గ్రామంలో మెరుగు జగ్గారావు, మెరుగు జగ్గారావు అనే ఇరువురు మత్స్యకారులకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా బోట్స్ ఇంజిన్స్ సబ్సిడీపై మంజూరు కాగా వాటిని కూటమి నాయకులు ఎంపిటిసి నాగేశ్వరరావు, గోశల తాతారావు, బొంది చిట్టి బాబు, పల్లేటి దేవుడు ,బొంది దేవుడు, మైలపల్లి అమ్మోరియా, బొంది మహేష్, ఫిషరీస్ అసిస్టెంట్ కర్రి రమేష్ సమక్షంలో లబ్ధిదారులకి దొండవాక గ్రామంలో శనివారం అందజేశారు.

14- 3 pg 9 sat.qxd:14- 3 pg 9 sat.qxd 1/1/02 6:24 AM Page 1



# మోడరన్ లుక్ తెచ్చే తెలుపు



తెలుపుకి మించిన క్లాసీ కలర్ లేదంటే కాదనీ చెప్పలేం. వేసవిలో చల్లదానన్ని ఇస్తుంది. తెలుపు డ్రెస్‌కి కాంట్రాస్ట్‌గా రంగుల చున్నీని జత ,చేస్తే అందంగా ఉంటుంది. తెలుపుకి ఏ రంగైనా నప్పేస్తుంది. ఒకే రంగు ముదురు చున్నీనైనా ఎంచుకోవచ్చు. హరివిల్లు వర్ణాలన్నీ చుట్టేసినట్లుగా భిన్న రంగుల వేళవింపుతో ఉన్నవైనా జత చేసుకోవచ్చు. పేస్టల్ రంగులవి ఎంచుకుంటే మోడరన్ లుక్‌నీ తెచ్చేసుకోవచ్చు.





ఫ్యాషన్ ఫ్యాషన్

# ప్లాస్టిక్‌ని రీసైకిల్ చేస్తూ మహిళలకు ఉపాధి..



మహిళల సంపాదన... తన కుటుంబం లోనే కాదు, సమాజం లోనూ సానుకూల మార్పులు తెస్తుంది. వాళ్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందంటారు రూప్ జ్యోతి సైకియా గోగోయీ. దానికోసం ఆమె 'విలేజ్ వీవ్స్' సంస్థను ప్రారంభించి ప్లాస్టిక్ ని రీసైకిల్ చేస్తూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తు_న్నారు. పర్యావరణ కాలుష్యానికి ముఖ్య మనం వాడే ప్లాస్టిక్ ఈ కాలుష్యాన్ని తగ్గించడానికి ఎన్ని నిబంధనలు వచ్చినా దీని వినియోగం మాత్రం ఆగడం లేదు. పర్యటక ప్రాంతాలైతే చెప్పనక్కర్లేదు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ గుట్టలుగా పేరుకుని ఉంటుంది. ఇవి మూగజీవాల ప్రాణాలను తీస్తున్నాయంటారు రూప్ జ్యోతి. కాజీరంగా నేషనల్ పార్క్... ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది పార్క్ నిత్యం పర్యటకుల తాకిడి ఎక్కువ. దాంతో ఈ ప్రాంతం పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ సంచులు, సీసాలు, ఆహార పదార్థాల కవర్లతో నిండిపోయేది. ఈ కాలుష్యాన్ని కట్టడి చేయాలనుకున్నారు రూప్ జ్యోతి. అందుకోసం పార్క్ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి రీసైకిల్ చేసి గృహోపకరణాలు తయారుచేస్తున్నారు. దీనికోసం 2004లో విలేజ్ వీవ్స్ ప్రారంభించి, గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. మొదట్లో ప్లాస్టిక్‌తోనే వస్తువులు చేయాలనుకున్నా. కానీ కుదరలేదు. దాంతో ప్లాస్టిక్ కాటన్ దారాలు కలిపి తయారుచేశా. పార్క్ సహా పలు ప్రాంతాలని వ్యర్థాల్ని సేకరించడం మొదలు పెట్టా. చుట్టుపక్కల ప్రాంతాలని మహిళలకూ దీన్ని నేర్పించా. ఇక్కడి మహిళలు చిన్నప్పటి నుంచీ చేతివృత్తులను నేర్చుకుంటారు. దాదాపు అందరి ఇళ్లల్లోనూ మగ్గం ఉంటుంది. వెదురుతో అలంకరణ వస్తువులు, చేనేత వస్త్రాలు తయారుచేస్తారు. దాంతో తొందరగానే ఈ పనిని నేర్చుకున్నారు. ప్రస్తుతం సుమారు 35గ్రామాల్లో 2వేల మందికి పైగా వీటిని తయారుచేస్తూ ఉపాధి పొందుతున్నారు. సంప్రదాయ పద్ధతిలో దారాన్ని ప్లాస్టిక్‌తో కలిపి అల్లుతాం. కాబట్టి ఎక్కువ రోజులు మన్నుతాయి. కానీ, మా వాళ్లకి విదేశీ పర్యటకులతో మాట్లాడటం వచ్చేది కాదు. దాంతో అమ్మకాలు తక్కువగా జరిగేవి. అందుకే కాజీరంగా హాట్ అనే ఆన్‌లైన్ యాప్ మొదలుపెట్టాం. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో మా ఉత్పత్తులను అమ్ముతాం. పార్క్ పర్యటకుల తాకిడి ఎక్కువ ఉన్నప్పుడు మేము నెలకు రూ.25వేలు వరకూ సంపాదిస్తాం. ప్రస్తుతం విదేశాల్లోనూ మా వస్తువులకి డిమాండ్ పెరిగింది. మా విలేజ్ వీవ్స్ సంస్థని మరింత విస్తరించి ప్లాస్టిక్ వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. అదే నా లక్ష్యం అంటారు రూప్ జ్యోతి

# జ్ఞానుల హృదయం



ఆశ్రమంలో తన చుట్టూ ఉన్న భక్తులతో అనేక ఆధ్యాత్మిక విషయాలను పంచుకునేవారు రమణ మహర్షి. ఒక సందర్భంలో రమణులు.... సాధారణ వ్యక్తులకు హృదయం ఎడమ వైపున ఉంటుంది. కానీ జ్ఞానులకు కుడి వైపున ఉన్నట్లు గ్రహించాను. అష్టాంగ యోగం, శీతోపనిషత్తులు దీనికి ప్రామాణికం. జ్ఞానులకు కుడి వైపున ఉండే హృదయాన్ని చేతనా హృదయం అంటారు. చిన్నారులను మీరెవరని అడిగితే.. ఛాతీ కుడి వైపున చేతిని తాకించి తమ పేరు చెబుతారు. పిల్లలు దైవ సమానులు, వాళ్ల మనోహృదయం కుడివైపునే ఉంటుందన్నమాట. ఆధ్యాత్మిక విషయాలు అర్థం చేసుకోవాలంటే ప్రామాణిక గ్రంథాలను అధ్యయనం చేయాలి. ఆయా వస్తువుల అంతర్‌దృష్టితో పరిశీలించి, స్వానుభవంతో పరిశీలించాలి. పెద్దలతో చర్చించాలి. అప్పుడే మనం గ్రహించిన విషయాల్లో ఎంత నిజం ఉందో స్పష్టమవుతుంది. ఎందరో పెద్దలు 'నిన్ను నువ్వు తెలుసుకో' అన్నారు. నేను అనే భావం ఎక్కడ పుట్టిందో అదే హృదయం. నేను అనేది అహాన్ని సూచించే పదంగా పండితులు చెబుతున్నారు. కానీ అదే పదాన్ని 'నేను అనే అహమే బ్రహ్మ స్వరూపం' అని బృహదారణ్యక ఉపనిషత్తు గుర్తించింది. జగద్గురు ఆదిశంకరాచార్యులు 'అహం బ్రహ్మాస్మి' అన్నారు. ఈ సందర్భంలో హృదయాన్ని ఆత్మ స్వరూపం అనాలి. సూర్యుడు రాత్రి వేళ తన వెలుగును చంద్రుడికి ఇచ్చి ప్రకాశింపజేస్తున్న రీతిలో హృదయమనే సూర్యుడి కాంతి మనసనే చంద్రుణ్ణి ప్రకాశింపచేస్తోంది. మనసులో భేద భావాలు ఉంటే జనన మరణ చక్రం కొనసాగుతూనే ఉంటుంది. అలాంటి వ్యత్యాసాలు లేని జ్ఞానులను మోక్షం వరిస్తుంది. మనసుకు భేద బుద్ధి ఉంది కానీ హృదయానికి ఉండదు. అందుకే అది అన్ని శరీర భాగాలకూ సమ దృష్టితో రక్తాన్ని అందిస్తోంది. భేద బుద్ధి కలిగిన మనసును హృదయంలో లయం చేస్తే భగవత్ సాక్షాత్కారమవుతుంది అంటూ వివరించారు. □

# రాగి పాన్‌కేక్



రాగిపిండి: ఒక కప్పు, మైదా: అర కప్పు, కరిగించిన వెన్న: పావు కప్పు, బేకింగ్ పౌడర్: ఒక టీస్పూన్, బేకింగ్ సోడా: చిటికెడు, గుడ్లు: రెండు, చక్కెర: అర కప్పు, పాలు: అర కప్పు, ఉప్పు: చిటికెడు, వెనిలా ఎసెన్స్: నాలుగు చుక్కలు, తేనె: రెండు టేబుల్ స్పూన్లు.

తయారీ విధానం: ఒక గిన్నెలో రాగిపిండి, చక్కెర, మైదా, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, గుడ్లు, పాలు, ఉప్పు, ఎసెన్స్ వేసి బాగా కలపాలి. కరిగించిన వెన్న కూడా జోడించి మరోసారి కలిపి పది నిమిషాలు పక్కన పెట్టాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి కొద్దిగా వెన్నవేసి వేడయ్యాక పిండ మిశ్రమం వేసి సన్నని మంటపై రెండువైపులా కాల్చుకోవాలి. వాటి పైనుంచి తేనె వేసుకుంటే వేడివేడి రాగి పాన్ కేక్స్ సిద్ధం. □

ఆరోగ్య భాగ్యం

# పికా రుచులు

ఇదొక ఆహార రుగ్మత. అబ్‌నార్మల్‌గా ఏదైనా తినకూడని వాటిని తినాలనిపించడాన్ని పికా అంటారు. ఇది ఒక మెంటల్ హెల్త్ కండీషన్‌గా 38.3% మందిలో అన్ని వయస్సుల వారిలో కన్పిస్తుంది. ఇది ఎక్కువగా 6 సంవత్సరాల లోపు పిల్లల్లో (22.6%), గర్భిణీలో (33%) కన్పిస్తుంది. ఇది తాత్కాలికంగా కొందరిలో ఉంటే, మరికొందరిలో పర్మనెంట్‌గా ఉంటుంది.

**కారణాలు :** దీనికి సరైనప కారణం తెలియదు. ఐరన్ కాల్షియం, జింక్, విటమిన్ల లోపం, పోషకాహార లోపం, ఎదుగుదల లోపం ఉన్న జెనిటిక్ ప్రాబ్లమ్స్‌తో బాధపడేవారు, కడుపులో కొంకి పురుగులు, మలి పురుగులున్న సికిల్‌సెల్ డిసీజ్, ఆటిజమ్, బుద్ధి మాంద్యత, అబ్సెసిల్ కంపలిసవ్ డిస్ ఆర్డర్ ఉన్న అధిక వత్తిడి, ఆందోళన, డిప్రెషన్ మానసికంగా దెబ్బతినడం కుటుంబ సమస్యలున్న తల్లిదండ్రుల నిర్లక్ష్యం, పిల్లల్ని తిట్టడం, పిల్లల పట్ల కేర్ లేకపోవడం కొందరు కుతూహలంతో, ఎంజాయ్ కోసం, కోపంతో తింటారు. ఆరోగ్యానికి హానికరమైన, ఎలాంటి పోషకవిలువలు లేని వాటిని తినేదాన్ని బట్టి వివిధ పేర్లతో పిలుస్తారు.

1. జియో పేజియా: నేలపై ఉన్న దుమ్ము, సుద్ద, ఇసుక, బురద తినడం.
2. పాగోపేజియా : ఐస్, ఐస్ గడ్డలు, ఐస్ వేసిన ఐటమ్స్ తినడం. ఇది ఐరన్ లోపనం ఉన్న రక్త హీనత ఉన్నవారిలో వస్తుంది.
3. అమైలోపేజియా : బియ్యం, పాస్తా. పిండి తినడం బలపాలు ఇది పెద్దవారిలో, వాసపు, ఇన్ఫెక్షన్స్‌ని బట్టి, ప్రోస్టేట్ గ్రంధి వాపుని బట్టి ఉంటుంది.
4. ట్రైకోపేజియా : వెంట్రుకలు, దారాలు, ఊలు, నూలుపోగులు తినాలనిపించడం
5. పాపిరోపేజియా : పేపర్స్, పుస్తకాలు చించి తినడం
6. మెటల్లో పేజియా : పెయింట్స్, మెటల్స్, మేకులు విరిగిన ఆటబొమ్మలు, స్క్రూలుతినడం.
7. లిథోపేజియా: బియ్యంలో మట్టి పెడ్డలు, రాళ్ళు తినడం.
8. హైలోపేజియా : గ్లాసు ముక్కలు, గాజు ముక్కలు తినడం.
9. ఎక్స్‌లోపేజియా: జంతువుల, మనుష్యుల మలాన్ని మలం ఉండల్ని తినడం.
11. యూరోపేజియా : జంతువుల, మనుష్యుల మూత్రాన్ని తాకి నోట్లో పెట్టుకొని చప్పరిచడం, త్రాగడం. వంటి అనేక అసహజమైన ప్రేరేపణల వల్ల తినడం జరుగుతుంది.

ఇవేగాక సోప్స్, టూత్‌పేస్టులు, పౌడర్స్, బటన్స్, గుండీలు గడ్డి, చెట్ల ఆకులు సిగరెట్ పీకలు బూడిద, బొగ్గు, కాఫీ గింజలు, టీపొడి , తేయాకు, చాక్‌పీసులు, ముగ్గురాళ్ళు ఎగ్ పెంకులు, బట్ట పీలికలు, రబ్బరు ప్లాస్టిక్ ముక్కలు దారం ఉండల్ని నమలడం, పెన్సిల్స్, క్రేయాన్స్. పెన్నులు, ఇంక్, పెయింట్స్, బ్రష్‌లు తినడం వంటివి అనేకం చేస్తుంటారు.



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

# 'పెద్ది' డాల్బీ సినిమాస్ ఫార్మెట్‌లో ఏప్రిల్ 30న రిలీజ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పాన్‌ఇండియా యాక్షన్ డ్రామా పెద్ది పోస్ట్‌ప్రొడక్షన్, ప్రమోషనల్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. బుచ్చి బాబు సనా దర్శకత్వంలో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం మరో ప్రత్యేకతను సొంతం చేసుకుంది. ఈ చిత్రం అత్యాధునిక డాల్బీ సినిమాస్ ఫార్మెట్‌లో కూడా విడుదల కానుంది. రామ్ చరణ్ మాస్ రగ్గడ్ అవతార్‌ను డాల్బీ సినిమాస్ ఫార్మెట్ లో చూడడం ప్రేక్షకులకు మరింత గ్రాండ్ ఎక్స్ పీరియన్స్ అందించనుంది. పెద్ది వంటి భారీ యాక్షన్, ఎమోషన్ కలిగిన సినిమాను డాల్బీ సినిమాస్ లో చూడడం ప్రేక్షకులకు పూర్తిగా లీనమయ్యే అనుభూతిని ఇవ్వనుంది.ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్‌లో రామ్ చరణ్ రగ్డ్ అవతార్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. చేతిలో బ్యాట్ పట్టుకుని, ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్న ఆయన క్యారెక్టర్ సినిమాలో పవర్‌ఫుల్ యాక్షన్‌ను సూచిస్తోంది. ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. పెద్ది ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం క్రియేట్ చేస్తోంది. పెద్ది ఫస్ట్ షాట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఎఆర్ రెహమాన్ అందించిన సౌండ్‌ట్రాక్స్ మెగా చార్ట్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. చికిరి చికిరి, రైరై రా రా పాటలు వరల్డ్ వైడ్ వైరల్ అయ్యాయి.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' 'కాలరే ఎత్తరా' పాట విడుదల



'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఆ ఉత్సాహాన్ని మరింత పెంచుతూ తాజాగా చిత్రబృందం మూడో గీతం 'కాలరే ఎత్తరా'ను విడుదల చేసింది. గురువారం సాయంత్రం అభిమానుల కోలాహలం నడుమ హైదరాబాద్ లోని మైత్రి విమల్ థియేటర్ లో ఈ గీతావిష్కరణ వేడుక వైభవంగా జరిగింది. కాలరే ఎత్తరా' పాట విడుదలతో సినిమాపై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. భారీ స్థాయిలో రూపొందించిన ఈ పాటలో భారీ సెట్‌లు, కట్టిపడేసే విజువల్స్, రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ అద్భుతమైన సంగీతం, రామ్ మిర్యాల ఉత్సాహ భరితమైన గానం, కాసర్ల శ్యామ్ శక్తివంతమైన సాహిత్యం కలిసి.. సినిమా యొక్క మాస్ అప్పీల్‌ను ప్రతిబింబించేలా గొప్పగా ఉంది ఈ గీతం.'కాలరే ఎత్తరా' గీతావిష్కరణ కార్యక్రమంలో దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ.. "పవన్ కళ్యాణ్ తో సినిమా అనగానే కథ కూడా వినకుండా సినిమా చేయడానికి అంగీకరించిన రాశి ఖన్నాకు ముందుగా కృతజ్ఞతలు. ఈ పాటలో కూడా కళ్యాణ్ గారితో కలిసి అద్భుతంగా డ్యాన్స్ చేశారు రాశి. 1500-2000 మందితో భారీస్థాయిలో ఈ పాటను తెరకెక్కించాం.నిర్మాత రవిశంకర్ యలమంచిలి మాట్లాడుతూ.. "ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా చాలా బాగా వచ్చింది. ఖిగబ్బర్ సింగ్ఖి స్థాయికి తగ్గకూడదనే కసితో దర్శకుడు హరీష్ శంకర్ ఈ సినిమాని తెరకెక్కించారు. కథానాయిక రాశి ఖన్నా మాట్లాడుతూ.. "మీ అందరి ఉత్సాహం చూస్తుంటే పాట ఎంతగానో నచ్చిందని అర్థమవుతోంది. నేను కూడా ఈ పాటను ఎంతో ఎంజాయ్ చేశాను.

# 'డెకాయిట్' ఫ్యామిలీతో చూడదగ్గ సినిమా. -అడివి శేష్



బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ ఇప్పుడు కొత్త అవతార్ లో 'డెకాయిట్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో శేష్ తొలిసారిగా మాస్, రగ్గడ్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నారు. షానియల్ డియో ఈ సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పిస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.'డెకాయిట్' ఏప్రిల్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. షూట్ ర్యాప్ ప్రెస్ మీట్‌లో హీరో అడివి శేష్ మాట్లాడుతూ.. డెకాయిట్ ఒక కొత్త జోనర్ లో చేసిన సినిమా. ఈ మధ్యకాలంలో మనం లవ్ స్టోరీస్ చెప్పడం మానేశాను. ఈరోజుల్లో అందరూ ఒక మంచి లవ్ స్టోరీ కోరుకుంటున్నారు. ప్రొడ్యూసర్ సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ.. ఈ సినిమా ఒక లాంగ్ జర్నీ. ఈరోజు షూటింగ్ ఫినిష్ అయ్యింది. నెక్స్ట్ డే ఏం చేయాలి అని ఆలోచనలు పడ్డాం(నవ్వుతూ) సినిమా రిలీజ్ చేయాలి. మా జర్నీలో ఏం చేసినా దాన్ని బయటకు తీసుకెళ్లేదే మీడియా. ఈ ఎక్సయిట్మెంట్ మీతో పంచుకోవాలని ఈ సెట్‌లో ఈవెంట్ ని నిర్వహించడం జరుగుతుంది. డైరెక్టర్ కి ఇది ఫస్ట్ ఫిలిం, అనురాగ్ ఫస్ట్ తెలుగులో నటిస్తున్న సినిమా, శేష్ గారు చేస్తున్న ఫస్ట్ లవ్ స్టోరీ ఇది. ఈ జర్నీలో సపోర్ట్ చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

# ఆకట్టుకుంటున్న 'కార్మేని సెల్వం' టీజర్



పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాతగా రామ్ చక్రి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ద్విభాషా చిత్రం 'కార్మేని సెల్వం'. విలక్షణ నటులు సముద్రఖని ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. లక్ష్మీ ప్రియా, అభినయ, కార్తిక్ కుమార్, బడవ గోపీ, కోతండం, కరణ్ చక్రవర్తి, శంకర నారాయణ్ వి, హరిత పరాకోడ్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ కాబోతుంది. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ఈ చిత్రం థియేటర్స్ లోకి రాబోతుంది. ఆధునిక కాలానికి అనుసంధానమైన ఈ కథ ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో మంచి ఆసక్తిని పెంచగా.. గురువారం తెలుగు టీజర్ ను రిలీజ్ చేసింది చిత్ర యూనిట్. "డబ్బు సంపాదించడానికి చాలా మార్గాలు ఉన్నాయి" అని సముద్రఖని వాయిస్ ఓవర్ తో ప్రారంభమైన టీజర్ సినిమాపై క్యూరియాసిటిని పెంచుతుంది. అధిక ఖర్చులు, భారీ లోన్లు, క్రిప్టో పెట్టుబడులు, త్వరగా ధనవంతులు కావాలనే ఆశతో చేసే ప్రయత్నాలు వంటి విషయాలను వివిధ కోణాల్లో చూపిస్తూ నేటి సమాజంలో డబ్బు పట్ల ఉన్న ఆలోచనలను చూపించిన విధానం ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఈఎంఐలు, క్రెడిట్ కార్డ్ ఆధారిత జీవనశైలి, డబ్బు కోసం మనుషులు తీసుకునే నిర్ణయాలు కథలో కీలక పాత్ర పోషించ బోతున్నాయని అర్థమవుతుంది. సముద్రఖని కుటుంబంతో కనిపించే సన్నివేశాలు హృదయానికి హత్తుకునేలా ఉంటాయి. లక్ష్మీ ప్రియా చంద్రమోళి ఆయన భార్యగా, చిన్న కుమారుడితో కుటుంబ జీవితం చూపిస్తుండగా, మరోవైపు విదేశాల్లో ఒంటరిగా కనిపించే కొన్ని షాట్లు కథపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. గౌతమ్ వాసుదేవ్ మీనన్ పాత్రను గోప్యంగా ఉంచడం కూడా ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచుతోంది.



# 'వృషకర్మ' స్టన్స్ కోసర్త BTS స్టిల్స్ రిలీజ్



యువ సామ్రాట్ నాగ చైతన్య తన అప్ కమింగ్ నెవర్ బిఫోర్ మిథికల్ స్పెక్టకిల్ 'వృషకర్మ' స్టన్స్ కోసర్త BTS స్టిల్స్ రిలీజ్‌యువ సామ్రాట్ నాగ చైతన్య తన అప్ కమింగ్ నెవర్ బిఫోర్ మిథికల్ స్పెక్టకిల్ ఖివృషకర్మఖి కోసం చాలా హార్డ్ వర్క్ చేస్తున్నారు. 'విరూపాక్ష'తో బ్లాక్ బస్టర్ సాధించిన కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని SVCC, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి, బాపినీడు ఈ వెంచర్‌ను సమర్పిస్తున్నారు. తీజుళీవి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వృషకర్మ' గ్లింప్స్ అన్ని ప్లాట్‌ఫామ్‌లు, ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందనను పొందింది. వెంటనే వైరల్ అయ్యి భారీ సంచలనాన్ని సృష్టిస్తోంది. ఇంటెన్స్ విజువల్స్, పవర్ ఫుల్ వరల్డ్ బిల్డింగ్ అందరినీ ఆశ్చర్యపరిచాయి, సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. మేకర్స్ ఈరోజు యువ సామ్రాట్ నాగ చైతన్యను ఫియర్సెస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో ప్రజెంట్ చేసే సరికొత్త BTS స్టిల్స్‌ను రిలీజ్ చేశారు. ఈ ఫోటోలు పాత్ర కోసం ఆయన చేసిన కఠినమైన ట్రాన్స్‌ఫర్మేషన్, అలాగే అర్జున్ పాత్రను సహజంగా తెరపై చూపించేందుకు పెట్టిన అంకితభావాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఒక BTS స్టిల్‌లో చైతన్య ఇంటెన్స్‌గా వర్కౌట్ చేస్తూ కనిపిస్తున్నారు. ఆ ఫోటోలో ఆయన ప్రత్యేకంగా ఈ పాత్ర కోసం తీర్చిదిద్దుకున్న లీన్, చిసెల్డ్ ఫిజిక్ స్పష్టంగా కనిపిస్తోంది. మరో స్టిల్‌లో చైతన్య గాయాలతో, యుద్ధానికి సిద్ధమైన యోధుడిలా కనిపిస్తున్నారు. ఈ రఫ్ అండ్ రగ్డ్ లుక్ సినిమాలో ఉండబోయే హైఆక్టేన్ యాక్షన్‌తో పాటు ఎమోషన ని సూచిస్తోంది. ఇది చైతన్య కెరీర్‌లో ఇప్పటివరకు ఎన్నడూ కనిపించని ఇంటెన్స్ ఆన్‌స్క్రీన్ అవతార్‌లలో ఒకటిగా నిలవనుంది. వృషకర్మ కోసం చాలా హార్డ్ వర్క్ చేస్తున్నారు. 'విరూపాక్ష'తో బ్లాక్ బస్టర్ సాధించిన కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని SVCC, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి,

# 'యూత్' ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్



కెన్ కరునాస్, అనిష్మ అనిల్ కుమార్, దేవదర్శిని చేతన్, సూరజ్ వెంజరముడు, ప్రియాన్షి యాదవ్, మీనాక్షి దినేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ మూవీ "యూత్". ఈ చిత్రాన్ని ఇదే పేరుతో ఈ2సీ బ్యానర్ పై తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు హౌస్ ఫుల్ వినీత్, సందీప్. ఈ చిత్రానికి కెన్ కరునాస్ అండ్ గ్యాంగ్ దర్శకత్వం వహిం చారు. త్వరలోనే "యూత్" మూవీ తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను హీరో కిరణ్ అబ్బవరం లాంఛ్ చేశారు. "యూత్"మూవీని తెలుగులోకి తీసుకొస్తున్న వినీత్, సందీప్ కిరణ్ అబ్బవరంతో చాలాకాలంగా ట్రావెల్ చేస్తున్నారు. కిరణ్ వారికి సపోర్ట్ గా నిలుస్తూ ఈ మూవీని ప్రమోట్ చేస్తున్నారు. "యూత్" ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే మంచి యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ లా అనిపిస్తోంది. మలయాళ బ్లాక్ బస్టర్ ప్రేమలు తెలుగులోనూ ఘన విజయాన్ని అందుకుంది.

# క్రీడా ప్రేమికుడు హెచ్‌జె దొర



**హైదరాబాద్,మార్చి13(వార్త క్రీడా ప్రతి నిధి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి, గతంలో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వ్యవహరించిన హనుమంతు జగన్నాయక్ దొర(హెచ్‌జే దొర) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. 83 ఏళ్ల హెచ్‌జే దొర మృతి క్రీడా లోకానికి తీరని లోటని తెలంగాణ ఒలింపిక్ సంఘం ఘనంగా నివాళి అర్పించింది. వివిధ క్రీడా సంఘాలు, క్రీడాకారులు, మాజీలు... హెచ్‌జే దొర మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గొప్ప క్రీడా పరిపాలకుడని కితాబిచ్చారు. అతని హయాంలో క్రీడల పురోగతిని గుర్తుచేసుకున్నారు.

హెచ్‌జే దొర పోలీస్ ఉన్నతాధికారిగానే కాకుండా క్రీడా పరిపాలకుడిగా గుర్తింపు పొందారు. కీడల పట్ల ఆయనకు ప్రత్యేకమైన ఆసక్తి ఉండేది. క్రీడా సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించి క్రీడల పురోగతికి పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం అధ్యక్షుడుగా సుదీర్ఘంగా పని చేసిన హెచ్‌జే దొర... రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి విశేష కృషి చేశారు. అతని హయాంలోనే ఎల్బీ స్టేడియంలో ఒలింపిక్ భవన్ నిర్మాణం జరిగింది. దేశంలోనే ఇది తొలి ఒలింపిక్ భవన్ ఇది. ఈ పదవిలో ఉండగా రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారు. క్రీడా మౌలిక వసతులతో పాటు యువ క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ ఇప్పించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా ప్రోత్సహించారు.

హైదరాబాద్‌లో జరిగిన 2002 జాతీయ క్రీడల నిర్వహణలో హెచ్‌జే దొర కీలక పాత్ర పోషించారు. ఈక్రీడా పోటీలు విజయవంతంగాజరగడానికి ఆయన చేసిన నిర్వహణ, ప్రణాళిక దోహదపడింది. ఈ పోటీల ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలపై ఆసక్తి పెరగడమే గాక, మంచి గుర్తింపు వచ్చింది. అనేక మంది యువకులు క్రీడల వైపు ఆకర్షితులయ్యారు. కొద్దికాలం హైదరాబాద్ హాకీ సంఘం అధ్యక్షుడిగానూ హెచ్‌జే దొర వ్యవహరించారు. ఈ కాలంలో బేగంపేట్‌లో అధునాతన ఆస్ట్రోటర్ఫ్ హాకీ కాంప్లెక్స్ నిర్మించారు. రాష్ట్రంలోనే ఇది తొలి హాకీ ఆస్ట్రోటర్ఫ్. ఇక్కడ పలు జాతీయ హాకీ పోటీలు నిర్వహించడంలో ప్రధాన భూమిక వహించారు. ట్రిపుల్ ఒలింపియన్ ముకేష్‌తో పాటు పలువురు హాకీ క్రీడాకారులు దొర హయాంలోనే తయారయ్యారు.

### 2006 కామన్‌వెల్త్ క్రీడలకు చెఫ్ డి మిషన్‌గా హెచ్‌జే దొర

హెచ్‌జే దొర కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా క్రీడా పరిపాలనలో సేవలు అందించారు. ఆయన భారత వెయిట్ లిఫ్టింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఈ పదవిలో ఉండగా భారత వెయిట్‌లిఫ్టర్లకు మంచిశిక్షణా అవకాశాలు కల్పించారు. అంతర్జాతీయ పోటీల్లో భారత వెయిట్ లిఫ్టర్లు మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి అవసరమైన మద్దతు అందించారు. 2006 కామన్‌వెల్త్ క్రీడల్లో పాల్గొన భారత బృందానికి చెఫ్‌డి మిషన్‌గా వ్యవహరించారు. ఈ బాధ్యతలో ఆయన భారత క్రీడాకారుల సమన్వయం, నిర్వహణ వంటి పనులను సమర్థంగా నిర్వహించారు. హెచ్‌జే దొర కృషి వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలకు మంచి ప్రోత్సాహం లభించింది. మొత్తానికి మంచి క్రీడా పరిపాలకుడిగా మాత్రమే కాకుండా క్రీడల అభివృద్ధికి కట్టుబడి పనిచేసిన వ్యక్తి. క్రీడా రంగంలో దొర చేసిన కృషి భవిష్యత్తుతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది.



దేశంలోనే తొలి ఒలింపిక్ భవన్

# భారత్‌కు ప్రపంచకప్ టికెట్

## సెమీస్‌లో ఇటలీకి షాక్ — ఫైనల్లో అమ్మాయిలు



**హైదరాబాద్, మార్చి13(వార్త క్రీడా ప్రతినిధి):** గచ్చిబౌలి హాకీ కాంప్లెక్స్‌లో జరుగుతున్న మహిళలప్రపంచకప్ క్వాలిఫైయింగ్ టోర్నీలో భారత అమ్మాయిలు అజేయంగా కొనసాగుతున్నారు. సెమీఫైనల్లో ఇటలీని 1-0తో ఓడించి ప్రపంచకప్‌కు అర్హత సాధించింది.వరుసగా మూడోసారి ప్రపంచకప్ బెర్త్ అందుకుంది. ఈ ఏడాది బెల్జియం, నెదర్లాండ్స్‌లో జరిగే ప్రపంచకప్‌లో పాల్గొననుంది. 2018 లండన్ ప్రపంచకప్‌లో 8వ స్థానం, 2022 వాలెన్సియా ప్రపంచకప్ లో 9వ స్థానం పొందింది.

లీగ్ మ్యాచ్‌ల్లో ఉరుగ్వే, వేల్స్‌ను ఓడించి స్కాట్లాండ్‌తో డ్రా చేసుకుని సెమీస్ చేరిన సలీమాటెటే నేతృత్వంలోని భారత అమ్మాయిలు... ఇటలీతో మ్యాచ్‌లోనూ జోరు చూపారు.తొలి రెండుక్వార్టర్‌లో ఇరు జట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి.18వ నిమిషంలో భారత్‌కు తొలి పెనాల్టీ కార్నర్ లభించింది. నవనీత్ కొట్టిన షాట్‌ను ఇటలీ గోల్‌కీపర్ లూసియా చక్కగా అడ్డుకుంది.చివరకు మూడో క్వార్టర్‌లో భారత్‌కు గోల్ లభించింది. 39వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను మనీషా చౌహాన్ గోల్‌గా మలిచింది. చివరి క్వార్టర్‌లో భారత్ కు మరో రెండు పెనాల్టీకార్నర్‌లు లభించినా గోల్స్‌గా మలచలేకపోయింది.59వ నిమిషంలో ఇటలీకి కీలకమైన పెనాల్టీ కార్నర్ లభించింది. అయినప్పటికీ, భారత్ తమ ప్రత్యర్థిని గోల్ సమం చేయకుండా అడ్డుకుని విజయం సాధించింది. ఆదివారం జరిగే ఫైనల్లో ఇంగ్లాండ్‌తో తలపడనుంది.

## స్కాట్లాండ్‌పై ఇంగ్లాండ్ విక్టరీ

అంతకుముందు జరిగిన మొదటి సెమీఫైనల్లో ఇంగ్లాడ్ 2-0 గోల్స్ తేడాతో స్కాట్లాండ్‌పై గెలుపొందింది. తొలి క్వార్టర్‌లో ఇరుజట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. రెండో క్వార్టర్ 24వ నిమిషంలో బింగ్హామ్ లోల్టి ఇంగ్లాండ్‌కు తొలి గోల్ అందించింది. ఆ వెంటనే మరో నాలుగు నిమిషాలకు ఇంగ్లాండ్ ఖాతాలో రెండో గోల్ చేరింది. ఈసారి బోర్న్ డారే.. స్కాట్లాండ్ డిఫెన్స్‌లోకి దూసుకెళ్లి అద్భుతంగా గోల్‌గా మలిచింది. రెండో క్వార్టర్‌లో ఇంగ్లాండ్‌కు రెండు గోల్స్ లభించాయి. గోల్స్ సమం చేసేందుకు స్కాట్లాండ్ ప్రయత్నించినా..ఇంగ్లాండ్ రక్షణ పంక్తిని చేధించలేక చతికిలపడ్డారు. భారత్‌తో పాటు ఇంగ్లాండ్ ఫైనల్‌కు దూసుకెళ్లడం ద్వారా ప్రపంచకప్ బెర్త్ దక్కించుకున్నాయి. ఆదివారం ఇరు జట్ల మధ్య ఫైనల్ జరగనుంది. అదే రోజు మూడోస్థానం కోసం స్కాట్లాండ్, ఇటలీ తలపడతాయి.ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ప్రపంచకప్‌కు అర్హత సాధిస్తుంది.



24వ నిమిషంలో ఇంగ్లాండ్‌కు తొలి గోల్ అందించిన బింగ్హామ్ లోల్టి

# స్విస్ ఓపెన్‌లో తరుణ్ సంచలనం

### పురుషుల సింగిల్స్‌లో ఒకే ఒక్కడు - క్వార్టల్లో జింటాంగ్‌తో పోరు




భారత్ ఆశాకిరణం తరుణ్ మన్నెపల్లి

**బాసెల్:** స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగిన తరుణ్ మన్నెపల్లి సంచలన విజయాలతో దూసుకుపోతున్నాడు. భారీ అంచనాలున్న భారత షట్లర్లు పరాజయాలతో ఇంటిదారి పట్టగా పురుషుల సింగిల్స్‌లో భారత్‌సవాల్‌గా తరుణ్ ఒకే ఒక్కడుగా నిలిచాడు.ప్రి క్వార్టర్‌ఫైనల్లో మలేషియా ఆటగాడు జస్టిస్ హోపై 21-14, 22-20తో గెలుపొంది ముందంజ వేశాడు. ప్రపంచ 43వ ర్యాంకు లో ఉన్న తరుణ్ తొలి సెట్‌లో మలేషియా షట్లర్‌ను పదునైన ఏస్‌లు, తెలివైన ప్లేసింగ్‌లతో కంగుతినిపించాడు. రెండో సెట్‌లో పుంజుకున్న మలేషియా షట్లర్... తరుణ్‌కు గట్టిపోటీ ఇచ్చాడు. టై బ్రేకర్‌లో ఒత్తిడికి లోనుకాకుండా తరుణ్ 22-20తో ముగించాడు. తొలిసారి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించిన కిరణ్ మన్నెపల్లి... జింటాంగ్‌తో తలపడనున్నాడు.

పురుషుల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్లో భారత షట్లర్ కిరణ్ జార్జ్ ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో కిరణ్ జార్జ్ 18-21, 21-16, 16-21 తేడాతో హాంకాంగ్‌కు చెందిన జేసన్ గుణవన్ చేతిలో పరా జయం చెందారు.70నిమిషాల పాటు సాగిన పోరులో కిరణ్ అద్భుతంగా పోరాడిన ప్పటికీ, నిర్ణయాత్మక మూడో గేమ్‌లో పట్టు కోల్పోయి మూల్యం చెల్లించుకున్నారు.

మహిళల సింగిల్స్‌లో భారత క్రీడాకారిణి మాళవిక బన్సోద్‌కు నిరాశే ఎదురైంది.థాయ్‌లాండ్ స్టార్ ప్లేయర్, ప్రపంచ నాలుగో ర్యాంకర్ పోర్న్‌పావీ చోచువాంగ్‌తో జరిగిన ఏకపక్ష పోరులో మాళవిక 11-21, 15-21 తేడాతో ఓటమి చూశారు.థాయ్ క్రీడాకారిణి చేతిలో మాళవికకు ఇది వరుసగా నాలుగో ఓటమి.

# డుప్లాంటిస్ 15వ ప్రపంచ రికార్డు

**స్వీడన్:** స్వీడిష్ పోల్ స్టార్ అర్మాండ్ డుప్లాంటిస్ 15వ సారి ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. తన రికార్డులను తనే అధిగమిస్తూ చరిత్ర సృష్టిస్తున్నాడు. ప్రపంచ అథ్లెటిక్స్ ఇండోర్ టూర్ లో భాగంగా జరిగిన మోండో క్లాసిక్‌లో డుప్లాంటిస్ స్వదేశీ ప్రేక్షకుల ముందు ఈ మైలురాయిని సాధించాడు.6.31 మీటర్ల మార్కును సాధించడం ద్వారా ఈ ఒలింపిక్ ఛాంపియన్.. మునుపటి రికార్డును అధిగమించాడు. మొదట 5.65 మీటర్లు, ఆ తర్వాత 5.90 మీటర్లు, 6.08 మీటర్ల మార్కులను అధిగమించాడు. ఆపై 6.31 మీటర్ల రికార్డు ప్రయత్నం చేశాడు. ఈ మార్కును క్లియర్ చేయడం ద్వారా, డుప్లాంటిస్ సెప్టెంబర్‌లో టోక్యోలో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తన ప్రపంచ రికార్డును మెరుగుపరుచుకున్నాడు. ఫిబ్రవరి 2020లో 6.17 మీటర్ల జంప్‌తో మొదటిసారి ప్రపంచ రికార్డు సృష్టించిన డిప్లాంటిస్... ఈ ఆరేళ్లలో మొత్తం 15సార్లు ప్రపంచ రికార్డులను సవరించాడు.తనతో పోటీ పడటానికి స్వీడన్‌కు వస్తే, నన్ను ఓడించడం మరింత కష్టం అవుతుందని ఈ సందర్భంగా డుప్లాంటిస్ అన్నారు. సొంత గడ్డపై ప్రపంచ రికార్డు నెలకొల్పడం నిజంగా అద్భుతమైందని పోలోవాల్ట్‌లో ఎదురులేని అర్మాండ్ డుప్లాంటిస సంతోషం వ్యక్తం చేశాడు.



# అమ్మకాల్లో 30 లక్షలు బ్రేక్‌చేసిన సెడాన్ డిజైర్

**న్యూఢిల్లీ, మార్చి 13:** ఆటోమొబైల్ దిగ్గజం మారుతి సుజుకి ఇండియా తమ పాప్యులర్ సెడాన్ డిజైర్ అమ్మకాలలో రికార్డుసాధించింది. దేశీయ మార్కెట్లో ఈ కారు అమ్మకాలు 30 లక్షల యూనిట్లను దాటాయని తెలిపింది. భారత మార్కెట్లో అత్యంత ఆదరణ పొందిన కార్లలో డిజైర్ ఒకటిగా నిలుస్తోంది. 2025 క్యాలెండర్ సంవత్సరంలో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా డిజైర్ నిలిచిందని, సెడాన్ విభాగంలో ఇప్పటికీ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోందని మారుతి సుజుకి పేర్కొంది. 2008లో తొలిసారిగా మార్కెట్లోకి వచ్చిన ఈ కారు, ఇప్పటివరకు నాలుగు జనరేషన్ల అప్‌గ్రేడ్లతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. మారుతి సుజుకి ఇండియా మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకోవడంపై 30 లక్షల మంది డిజైర్ కస్టమర్లకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.



నాలుగో తరం డిజైర్ తన అధునాతన లుక్స్‌తో సెడాన్ సెగ్మెంట్‌కు కొత్త ఊపునిచ్చింది. కొనుగోలుదారుల్లో దాదాపు 50 శాతం మంది యువత, తొలిసారి కారు కొనేవారే ఉండటం దీనికి ఉన్న ఆదరణకు నిదర్శనమని తెలిపారు. మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అనేక ఫీచర్లతో పాటు 5స్టార్ సేఫ్టీ రేటింగ్ కూడా డిజైర్ విజయానికి కారణమని బెనర్జీ తెలిపారు. భారత్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్, గ్లోబల్ ఎన్‌క్యాప్ రెండింటిలోనూ ఈ మోడల్ 5స్టార్ సేఫ్టీ రేటింగ్ సాధించడం విశేషం.

ఆటోమేటెడ్ మ్యాన్యువల్ ట్రాన్స్‌మిషన్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్స్ వంటి అధునాతన ఫీచర్లను అందిస్తూ ఈ కారు మార్కెట్లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. ఈ ఏడాది జనవరిలో మారుతి సుజుకి అమ్మకాల్లో 12 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# ప్రత్యేక వడ్డీరేట్లతో డిపాజిట్లకు బ్యాంకుల ఎర!

ఇరాన్‌పై ఇజ్రాయెల్ అమెరికాల యుద్ధప్రభావంతో ఇపుడు పెట్టుబడులు సురక్షిత మార్గాలవైపు వెళుతుండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు ప్రత్యేక కాలపరిమితి డిపాజిట్ స్కీమ్స్‌తో ఎక్కువ వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. ఐడీబీఐ అందిస్తున్న ఐడీబీఐ ఉత్సవ్ స్పెషల్ ఎఫ్‌డీ త్వరలోనే ముగియనుంది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు 666 రోజుల మెచ్యూరిటీ టెన్యూర్‌తో ప్రత్యేక డిపాజిట్ స్కీమ్‌కు సీనియర్ సిటిజన్లకు 7.25 శాతం, జనరల్ కస్టమర్లకు 6.75 శాతం వడ్డీ ఇస్తోంది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో 400 రోజుల టెన్యూర్ డిపాజిట్ స్కీమ్‌పై సీనియర్లకు 7.15 శాతం, జనరల్ కస్టమర్లకు 6.65 శాతం వడ్డీ ఇస్తోంది. బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 450 రోజుల టెన్యూర్ గల స్టార్ స్వర్ణిమ్ డిపాజిట్ స్కీమ్ ద్వారా సీనియర్లకు 7.10 శాతం వడ్డీ ఇస్తున్నది. ఇండియన్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 444 రోజుల స్పెషల్ టెన్యూర్ డిపాజిట్ స్కీమ్స్ ద్వారా జనరల్ కస్టమర్లకు 6.60 శాతం వడ్డీ ఇస్తున్నాయి. ఇక సీనియర్ సిటిజన్లకు 7.10 శాతం వడ్డీ ఇస్తున్నాయి. కెనరా బ్యాంకులో 555 రోజుల స్కీమ్ ద్వారా జనరల్ కస్టమర్లకు 6.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 7 శాతం వడ్డీ ఇస్తోంది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 2222 రోజులు, 3333 రోజుల డిపాజిట్ స్కీమ్ ద్వారా జనరల్ కస్టమర్లకు 6.50 శాతం, 7 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. బ్యాంక్ ఆఫ్ బరోడాలో 444 రోజుల బీఓబీ స్క్వేర్ డ్రైవ్ డిపాజిట్ స్కీమ్ ద్వారా సీనియర్లకు 6.95 శాతం వడ్డీ ఇస్తోంది.




## భారత్ వృద్ధిరేటు 6.5% - గోల్డ్‌మాన్ శాక్స్ అంచనా

**న్యూఢిల్లీ, మార్చి 13:** అంతర్జాతీయ రేటింగ్స్‌ంస్థ గోల్డ్‌మాన్‌శాక్స్ భారత్ జిడిపి వృద్ధిరేటు ఈ ఆర్థికసంవత్సరంలో ఏడుశాతం కాకుండా 6.5శాతం మాత్రమే ఉంటుందని వెల్లడించింది. అదేవిదంగా ఫిట్చ్ రేటింగ్స్‌కూడా జిడిపి వ1ద్ధిస్థిరంగా ఉంటుందని 2026లో 7.5శాతంగా ఉంటుందని వెల్లడించింది. అయితే రానురాను 2027లో 6.7శాతానికి చేరవచ్చని వివరించింది. భారత్ ద్రవ్యోల్బణం 3.9శాతంనుంచి 4.2శాతానికి పెరుగుతోందని, డిసెంబరునాటికి 4.5శాతంగా ఉండవచ్చని కూడా రేటింగ్ సంస్థలు అంచనావేసాయి. ప్రత్యేకించి ఇరాన్ యుద్ధం కారణంగా ముడిచమురుధరలు ఆకాశానికి పెరిగాయి. బ్యారెల్‌ధరలు 100 డాలర్లు పైబడ్డాయి. ప్రస్తుత ఆర్తికసంవత్సరంలో ఫిట్చ్ దేశీయంగా డిమాండ్ ఆర్థికవ్యవస్థ వృద్ధికి ఊతం ఇస్తుందని, 2027లో వృద్ధిమాత్రం క్రమేపీ తగ్గుతూ 6.7శాతానికి చేరుతుందని 2028లో 6.5శాతంగా ఉందని చెపుతున్నారు. క్రెడిట్‌రేటింగ్ ఏజెన్సీ వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తుందని కూడా వెల్లడించాయి. అక్టోబరు డిసెంబరుత్రైమాసికంలో 7.8శాతంగా ఉన్న సంగతి తెలిసిందే.

# పదవినుంచి దిగిపోతున్న అడోబ్ సిఇఒ..

**వాషింగ్టన్, మార్చి 13:** ప్రముఖ సాఫ్ట్‌వేర్ దిగ్గజం అడోబ్ సిఇఒ శంతను నారాయణ్ తన పదవి నుంచి తప్పుకుంటున్నారు. దాదాపు 18 ఏళ్ల పాటు కంపెనీని విజయవంతంగా నడిపించిన ఆయన, తన నిర్ణయాన్ని ప్రకటించారు. కొత్త సీఈవో బాధ్యతలు చేపట్టే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఆ తర్వాత కూడా బోర్డు ఛైర్మన్‌గా కంపెనీకి తన మద్దతు అందిస్తారు. కొత్తసిఇఒను ఎంపిక చేసేందుకు అడోబ్ బోర్డు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. కంపెనీలో అంతర్గతంగా ఉన్నవారితో పాటు బయటి నిపుణులను కూడా ఈ పదవి కోసం పరిశీలించనున్నారు. శంతను నారాయణ్ నాయకత్వంలో అడోబ్ సాధించిన పరివర్తన అద్భుతమని, ఏఐ యుగంలో కంపెనీ విజయానికి ఆయన బలమైన పునాది వేశారని అడోబ్ లీడ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ ఫ్రాంక్ కాల్డెరోనీ ప్రశంసించారు. శంతను నారాయణ్ ఉద్యోగులను ఉద్దేశించి ఒక సందేశం పంపారు. 18 ఏళ్ల తర్వాత సీఈవో బాధ్యతల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాను. నా హయాంలో కంపెనీ 3,000 మంది ఉద్యోగుల నుంచి 30,000 మందికి పెరిగింది. ఆదాయం బిలియన్ డాలర్ల నుంచి 25 బిలియన్ డాలర్లకు చేరింది. మనం కలిసి సాధించిన ఈ ఘనత పట్ల చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు. శంతను నారాయణ్ నిర్ణయంపై మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల స్పందించారు. అడోబ్‌లో మీది ఒక గొప్ప ప్రస్థానం. ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఒకటిగా అడోబ్‌ను నిలబెట్టారంటూ సోషల్ మీడియాలో అభినందనలు తెలిపారు. శంతను నారాయణ్ దాదాపు మూడు దశాబ్దాల క్రితం అడోబ్‌లో చేరారు. 2007లో సీఈవోగా బాధ్యతలు స్వీకరించి, కంపెనీ వ్యాపార నమూనాను ప్యాకేజ్డ్ సాఫ్ట్‌వేర్ నుంచి క్లౌడ్ ఆధారిత సబ్‌స్క్రిప్షన్ సేవలకు మార్చడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన నాయకత్వంలోనే ఫొటోషాప్, క్రియేటివ్ క్లౌడ్ వంటి ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి.

# వారాంతంలో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్‌నిఫ్టీల్లో మెటల్; పిఎస్‌యు బ్యాంకింగ్ ఆటోస్టాక్స్‌లో భారీ నష్టాలు

### ముడిచమురు, ఎఫ్‌పిఐల అమ్మకాలే కీలకం - రూ.10 లక్షలకోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబయి, మార్చి 13:** విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాల ఒత్తిళ్లు, ముడిచమురుదరలు పెరగడం, మరోపక్క యుద్ధభయాలతో స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లోముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్‌లో నమోదిత కంపెనీల విలువలురూ.10 లక్షలకోట్లు తగ్గింది. ముడిచమురుదరలు రానురాను బ్యారెల్‌కు 100 డాలర్లుగా పెరిగే అవకాశాలుండటంతో మార్కెట్లపై ఇన్వెస్టర్లకు ధీమా క్షీణించింది. దీనితో మెటల్, పిఎస్‌యు బ్యాంకింగ్, ఆటో స్టాక్స్‌లో భారీ అమ్మకాలు కొనసాగాయి. సెన్సెక్స్ 1470.50 పాయింట్లు క్షీణించి 74,563.92 పాయింట్లవద్దట్రేడింగ్ నిలిపివేస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 588.05 పాయింట్లు క్షీణించి 23,151.10 పాయింట్లవద్ద ముగిసింది. వరుసగా మూడు ట్రేడింగ్ సెషనప్లలో సెన్సెక్స్ 4.65శాతం, నిఫ్టీ 4.57శాతం క్షీణించాయి. ఎల్అండ్‌టి 7.38శాతం, ఎస్‌బిఐ 3.61శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.93శాతం క్షీణించాయి. మారెనకట్లలో కీలక సూచీలన్నీ కూడా ఒత్తిళ్లమధ్యనే కొనసాగాయి. బిఎస్ఇ 150 మిడ్‌క్యాప్‌సూచీ 2.61వాతం క్షీణిస్తే బిఎస్ఇ 250 స్మాల్‌క్యాప్‌సూచీ 2.67శాతం దిగజారింది. బిఎస్ఇలో మొత్తం 3348 షేర్లు పతనం చెందాయి.941 షేర్లుమాత్రమే ఎగువకు కొనసాగాయి. 145 షేర్లు స్థిరంగా కనిపించాయి. బిఎస్ఇలో 150 మిడ్‌క్యాప్‌సూచీ కూడా 52వారాల గరిష్టంనుంచి 11.06శాతం స్మాల్‌క్యాప్‌సూచీ కూడా 18.68శాతం క్షీణించింది. ఇక విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్‌రూపాయి మరింత క్షీణించింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 92.43గా కొనసాగాయి. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఏప్రిల్ 2వ తేదీనాటి సెటిల్‌మెంట్ దరలు తగ్గాయి . రూ.1,59,400గా కొనసాగింది. కమోడిటీస్ మార్కెట్‌లోబ్రెంట్‌ముడిచమురు నాలుగు సెంట్లుపెరిగి బ్యారెల్‌కు 100.50 డాలర్లుగా కొనసాగింది. ఇక షేర్లపరంగా ఐఎఫ్‌సిఐ 5.83శాతంపెరిగింది. లారస్ ల్యాబ్స్ 4.19శాతం దిగజారింది. షైలీ ఇంజినీరింగ్ ప్లాస్టిక్స్ 0.92శాతం పెరిగింది. ఎసిఎంఇ సోలార్ హోల్డింగ్స్ 6.43శాతం దిగజారింది. యునైటెడ్‌బ్రూవరీస్ 1.64శాతం పెరిగింది. బాలాజీ అమైన్స్ 3.01శాతం పతనం అయింది. రామ్‌కీ ఇన్‌ఫ్రా 4.85శాతంపెరిగింది. పిఎన్‌జిఎస్ రేవా డైమండ్ జ్యూయెలరీ 2.49శాతం క్షీణించింది.

# వాణిజ్యం



## దిగివచ్చిన పసిడి, వెండి ధరలు!

### ఫ్యూచర్స్‌లో వెనకబడిన విలువైన ఖనిజాలు

**ముంబయి, మార్చి 13:** బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయి నుంచి శుక్రవారం స్వల్పంగా దిగివచ్చాయి. మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం, అమెరికా డాలర్ బలపడటంతో పసిడిపై ఒత్తిడి పెరిగింది. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా బంగారం పతనం పరిమితంగానే ఉంది. శుక్రవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఏప్రిల్ గోల్డ్ ఫ్యూచర్స్ 0.14 శాతం క్షీణించి 10 గ్రాములకు రూ. 1,59,400 వద్ద ట్రేడ్ అయింది. అలాగే మే సిల్వర్ ఫ్యూచర్స్ 0.19 శాతం నష్టపోయి కిలోకు రూ. 2,67,448కి చేరింది. అమెరికాఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం, అధిక ముడిచమురు ధరల కారణంగా సురక్షిత పెట్టుబడిగా బంగారానికి డిమాండ్ బలంగానే ఉంది. ఈ అంశాలు పసిడి ధరలు భారీగా పడిపోకుండా అడ్డుకుంటున్నాయి. ప్రస్తుతం బంగారం ధరలు ప్రధానంగా అమెరికాఇరాన్ యుద్ధ వార్తలు, డాలర్ మారకం విలువ, చమురు ధరల కదలికలపై ఆధారపడి ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కమోడిటీ అనలిస్ట్ మానవ్ మోదీ మాట్లాడుతూ అంతర్జాతీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, బలపడుతున్న డాలర్, పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్, ఫెడరల్ రిజర్వ్ విధానాలపై అనిశ్చితి వంటి కారణాలతో బంగారం రాణించలేకపోతోందన్నారు. ఎన్రిచ్ మనీ సీఈఓ పొన్ముడి ఆర్ ప్రకారం బంగారం ధరలు రికార్డు స్థాయిలను తాకిన తర్వాత స్వల్పకాలిక కరెక్షన్‌లోకి ప్రవేశించాయి. దీర్ఘకాలికంగా బంగారంపై సానుకూల ధోరణి చెక్కుచెదరలేదని, ప్రస్తుత తగ్గుదల తాత్కాలికమేననిఅన్నారు. మరోవైపు ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలో బలహీనత కూడా పసిడిపై ప్రభావం చూపింది. మార్కెట్ల అస్థిరత కారణంగా నష్టాలను పూడ్చుకోవడానికి కొందరు ఇన్వెస్టర్లు బంగారాన్ని అమ్మి నగదుకు మార్చుకుంటున్నారు. ప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 0.47 శాతం తగ్గి 99.99 డాలర్ల వద్ద ఉండగా, బ్రెంట్ క్రూడ్ 0.67 శాతం తగ్గి 95.09 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఎంసీఎక్స్ గోల్డ్‌కు రూ. 1,56,000 రూ. 1,57,000 శ్రేణిలో మద్దతు ఉండగా, రూ. 1,75,000 రూ. 1,80,000 వద్ద నిరోధం ఎదురుకావచ్చని అంచనా వేస్తున్నారు. వెండికి రూ. 2,58,000 వద్ద మద్దతు, రూ. 2,78,000 వద్ద నిరోధక స్థాయి ఉంటుందని అంచనావేసారు. ఇక స్పాట్ మార్కెట్‌లో 24కేరట్ల తులం బంగారం రూ.1,60,690గా హైదరాబాద్‌లోనడిచింది. 22కేరట్లు రూ.1,47,300గాను 18 కేరట్ల బంగారం రూ.1,20,520గాను నడిచింది. స్పాట్ మారెనకట్‌లో కిలో వెంబడి రూ.2.90 లక్షలుగా కొనసాగింది. దేశవ్యాప్తంగా అత్యధికశాతం మార్కెట్లలో ఇవే ధరలు కొనసాగినట్లు సమాచారం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.